ANDHRA BHOOMI Phone: Editorial — 74003
SECUNDERABAD ANDHRA PRADESH Office — 72244

Reg. H. 309

Largest Circulated Telugu Daily Published From The Capital

File Copy
Dept. of Information and Public Relations, Hyd. A.P.

ఆంధ్రభూమి చందా రేట్లు

	స్థానిక పబ్బంతు ద్వారా	పోస్టు ద్వారా	విమానం ద్వారా
సంవత్సరానికి	40-00	44-00	50-00
అర్ధ సంవత్సరానికి	20-00	22-50	26-00
మూడు నెలలకు	10-00	11-50	13-25
ఒక నెలకు	3-30	3-85	4-45

వివరాలకు: సర్క్యులేషన్ మేనేజర్, "ఆంధ్రభూమి" సికింద్రాబాద్ (ఆం. ప్ర.)

ఆంధ్రభూమి

ఎడిటర్ : గోరాశాస్త్రి

111767

ఆంధ్రభూమి ప్రకటన రేట్లు
1967 ఏప్రిల్ 1 నుంచి

క్లాసిఫైడ్ 249 సెం.మీ. వరకు	సెం.మీ. 1కి	3-00
కాంట్రాక్టు 250 సెం.మీ. 12 నెలలకు	..	2-00
కంపెనీ టెండర్లు, కోర్టు నోటీసులు, కంపెనీ ఆధ్యక్షోపన్యాసాలు	సెం.మీ.	4-00 (సర్‌ఛార్జి అదనం)

వివరాలకు: అడ్వర్‌టైజ్‌మెంట్ మేనేజర్, "ఆంధ్రభూమి" సికింద్రాబాద్ (ఆం.ప్ర.)

సంపుటి 7 : సంచిక 290 * సికిందరాబాద్ 28-7-1967 శుక్రవారం * 6 పేజీలు : 10 పైసలు

మహారాష్ట్ర, మైసూరు ప్రభుత్వాల అభ్యంతరాలు అర్థ రహితం

నాగార్జునసాగర్ పై అసెంబ్లీలో బ్రహ్మానందరెడ్డి ప్రకటన

ఆనకట్టపై గేట్లను నిర్మించడం అత్యంత ఆవశ్యకమని పునరుద్ఘాటన

(ఆంధ్రభూమి ప్రతినిధి)
హైదరాబాద్, జూలై 27

నాగార్జునసాగర్ ప్రాజెక్టు నిర్మాణానికి మైసూరు మహారాష్ట్ర ప్రభుత్వాలు కల్పిస్తున్న అవరోధాలు న్యాయరీత్యా, చట్టరీత్యా నిర్మాణసౌలభ్యం రీత్యానేకాక జాతీయ ప్రయోజనాల దృష్ట్యా కూడా అర్థరహితమని రాష్ట్రముఖ్యమంత్రి శ్రీబ్రహ్మానందరెడ్డి నేడు అసెంబ్లీలో ఉద్ఘాటించారు

నాగార్జునసాగర్ ప్రాజెక్టు పురోగతిని మైసూరు, మహారాష్ట్ర ప్రభుత్వాలు కల్పిస్తున్న అడ్డంకులపై సభలో నిన్న రెండుగంటల సేపు జరిగిన చర్చకు సమాధానమిస్తూ ఈవిషయంలో న్యాయమైన మన రాష్ట్రప్రాముఖ్యల పరిరక్షణకై సాధ్యమైన ప్రతిచర్యగై కొనగలమని ముఖ్యమంత్రి హామీ ఇచ్చారు.

1961లో కేంద్ర ఇరిగేషన్ మంత్రి శ్రీ మహమ్మద్ ఇబ్రాహీమ్ పార్లమెంటులో ప్రకటనచేసిన సందర్భంలో మాకు కేటాయించినట్టుగా పేర్కొన్న 800 అడుగుల నీటిని పూర్తిగా వినియోగించుకోవాలంటే నాగార్జునసాగర్ ఆనకట్టపై గేట్లనిర్మాణం అవసరమని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు.

ప్రాజెక్టునిర్మాణం ప్రారంభం కావడానికి పూర్వమే కేంద్రజలవిద్యుచ్ఛక్తి కమిషన్ ఆమోదించిన ఈ డామ్‌పటాలలో అనికట్టపై గేట్లనిర్మాణం ప్రథమదశలోనే జరిగినట్లయితే స్పష్టంగా చూపటం జరిగిందని అయన అన్నారు.

ప్రపంచ లోకల్లా పెద్దదైన రిజర్వాయర్ నీటిని లక్షలకొలది ఎకరాల భూమి సాగుబడికై విడుదలచేయనున్న తరుణ లో, గేట్లు నిర్మాణాన్ని నిరోధించడానికి చట్టరీత్యా చర్యలు గై కొంటామని మైసూరు, మహారాష్ట్ర ప్రభుత్వాల వైఖరిపు దుర్గ్రాహ్యమని ఆయన అన్నారు. అట్టి వైఖరింపునకు నట్టిపోరణ అవసరంలేదని" ఆయన అన్నారు.

కృష్ణా నదీ జలాలలో రాష్ట్ర వాటాను అప్పటి కేంద్ర ఇరిగేషన్ మంత్రి శ్రీ మహమ్మద్ ఇబ్రాహీమ్ తగ్గించినందుకు రాష్ట్ర ప్రభుత్వం ఆనాడే నిరసన తెలిపింది అయినా 1976 వరకు అమలులో ఉండే అనిర్ణయాన్ని ఉల్లంఘించే ఉద్దేశం రాష్ట్ర ప్రభుత్వానికి లేదని ఆయన అన్నారు.

అప్పుడు మూడు రాష్ట్రాలలో నిర్మాణంలో ఉన్న ప్రాజెక్టులన్నిటి పరిపడికి తగిన నీరు తన నిర్ణయం ద్వారా లభ్యంకాగలదని. 1976 వరకు ఈ నిర్ణయం అమలులో ఉండగలదని, తదిపంపిణీ జరపటానికై అప్పుడు సమస్యపై సమూలాగ్రంగా పునఃపరిశీలన జరిపవచ్చునని శ్రీ మహిత్ మహమ్మద్ ఇబ్రాహీమ్ ఆ సందర్భంలో అన్నారు.

ఆంధ్రులోగా నదిలో ప్రవహించే నీటి పరిమితిని శాస్త్రీయమైన పద్ధతులలో నిర్ధారణచేసి. మొత్తం ఆ జలాలన్నిటిని ఈ రాష్ట్రాలు వినియోగించుకోవచ్చునని అప్పుడు భావించటం జరిగిందని ముఖ్యమంత్రి అన్నారు.

ఆ విధంగా నదిలో లభ్యమయ్యే జలాలను తెలంగాణ పరిమితిని నిర్ధారణచేయడం జరగనిది సుప్రీంకోర్టు కాని మరెవరైనా కాని తీర్పుచెప్పడానికి వీలవాద నేమి ఉందదని అయన అన్నారు.

ముఖ్యమంత్రి ఇంకా యిలా అన్నారు... 1961లో శ్రీ ఇబ్రాహీమ్ గైకొన్న నిర్ణయానికి మైసూరు మహారాష్ట్ర ప్రభుత్వాలు రెండూ కట్టుబడి ఉండాలి. ఈ విషయంలో ఈ రెండు రాష్ట్రాల ప్రభుత్వాలు అంతగా గ. మారి ఎందుకు తేవదేమను కుంటూయో అర్థం కావటంలేదు. అరెండురాష్ట్రాల ప్రభుత్వాలు తమ శాసనసభలను పెడమార్గం పట్టించడంలోనూ ఉదేశాలుకూడా విదితంకావడంలేదు

అటువంటి వైఖరిద్వారా ఈ రెండు రాష్ట్రప్రభుత్వాలు తమ ప్రయోజనాలను పరిరక్షించుకోవటానికి యిచ్చిన టులేదు జాతిఅంతటికి అత్యవసరమైన ప్రజల చేకూరేరీతిలో సహజసంపదని వినియోగానికి పూనుకుంటున్నారు.

మరికొద్ది సంవత్సరాల కాలంలోనే ప్రపంచంలో అతి అరుదైన పదార్థంగా పరిణమించిన యిన్నిటి 40 కోట్ల రూపాయల మేరకు ఉత్పత్తి చేయటానికి అవసరమైన నీటిపారుదల సౌకర్యాన్ని నాగార్జునసాగర్ కల్పించగలుగుతుంది. ఆవిధంగా దేశమంతటికి తోడ్పడుతుంది.

నదీజలాల వివాదం పూర్వాపరాలు

1951 లో ప్లానింగ్ కమిషన్ సలహాపై పురస్కరించుకొని అంతర్రాష్ట్ర సమావేశాన్ని ఏర్పాటు చేయడం జరిగింది సమస్యను సక్రమంగా పరిశీలించిన పిమ్మట అప్పటి రాష్ట్రాలైన మద్రాస్, హైదరాబాద్, మైసూరు, సభ్యులపై శ్రీ టి. నాగిరెడ్డి పేర్కొన్న విషయాలను ముఖ్యమంత్రి ప్రస్తావించి, పరిస్థితిని స్వయంగా పరిశీలించి, నివేదిక సమర్పించే నిమిత్తం తమ మంత్రివర్గ సహచరులతో ఒకసారి అక్కడికి వెళుతున్నామని చెప్పారు.

చేనేత పారిశ్రామికుల సమస్యలు ప్రభుత్వానికి తెలుసుననీ ఈ సమస్యలపై చర్చించే నిమిత్తం దక్షిణాది రాష్ట్రాల ముఖ్యమంత్రుల సమావేశం ఆగస్టు 18 19 వ తేదీలలో ఏర్పాటు చేయాలనీ తాము ప్రతిపాదించామని ఉన్నామనీ ఆ సమావేశానికి కేంద్ర వాణిజ్య శాఖ మంత్రినికూడా ఆహ్వానిస్తున్నామనీ శ్రీ బ్రహ్మానందరెడ్డి తెలియచేసారు.

పేకమిషన్ సిఫార్సులు

ఈ సభ్యత వేతన నిర్ణాయక సంఘ సిఫారసులను వివరంగా తాము పరిశీలించలేదనీ ముఖ్యమంత్రి చెప్పారు. ఆ నివేదికలో ఏవైనా లోపాలు ఉన్నట్టయితే వాటిని సవరణలు చేయవచ్చునని అభ్యర్థి తరంలేదనీ ముఖ్యమంత్రి స్పష్టంగా చెప్పారు.

కార్మికుల జీతాలు పెంచడం కావడానికి పూర్వమే కేంద్రజలవిద్యుచ్ఛక్తి కమిషన్ ఆమోదించిన ఈ డామ్‌పటాలలో అనికట్టపై గేట్లనిర్మాణం ప్రథమదశలోనే జరిగినట్లయితే స్పష్టంగా చూపటం జరిగిందని అయన అన్నారు.

ప్రపంచ లోకల్లా పెద్దదైన రిజర్వాయర్ నీటిని లక్షలకొలది ఎకరాల

(మిగతా 5 వ పేజీలో)

టర్కీలో తిరిగి భూకంపం

64 మంది దుర్మరణం

ఇస్తాంబుల్ జూలై 27 (ఎ.ఎఫ్.పి)
అనటోలియా తూర్పు ప్రాంతంలో నిన్న రాత్రి సంభవించిన మరొక భూకంపంలో కనీసం 64 మంది దైనా మరణించారని నేడు ప్రకటించారు.

29 వ తేదీన ప్రధాని నివాస గృహం ముందు పికెటింగ్

న్యూఢిల్లీ, జూలై 27 (పి.టి.ఐ)
కేరళకు అవసరానికి తగినంత ఆహార ధాన్యాలు సరఫరాచేయడంలో విఫలమైనందుకు నిరసనగా ఈ నెల 29 వ తేదీన ప్రధాని నివాసగృహంముందు పికెటింగ్ చేయనున్నట్టు కేరళనుండి ఎన్నికైన 15 మంది ప్రార్థమెంటు సభ్యులు ప్రకటించారు.

కేరళ ప్రజలు ఈ రాష్ట్రచరిత్రలో అంతకుపూర్వం ఎన్నడు తీవ్రగతరంగా కష్టాలే మాడుతున్నారనీ రేషనింగ్ సరఫరా భగ్నమైపోయినదనీ, వారం వారం అచ్చే రేషన్ సరుకులుకూడా సరఫరా చేయలేకపోతున్నారనీ ఈ పార్లమెంటు సభ్యులు జారీచేసిన పత్రికా ప్రకటనలో తెప్పారు.

నెలకు 75 వేల టన్నులు సరఫరా చేస్తామని కేరళకు కేంద్రంహామీఇచ్చినదే కాని ఆరు నెలలుగా తక్కువ వాగ్దానానికి కంగళరంగా వ్యవహరిస్తున్నారనీ ఈ ప్రకటనలో వివరించారు.

కేంద్ర, రాష్ట్ర ఆర్థిక సంబంధాల మార్పు అవసరమని సూచన

(ఆంధ్రభూమి ప్రతినిధి)
హైదరాబాద్, జూలై 27

రాజ్యాంగంలో నిర్వచించిన ఆర్థిక వ్యవస్థకు సంబంధించి కేంద్ర - రాష్ట్ర సంబంధాల విషయమై పునఃపరిశీలన జరగాలని రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి నేడు కోరారు.

రాజ్యాంగంలో నిర్వచించిన ఆర్థిక వ్యవస్థను రాష్ట్రాలకు ప్రయోజనకరమైన పద్ధతిలో మార్చడం ముఖ్యావసరమని శ్రీ బ్రహ్మానందరెడ్డి చెప్పారు.

అసెంబ్లీలో అప్రోప్రియేషన్ బిల్లుపై చర్చకు ముఖ్యమంత్రి సమాధానం ఇస్తూ, పన్నులు పోగాక, చక్కదనపై అమ్మకాలన్ను విధింపు, పరులు అధికారాలను రాష్ట్రాలకు సంక్రమింప చేయవలసినదిగా కేంద్రప్రభుత్వాన్ని తాము కోరినట్టు వెల్లడించారు.

రాష్ట్రాలనుజాతీయంచేయడం లేదా సామాజిక పర్యవేక్షణ క్రిందకు కొనిరావడమన్న ప్రతిపాదనపట్ల రాష్ట్ర ప్రభుత్వానికి ఎంతమాత్రం సంతృప్తి లేదనీ ముఖ్యమంత్రి స్పష్టంగా చెప్పారు.

రాష్ట్రాల అజమాయిషీలో విస్తారంగా ఉన్న ధనాన్ని వ్యవసాయరంగానికి మళ్ళించాలనీ, ఇదొక్కటే ప్రధానమైన పని మీ తమేకాక చాలా ఇతర ప్రధానమైన ఏనే విషయంటూడా సువిదితమేనని ఆయన చెప్పారు.

శ్రీకాకుళంజిల్లా పార్వతీపురం తాలూకాలోని ఏజెన్సీ ప్రాంతంలో పరిస్థితులు ఆందోళన కలిగించే విధంగా ఉన్నాయని అతివాద కమ్యూనిస్టుపార్టీ

నగర కార్పొరేషన్ సమావేశంలో అల్లరి

స్థాయీసంఘానికి ఏడుగురు కాంగ్రెస్ సభ్యులు, ఒక ఇండిపెండెంట్ ఎన్నిక

హైదరాబాద్ జూలై 27(పి.టి.ఐ)
స్థాయీసంఘానికి 8మంది సభ్యులను ఎన్నుకోవడానికై నేటి సాయంకాలం ఇక్కడ జరిగిన హైదరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్ సమావేశంలోనూ నిమిషాలపాటు అశాంతి చెలరేగి. సమావేశం 15 నిమిషాలపాటు వాయిదాపడడానికి దారితీసింది.

ఈ సమావేశం నేటి సాయంకాలం 8-30 గంటలకు ప్రారంభం కాగానే, గత సమావేశం చర్చల వివరాలు సక్రమంగా వ్రాయలేదనిఒక ప్రతిపక్షసభ్యుడు సమావేశాధ్యక్షునికి ఫిర్యాదు చేశాడు. అయిన ఈ ఫిర్యాదు చేసిన వెంటనే ఒక మజ్లిస్ సభ్యుడు ఒక పాయింట్ ఆఫ్ ఆర్డర్ లేవనెత్తడానికి ప్రయత్నించారు. దీనికి అధ్యక్ష స్థానంలోనున్న మేయర్ శ్రీ నాగ్రాజు అనుమతి నివ్వలేదు. సభ్యుడు తన స్థానంలో కూర్చోవాలని కూడా అయన ఆదేశించారు. ఈ మజ్లిస్ సభ్యుడు కూర్చోవడానికినిరాకరించగా మేయర్ ఆయనను బయటికి పంపించ

ఫలిత వస్తుందని వాచ్యరించారు. దీనిపై కాంగ్రెస్ ప్రతిపక్షాల సభ్యులు ఒకరి నుద్దేశించి మరొకరు కేకలు వేయడం వినిపించింది. పరిస్థితి అదుపు తప్పి పోవడాన్ని గమనించిన మేయర్ సమావేశాన్ని 15 నిమిషాలపాటు వాయిదా వేశారు.

సమావేశం నాలుగు గంటలకు తిరిగి ప్రారంభం కాగానే సోషలిస్టు ప్రతిపక్ష నాయకుడు శ్రీ దేవేంద్రపుర గోస్వామి లేచి స్థాయీసంఘానికి కాంగ్రెస్ పార్టీ ఒక్క ఇండిపెండెంట్ సభ్యుడిని తీసుకొంటున్నదని, ఆ ఒక్క సభ్యుడు కూడా తిరుగుబాటు కాంగ్రెస్ వారి లేదా కాంగ్రెసును బలపరిచే వారేనని అన్నారు. తరువాత సోషలిస్టు సభ్యులందరూ వారితోపాటు ఇద్దరో ముగ్గురో ఇండిపెండెంట్ సభ్యులు సమావేశం నుండి వాకౌట్ చేశారు.

స్థాయీ సంఘానికి జరిగిన ఎన్నికలలో ఈ క్రిందివారు ఎన్నికైనారు: (వారికి లభించిన వోట్లు శ్రాకెట్లలో ఇచ్చాము) శ్రీ ఎస్. యాదగిరి (44), శ్రీ ఆర్. వి ఎమ్. రావ్ (41), శ్రీ ఎమ్. రామచంద్రయ్య (48), శ్రీ ఎ. కాలరాజ్ (46), శ్రీ టి. గోవిందసింగ్ (45), శ్రీ శంకర్ రావు (46) శ్రీ ఎమ్ కాలయ్య (47) (అంతా కాంగ్రెసుసభ్యులే), శ్రీ ఎమ్. ఏ జబీర్ 40) (ఇండిపెండెంట్).

నక్సల్‌బారీపై పోలీసు చర్య నిలిపివేతకు అతివాదుల విజ్ఞప్తి

కలకత్తా జూలై 27 (పి.టి.ఐ)
నక్సల్‌బారీలో రైతులపై పోలీసులు భారీఎత్తున జరుపుతున్న నిర్బంధ చర్యలను అతివాద కమ్యూనిస్టుపార్టీ పోలిట్ బ్యూరో నిన్న ఖండించినది. "గ్రామాలపై దాడులు తక్షణమే నిలిపివేయాలని" కోరుతూ పార్టీ తీర్మానించినది.

గ్రామాలపైన, రైతుల ఇళ్ళపైన దాడి జరపటం, అరెస్టుచేసినవారిని భయపెట్టడంవంటి చర్యలు నిలిపివేయాలని తీర్మానం కోరినది.

కమ్యూనిస్టుపార్టీ బంగాల్ రాష్ట్ర శాఖ పోలీసుచర్యలపట్ల ఇదివరలో తెలిపిన నిరసనను ఈ తీర్మానం సమర్థించినది.

లారీ బస్సు ఢీకొని ఇద్దరి మృతి

కోయంబత్తూరు, జూలై 27
ఈ రోడ్ సమీపంలో లారీ ప్రయాణీకుల బస్సుఢీకొన్న సంఘటనలో ఇద్దరు మరణించారు,మరిఆరుగురుగాయపడ్డారు

పాదరక్షోపాఖ్యానము

న్యూఢిల్లీ, జూలై 27 (పిటిఐ)
ఎనిమిది రూపాయలకు మించని పాదరక్షలపై ఆర్థిక మంత్రి సుంకం మినహాయింపును ప్రకటించారు. కాని అనలు ఫ్యాక్టరీలో తయారైన పాదరక్షలు నిమిది రూపాయలకు లభిస్తాయా అన్న ప్రశ్న నేడు లోక్‌సభలో వచ్చినప్పుడు ఒక సభ్యుడు బూటును కథ సభ్యుడు చెప్పాడు కేతట్టుకుని రుజువుపిచారు

ఆర్థిక బిల్లుపై చర్చ సమయంలో ఇండిపెండెంట్ సభ్యుడు శ్రీ ఎస్. ఎమ్. బెనర్జీ ఒకజోడీ అతిచౌకగా లభించే చెప్పులనే తాను ధరిస్తున్నానని. దానిఖరీదే ఎనిమిది రూపాయలు ఉందని అన్నప్పుడు బుల్సార్ (గుజరాత్)కు చెందిన కాంగ్రెస్ సభ్యుడు శ్రీ ఎస్.ఎన్.పటేల్ ఒక బూటువిప్పి "ఇదిగో బూటు..." అని బెనర్జీకి చూపగానే బెనర్జీ తడబడుతూ "ఇదిగో చెప్పు" అని పటేల్‌కు చూపించారు. ఇతర సభ్యులు బిత్తరపోయి చూస్తుండగా శ్రీ పటేల్ ఈ బూటుపై రు. 21.50 అని ధర ముద్రించిఉన్నప్పటికి నేను14రూపాయలకే కొన్నాను. 12 రూపాయలకు దొరికే బూట్లుకూడా ఉన్నాయంటూ తన వాక్యాన్ని ముగించారు.

అప్పటి అడుగున్న డప్యూటీ స్పీకర్ శ్రీ ఆర్. కె. ఖాదిల్కర్ శ్రీ పటేల్‌ను మందలిస్తూ చెప్పవలసినదేదో చెప్పకి అలా బూటుతీసి చూపడ సరయినపద్ధతికాదన్నారు. సభ్యుడు దురుద్దేశ్యంతో అలా చేయలేదు గనుక ఇంకేచర్య గైకొనడానికి అయన అంగీకరించలేదు.

కాని ఇంతలో శ్రీ పటేల్ తమ ప్రసంగాన్ని కొనసాగిస్తూ "అలాటి బూటు ఐదురూపాయలకు లభిస్తుందేమో అలుసులోడానికి వీలు గా దాన్ని కాంగ్రెస్ సభ్యులందరికి చూపాలని కోరుతున్నాను" అని చమత్కరించి సభ్యులందరినీ నవ్వించారు.

నగర కార్పొరేషన్ సమావేశంలో అల్లరి

స్థాయీసంఘానికి ఏడుగురు కాంగ్రెస్ సభ్యులు, ఒక ఇండిపెండెంట్ ఎన్నిక

హైదరాబాద్ జూలై 27(పి.టి.ఐ)
స్థాయీసంఘానికి 8మంది సభ్యులను ఎన్నుకోవడానికై నేటి సాయంకాలం ఇక్కడ జరిగిన హైదరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్ సమావేశంలోనూ నిమిషాలపాటు అశాంతి చెలరేగి. సమావేశం 15 నిమిషాలపాటు వాయిదాపడడానికి దారితీసింది.

ఈ సమావేశం నేటి సాయంకాలం 8-30 గంటలకు ప్రారంభం కాగానే, గత సమావేశం చర్చల వివరాలు సక్రమంగా వ్రాయలేదనిఒక ప్రతిపక్షసభ్యుడు సమావేశాధ్యక్షునికి ఫిర్యాదు చేశాడు. అయిన ఈ ఫిర్యాదు చేసిన వెంటనే ఒక మజ్లిస్ సభ్యుడు ఒక పాయింట్ ఆఫ్ ఆర్డర్ లేవనెత్తడానికి ప్రయత్నించారు. దీనికి అధ్యక్ష స్థానంలోనున్న మేయర్ శ్రీ నాగ్రాజు అనుమతి నివ్వలేదు. సభ్యుడు తన స్థానంలో కూర్చోవాలని కూడా అయన ఆదేశించారు. ఈ మజ్లిస్ సభ్యుడు కూర్చోవడానికినిరాకరించగా మేయర్ ఆయనను బయటికి పంపించ

మధ్యప్రదేశ్ అసెంబ్లీలో నేడు అల్లరి జరిగే సూచన

దౌర్జన్య చర్యలకు సన్నాహాలు చేస్తున్నట్టు కాంగ్రెస్, ప్రతిపక్షాల పరస్పరారోపణ

భోపాల్, జూలై 27 [పి.టి ఐ]
రేపుజరిగేమధ్యప్రదేశ్ అసెంబ్లీ సమావేశంలోహింసాచర్యలు రేకెత్తించడానికి ప్రయత్నిస్తున్నారని ప్రతిపక్ష సంయుక్త విధాయకదళ్ అధికార కాంగ్రెస్ పార్టీ నేడు పరస్పరం ఆరోపించుకోవడంతో ఇక్కడ రాజకీయవాతావరణం నేడు ఉద్రిక్తంగా మారినది.

కాంగ్రెస్ పార్టీ రేపు అసెంబ్లీలో దౌర్జన్య చేయడానికిగాను ఒయటమండి వలంటీర్లను పిలిపించినదని సంయుక్త విధాయకదళ్ ఆరోపించినది. సమావేశం సాగకుండాచేయాలని కాంగ్రెస్ ప్రయత్నిస్తున్నట్టు దళ్ ఆరోపణ

రేపటి సమావేశం సక్రమంగా జరిగిపోయేట్టుచూడడానికి పరిశీలకులను పంపవలసినదిగా దళ్ రాష్ట్రపతిని, ప్రధానమంత్రిని కోరినది.

రేపటి సమావేశంలో హింసా చర్యలకు పాల్పడటానికి కాంగ్రెస్ లెజిస్లేచర్ పార్టీ సన్నాహాలు చేస్తున్నదని రాష్ట్రపతి, ప్రధానికి పంపిన టెలిగ్రాములలో దళ్ ఆరోపించినది.

"36వ తేదీ (అంటే రేపటి) సమావేశ లో దౌర్జన్య చర్యల కారణంగా బడ్జెట్ ను ఆమోదించడానికి వీలులేకపోయినట్లయితే కారణంచేతనూ తర్వాత లోపలకు ఎన్నికలు జరపడానికిగాను వచ్చే మూడు నెలల బడ్జెట్ ఒకటి సర్వసదస్యులు ఇదివరకే దాన్ని అమోదించడం వేయించారని ఈ సందర్భంలో దళ్ పేర్కొన్నది.

దీనిపట్ల దళ్ నిరసన తెలిపినది. రేపటి సమావేశం సక్రమంగా జరిగి విద్యాశాఖ పద్దులు వోటింగ్‌కు వచ్చి బల్లాలాలు విరిపోయేట్టు చూడాలని దళ్ కోరింది.

సంయుక్త విధాయకదళ్ నాయకురాలు శ్రీమతి విజయరాజే సిందియా కాక ఆలిబ్రిగామ్‌లపై జనసంఘనాయకుడు వీరేంద్రదన్లేచా, ప్రజాసోషలిస్టు పార్టీ నాయకుడు శ్రీ చంద్రప్రతాప్ తివారీ, సంయుక్త సోషలిస్టుపార్టీ నాయకుడు శ్రీ శివప్రసాదీ ఛాన్ పూరియా కాంగ్రెసునుంచి వైదొలగిన శ్రీయుతులు గోవిందనారాయణ్ సింగ్ బజ్‌లాల్ వర్మకూడా సంతకాలు చేశారు

ఉపప్రధాని మొరార్జీ దేశాయ్, దేశ వ్యవహారాలమంత్రి శ్రీ చవాన్‌కు, పార్లమెంటులో ప్రముఖ సభ్యులకు కూడా ఇలాటి టెలిగ్రాములే పంపారు.

ప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ నేడొక పత్రికా ప్రకటన జారీచేస్తూ ఆ మధ్యకాంగ్రెస్‌నుండి పారిపోయి దళ్‌లో చేరిన శ్రీ ప్రభుదయాళ్ అనే సభ్యుడు తిరిగి కాంగ్రెసులో చేరినట్లు ప్రకటించినది. దళ్ వారిమోసంలో పడి శ్రీ దయాళ్ పార్టీ మార్చారని, ఆయన లాగే పార్టీ మార్చిన ఇతరు మిత్రులు ముఖ్యమంత్రినికలిసి, దాపరికంలేకుండా చర్చలు జరపుకోడానికి అవకాశం లభిస్తే తమ నిర్ణయాన్ని మార్చుకొని తిరిగి కాంగ్రెసులో చేరుతారని ఆ ప్రకటన తెలిపింది.

నిజాంతో భోపాల్ రాణి చర్చలు

హైదరాబాద్, జూలై 27 (పి.టి.ఐ)
నిజాంనవాబుతో చర్చలు జరపడానికై భోపాల్ రాణి నిన్న ఇక్కడికి వచ్చారు. నిన్న ఆమె నిజాం నవాబును కలుసుకొని భరణాల రద్దుగురించి ఇటీవల ఎ.ఐ.సి.సి. చేసిన తీర్మానంపై చర్చలు జరిపినట్టు తెలుస్తున్నది.

కన్యాదాతలకు నచ్చని గ్రామం

పనాజీ, జూలై 27 (పి.టి.ఐ)
గోవాలో పనాజికి 5 మైళ్ళ దూరంలోకల సిరిదోనా గ్రామంలో మంచినీళ్ళ బావి ఒక్కటైనా లేని కారణాన ఆ గ్రామానికి ఆడపిల్లను ఇవ్వడానికి ఎవ్వరూ సిద్ధపడటంలేదని గోవా అసెంబ్లీలో ప్రతిపక్ష నాయకుడు డాక్టర్ జాక్‌డీ సిల్వెరా నేడు చెప్పారు. ఆ గ్రామానికి తమ కూతుళ్ళనిస్తే మంచినీటి కోసం వారు రోజూ రెండు మైళ్లు నడవవలసి వస్తుందని తలిదండ్రుల భయం. అందువేత ఆ గ్రామంలో యువకులకు పెళ్ళిళ్లు కావడంలేదని ఆయన అన్నారు.

5వ ఉక్కు కర్మాగార స్థాపనకు స్వస్తి చెప్పలేదు

రాజ్యసభలో చెన్నారెడ్డి ప్రకటన

న్యూఢిల్లీ, జూలై 27 (పి.టి.ఐ)
ఐదవ ఉక్కు కర్మాగారాన్ని వెలకొల్పే నిమిత్తం ప్రభుత్వం వ్యక్తి చెప్పలేదని రాజ్యసభలో నేడు గమనుల, ఉక్కు, పరిశ్రమశాఖ మంత్రి డాక్టర్ చెన్నారెడ్డి నేడు ప్రకటించారు.

సేలంలో ఉక్కు ఫాక్టరీ స్థాపనపై ఇటీవల మద్రాసు రాష్ట్రంలో జరిగిన ఆందోళనపట్ల ప్రభుత్వ వైఖరి గురించి ప్రశ్నించగా మంత్రి పై విధంగా అన్నారు. "ప్రస్తుత సమస్యపై అయినా ఉద్వేగరహితంగా సహేతుకంగా నిర్ణయం గైకొనటానికి అవరోధమేదీ ఉండలేదని ప్రభుత్వం ఆశిస్తున్నది" అని శ్రీ చెన్నారెడ్డి అన్నారు.

జిల్లాపరిషత్ చైర్మన్ పై పక్షుల తీర్మానానికి అనుమతి నిరాకరణ

అసెంబ్లీలో స్పీకర్ సుబ్బారెడ్డి రూలింగ్

(ఆంధ్రభూమి ప్రతినిధి)
హైదరాబాద్ జూలై 27

తూర్పు గోదావరి జిల్లా పరిషత్తు చైర్మన్‌పై హక్కుల తీర్మానం ప్రతిపాదనకు అనుమతి నిరాకరిస్తూ నేడు అసెంబ్లీలో స్పీకర్ శ్రీ బి. వి. సుబ్బారెడ్డి రూలింగ్ ఇచ్చారు.

ఇండిపెండెంట్ సభ్యుడు శ్రీ సి. వి. కె. రావు, జిల్లా పరిషత్తు చైర్మన్‌కు వ్యతిరేకంగా హక్కుల తీర్మానం తెచ్చారు. తూర్పు గోదావరి జిల్లా పరిషత్తు చైర్మన్ శ్రీ యస్. వి. వి. కె. సత్య నారాయణరావు, రాష్ట్ర శాసన సభ సమావేశాలలో ఉన్న కాలంలో ఈ నెల 14వ తేదీన జిల్లా పరిషత్తు సమావేశాన్ని ఏర్పాటు చేయడం. తాను (సి. వి. కె. రావు) జిల్లా పరిషత్తు సమావేశానికి హాజరు కాకుండా చేయాలన్న తత్వంపుతో బుద్ధిపూర్వకంగా చేసిన పని అని సభ్యుడు హక్కుల తీర్మానంలో చెప్పారు.

జిల్లాపరిషత్తు సమావేశాలలోపాల్గొనే తన హక్కుకు భంగం కలిగినందు వల్ల, ఈ విషయాన్ని హక్కుల సంఘం పరిశీలనకు పంపాలని ఆ తీర్మానంలో కోరారు

జిల్లా పరిషత్తు సమావేశాలలో వివిధ సమస్యల పరిష్కారానికి సహాయంగా పిలుపునైన సూచనలు చేయగల శాసన సభ్యులు హాజరు లేకపోవడం ప్రజాస్వామ్యానికి అపచారమేనని స్పీకర్ అన్నారు.

ఎక్కడ శాసనసభ సమావేశాలు జరుగుతున్న కాలంలో జిల్లా పరిషత్తు సమావేశం ఏర్పాటు చేయరాదన్న నిబంధన ఏదీ రాష్ట్ర పంచాయతీ సమితులు జిల్లా పరిషత్తుల చట్టంలో లేదని స్పీకర్ అన్నారు.

అందు వల్ల ఈవిషయాన్ని హక్కుల సంఘం పరిశీలనకు నివేదించడానికి తగిన ప్రాథమికసాక్ష్యాధారాలు లేవని తాము భావిస్తున్నామనీ అయినప్పటికీ శాసన సభ సమావేశంలో ఉన్నపుడు వీలయినంత మేరకు జిల్లా పరిషత్తు సమావేశం కానీ, స్థాయీ సంఘాల సమావేశం కాని, ఏర్పాటు చేయరాదని జిల్లా పరిషత్తు చైర్మన్లకు ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయడం అవసరమని స్పీకరు చెప్పారు.

జాతి కలహాలపై మార్టిన్ లూథర్ కింగ్ ప్రభృతుల ఖండన

న్యూ యార్క్, జూలై 27 (ఎ. ఎఫ్. పి)
అమెరికాలో ఇప్పుడు జరుగుతున్న జాతి కలహాలను నీగ్రో నాయకుడు డాక్టర్ మార్టిన్ లూథర్ కింగ్ మరో ముగ్గురు నీగ్రో నాయకులునిన్న తీవ్రంగా ఖండించారు.

నీగ్రో ప్రజలకుఇప్పుడు జరుగుతున్న హాని ఎంత మాత్రం సమర్థనీయంకాదని వారు అన్నారు.

నీగ్రో ప్రజల పట్ల తీవ్ర అన్యాయాలు జరుగుతున్నమాటనీ వాటిని కారణమైన వారిని వాటి ప్రోత్సహించిన వారిని కూడా శిక్షించాలని నీగ్రో నాయకులు కోరారు.

యు. పి. ప్రభుత్వంపై కాంగ్రెస్ అవిశ్వాస తీర్మానం ఓటమి

లక్నో, జూలై 27 (పి.టి.ఐ)
ఉత్తరప్రదేశ్ సంయుక్త విధాయక దళ్ ప్రభుత్వంపై కాంగ్రెసే పార్టీ ప్రవేశపెట్టిన అవిశ్వాస తీర్మానాన్ని నేడు సభ 20వోట్ల మెజారిటీతో త్రోసిపుచ్చింది.

దళ్ సభ్యులు కొందరు పార్టీ మారిండంవల్ల ప్రభుత్వానికి బలం వన్నగిల్లినదేమోనన్న అనుమానం తొలగిపోయింది. అవిశ్వాసతీర్మానం వీగిపోయినట్టు స్పీకర్ ప్రకటించగా దళ్ సభ్యులే కాక, కాంగ్రెసు సభ్యులు కొందరు కూడా బల్లలు గ్రుద్ది తమ హర్షాతిరేకాన్ని ప్రకటించారు.

ప్రతిపక్ష నాయకుడు శ్రీ సి.బి. గుప్త ప్రవేశపెట్టిన అవిశ్వాస తీర్మానానికి వ్యతిరేకంగా 220 వోట్లు రాగా, అనుకూలంగా 200 వోట్లు వచ్చాయి.

వోటింగ్ ఫలితంపై వ్యాఖ్యానిస్తూ "దళ్ విజయం ప్రజల విజయం" అని ముఖ్యమంత్రి శ్రీ చరణ్ సింగ్ అన్నారు.

హూపే రాష్ట్రంలో చైనీస్ సైనికుల తిరుగుబాటు

తైపే జూలై 27 యు.పి.ఐ
హూపేస్ ప్రాంతంలో మావోవాదికక్కడించి ప్రతిపక్షిస్తున్న చైనీకుల సంఖ్య 80 వేలవరకు ఉన్నదని "చైనా న్యూస్" పత్రిక తెలిపింది. తిరుగు

పంచాంగం

శుక్రవారం, జూలై 28

స్వస్తిశ్రీ భాంద్రమాస ప్లవంగ నామ సంవత్సర ఆషాఢ, కృష్ణ నవమి, రాత్రి (ఇల్లవారు జామున) గం. 4-28 నిముషాలవరకు, తదనంతర అష్టమి. రేవతి. సాయంత్రం గం. 4-45 నిముషాలకు. తర్వాత అశ్విని. వర్జ్యం లేదు.

దినమంతయూ సర్వసాధారణముగా శుభము. ఉదయము కొత్త వ్యాపారముల ప్రారంభమునకూ, ప్రయాణములకూ ఉద్యోగ ప్రయత్నములకూ గృహప్రవేశ మందు మార్పులకూ, స్పెక్యులేషన్‌కూ బంధు మిత్రుల నుండి సహాయాపేక్షకూ శుభప్రదము.

మధ్యాహ్నం సాయంసమయములు ప్రయాణములకూ ఉద్యోగప్రయత్నములకూ, స్పెక్యులేషన్‌కూ గృహప్రవేశ, యందు మార్పులకూ, వాహనాలు ఉప్పందములకూ, గృహములు, భూములు కొనుగోలు చేయుటకూ బహిరంగస, భలకూ శుభము

వ్యాపారరంగం:- వెండి బంగారములు, నూనెలు, నూనె గింజలు స్టాకులు భీర్ల ధర హెచ్చును. ప్రతి జనవారా యథాతథముగా నుండును.

ఆంధ్రభూమి

శుక్రవారం, 28 జూలై 67

అవాస్తవిక ప్రణాళిక: అందని అంచనాలు

వర్తమాన సంవత్సరానికిగాను 2246 కోట్ల రూపాయల పెట్టుబడితో వార్షిక ప్రణాళికను పార్లమెంటుకు సమర్పించారు. ప్రస్తుత ఆర్థికదుస్థితి తొలగి, కొంతవరకైనా పరిస్థితులు మెరుగుపడేంతవరకు పంచవర్ష ప్రణాళికా విధానానికి స్వస్తి చెప్పినట్లే కనిపిస్తున్నది. శ్రీ అశోక్ మెహతా మొదట [పండిత నెహ్రూ హయాములో] ప్లానింగ్ కమిషన్‌లోనూ, ఆ తర్వాత కేంద్ర మంత్రి వర్గంలోనూ చేరడం, దేశ ఆర్థిక పరిస్థితులు ఘోరంగా పరిణమించడం ఒకే తడవ జరగడం దురదృష్టకరమైనప్పటికీ యదార్థం. పరిస్థితులు మారడానికి ఆయన బాధ్యులు కాకపోవచ్చు. కేవలం కాకతాళీయంగానే ఇది జరిగి ఉండవచ్చు.

ప్రణాళికా వ్యవహారాలలో ఆయన ఎట్టి చైతన్యాన్ని కలిగించలేక పోయారన్నది మట్టుకు ముమ్మాటికీ నిజం. పెద్ద ప్రచారాడంబరాటంతో ఆయనకు ప్రణాళికా బాధ్యతలను అప్పగించారు. కాని, ఇంతవరకు ఇదమిత్థమైన ఒక కార్యవిధానాన్ని గాని, లక్ష్యాన్ని గాని ఆయన నిర్దేశించలేకపోయారు. గతంలో జరిగిన పొరపాట్లు, తారుమారైన అంచనాలు ఆయనకు అవరోధమై ఉండవచ్చు.

ఇప్పుడు ఉన్న వనరులతోనే ఏదో ఒక విధంగా సరిపెట్టుకొని తాత్కాలిక ప్రాతిపదికపై వ్యవహరించాలి గనుక ప్రభుత్వం వార్షిక ప్రణాళికలను రూపొందిస్తున్నది.

1967-68 వార్షిక ప్రణాళిక సదుద్దేశాలతో రూపొందించిన దనడంలో సందేహం లేదు. కాగితాలమీదనేగాని, కార్యరూపంలో ఇప్పుడేమీ లేదు. వనరుల పరిస్థితి అసంతృప్తికరంగా ఉన్నది. ఉన్నంతలో వార్షిక ప్రణాళికలను రూపొందించుకొనడం మంచిదే. అతే రానున్న ఫలితాలను గురించి ఆకాశ మార్గాలను నిర్మించుకొనడంతోనే పేచీ వస్తున్నది.

ఆశయాదర్శాల స్వాప్నిక జగత్తునుండి మన ప్రణాళికా నిర్మాతలు ఇంకా బైటపడలేదు. అంచనాలు ఆధారంగా, మన జాతీయాదాయం 20 శాతం పెరుగుతుందనిఆశిస్తున్నారు ఇందులో 8 శాతం ధరల పెరుగుదల వల్ల, 12 శాతం ఉత్పత్తుల పెరుగుదల వల్ల అని చెబుతున్నారు.

మరోసారి రూపాయి విలువ తగ్గిస్తే జాతీయాదాయం ఇంకా ఎక్కువే పెరుగుతుందని అంచనా కట్టవచ్చు.

ఏవో లక్ష్యాలను ఆశించి, వాటిని సాధించినట్టుగానే చెప్పవలసిన అవసరం ఏమున్నది? జాతీయాదాయం 20 శాతం పెరగడమన్నది ఒక్క సంవత్సరంలో సాధించదగిన సామాన్య లక్ష్యంకాదు.

ఖచ్చితంగా చెప్పాలంటే ఒక్క సంవత్సరం వ్యవధి కూడా లేదు. సంవత్సరంలో ఇక 8 నెలల వ్యవధే మిగిలి ఉన్నది. గతానుభవాన్ని దృష్టిలో పెట్టుకొని పరిశీలిస్తే ఇంత స్వల్ప వ్యవధిలో లక్ష్యాన్ని సాధించడం సాధ్యమేనా? ఈ సంవత్సరం వర్షాలు సకాలంలో కురుస్తాయని, పంటలు పండుతాయని ప్లానింగ్ కమిషన్ ఆశిస్తున్నది. వాతావరణం అనుకూలించకపోతే అంచనాలు తారుమారు కాగలవని ప్లానింగ్ కమిషన్ వారే చెబుతున్నారు. వాతావరణం ఎలా ఉంటుందో ఎవరు చెప్పగలరు?

అదనపు నిధుల కోసం సప్తసూత్ర పథకం ఒక దానిని రూపొందించారు. ఇందులో మొదటి సూచన ఆహారధాన్యాల సబ్సిడీని తొలగించడం. రెండవది ఎరువులకు సంబంధించిన సబ్సిడీని పూర్తిగా తీసివేయడం. వ్యవసాయరంగంలో కొత్త పెట్టుబడులు రాకండా చేయడానికి ఈ రెండు పనులు చాలు.

భూమిశిస్తు, ఇతర పన్నులు, రుణాల బకాయిల వసూలు చేయడానికి తీవ్ర చర్యలు గైకొనాలన్నది మరొక సూత్రం. దీనికి రెండు అవరోధాలు ఉన్నాయి. మొదటిది రాజకీయ పరిస్థితులు. రెండవది—ఒకవేళ చొరవచేసి అట్టి చర్యలు తీసుకొంటే వరుసగా రెండు సంవత్సరాలు కరువు మూలంగా నష్టపడి మూడవ యేడాది కొద్దోగొప్పో మిగుల్చుకుంటే దానిని రైతులకు దక్కకండా చేసినట్లు కావడం. నాల్గవ సూత్రం—వినియోగ వస్తువులపై ఎక్సైజు సుంకాలను పెంచడం. దీనివల్ల ఆరవ సూత్రంలో లక్ష్యించిన పొదుపు ఉద్యమానికి తీవ్ర విఘాతం కలుగుతుంది.

సప్తసూత్రి పథకంలోని అన్ని అంశాలు సైతాంగాన్ని సైబ్రతీసేవన్న విషయం గమనార్హం. పట్టణ వర్గాల. పారిశ్రామిక వర్గాల ఆదాయం గురించి ఒక్కమాట కూడా ఈ పథకంలో లేదు. పట్టణ వర్గాల ఆదాయాలపై పరిమితి విధించే విషయమై ఏ. ఐ. సి. సి. సమావేశాలలో తరచు తీవ్ర చర్చలు జరుగుతుంటాయి. అంతటితో సరి. కోట్లకు పడగలెత్తిన పారిశ్రామిక వేత్తల నుండి ఆదాయం పన్నుబకాయిలు వసూలు చేసే మాటేమిటి? ప్లానింగ్ కమిషన్ ఆటువంటి వాటి జోలికి పోదు. కొద్దిపాటి పెట్టుబడితో పరిశ్రమలు పెట్టుకొనేవారు మట్టుకు పైసలతో సహా లెక్కగట్టి ప్రభుత్వానికి ముడుపు చెల్లించవలసి ఉంటుంది. అందుకోసం వారు ఎన్నికష్టాలు అనుభవించవలసి వచ్చినా ఎవరూ పట్టించుకోరు. పెద్ద పారిశ్రామిక వేత్తలైతే ఎంతకాలమైనా బకాయిలు పెట్టవచ్చు.

ప్లానింగ్ కమిషన్, పరిణామకా మంత్రిత్వశాఖ ఏమి చేసినా, ఏమిచేయకపోయినా శ్రీ మొరార్జీ దేశాయ్ దేశ ఆర్థిక పరిస్థితిని గ్రహించి, ఒక పద్ధతి, క్రమం ఏర్పరచడానికి ప్రయత్నిస్తున్నట్లు కనిపిస్తున్నది. పెద్ద పారిశ్రామిక వేత్తలకు ఆయన సన్నిహితుడు కావచ్చు. అయ్యటికీ ఆయన అధికోత్పత్తి పోత్సాహం కల్పిస్తే గేశాలకి మేలు జరుగుతే ఆయన పట్టుదల మనిషి కావచ్చు. ఐనా ఆయనకు తాను చేయవలసిందేమిటో తెలుసు.

అధికోత్పత్తి నేటి ప్రధమ అవసరం. అల్పాదాయ వర్గాలవారు అనేక కష్టాలు అనుభవిస్తున్నారు శ్రీ మొరార్జీ కూడా పరిమితం ప్రజాభిప్రాయాన్ని గమనించి వ్యవహరిస్తున్నారు పట్టుదల మనిషైనప్పటికీ ఆయన ఆలోచించకండా వ్యవహరించరు అవాంఛనీయ పరిణామాలనుండి మన ఆర్థిక పరిస్థితిని కాపాడుకొని, మెరుగుపరచుకొనడం తక్షణ కర్తవ్యం.

కేంద్రం, రాష్ట్రాలమధ్య సంబంధాలు-1

నాగార్జునసాగర్ మొదటి దశ పనులు పూర్తి చేయటానికి కావల్సిన 60 కోట్లలో 30 కోట్లు కేంద్రం ఇస్తేనే గాని ఆ పని జరిగేటట్టు లేదు.

నాల్గవ ప్రణాళికలో విద్యుచ్ఛక్తి రంగంలో మరింత పురోగతి సాధించటానికి ఆ రంగానికి ఇప్పటికే కేటాయించిన 170 కోట్లుగాక కేంద్రం ఇంకో 40 కోట్లు సహాయం చేస్తేనే గాని సాధ్యం కాదు. ఈ 170 కోట్ల కేటాయింపు ఇంకా కుదిస్తే ఈ సహాయం అవసరం ఇంకా ఎక్కువవుతుంది.

ఉన్నదెరువులు, కుంటలు బాగుచేసుకోవటానికి, ఇతర చిన్ననీటి పారుదల పథకాలు పూర్తి చేయాలంటే కేంద్రం 18 కోట్లు ఇస్తేనే సాధ్యం అవుతుందని ఈ మధ్య శాసనసభలో మంత్రి శ్రీ సిద్ధారెడ్డి తెలియచేశారు.

మనకు కావల్సిన ఎరువుల కోటాను కేంద్రమే నిర్ణయించటం గాక ఆ కోటాను తెచ్చుకోవటానికి కేంద్రంలో వివిధ అధికారులను వాళ్లావేళ్లావడి, బ్రతిమాలి తెచ్చుకోవాల్సివస్తూంది.

కృష్ణానది నీటిలో మన రాష్ట్రం వాటా సుమారు 800 టి. ఎమ్. సి ఉంది కాని ఆ నీటిని మనం కేంద్రం అనుమతిలేకుండా ఉపయోగించటానికి వీలు లేదు. అసలు మన రాష్ట్రంలో భారీ మధ్య తరగతి ప్రాజెక్టులు పని నిర్మించుకోవాలన్నా కేంద్రం ఆ ప్రాజెక్టులకు క్లెయిరెన్స్ అనుమతి ఇస్తేనే గాని ప్రారంభించటానికి వీలు లేదు.

కేంద్రం మన రాష్ట్రానికి అప్పే కావల్సిన అప్పులు ఇస్తూంది. అందులో 1965 నాటికి మనకు ఇచ్చిన 288 కోట్ల రూపాయలు కేంద్ర ప్రభుత్వం నిర్ణయించిన పద్ధతిలో ఖర్చుచేయాలి. వారి అనుమతి లేనిదే ఒక్క పైసా ఖర్చు చేయ వీలులేదు.

విద్య, వైద్యం, ఆరోగ్య, రవాణా సౌకర్యాలు, పరిశ్రమల్లాంటి అనేక రంగాల్లో కేంద్రం డబ్బు ఇస్తేనేగాని, కేంద్రం పచ్చజెండా చూపిస్తేనేగాని మనం అడుగు ముందుకు వెయ్యటానికి వీలు లేని స్కీములు కావల్సినన్ని వున్నాయి.

కరణికే కేంద్రం, మెదిలికే కేంద్రం, ఖర్చు చేయాలంటే కేంద్రం, శాంక్షన్ కావాలంటే కేంద్రం మనం గాలి పీల్చి బ్రతకటానికి మాత్రం ఇంకా కేంద్రం అంతటా విధించలేదనుకోండి. లేపు మన కుటుంబనియంత్రణ పథకాలు విఫలమై, జనాభా ఇలాగే పెరిగితే దాంపత్య జీవితంపై కూడా కేంద్రం పెత్తనం చెలాయిస్తే ఆశ్చర్యంలేదు.

రాష్ట్రాలు తమకున్న ఆర్థిక వనరులను మించి ఖర్చు చేయటంవల్ల ఈ పరిస్థితి ఏర్పడ్డానికి కేంద్రంమీద ఆధారపడాల్సి వచ్చిందనే వాదన ఒకటి వుంది. దీన్ని పరిశీలిద్దాం.

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మధ్య ఆర్థిక సంబంధాలను రాజ్యాంగ చట్టం నిర్వచించింది. మన దేశం ప్రణాళికాబద్ధమైన ఆర్థిక విధానాన్ని చేపట్టక ముందు రచించబడిన ఈ రాజ్యాంగ చట్టంలో ఫెడరాలిజం నిక్షేపమైనవి. ఫెడరాలిజం అంటూ నిర్వచించి. ప్రతి ఐదు సంవత్సరాలకు రాష్ట్ర ఫైనాన్సు కమిషన్ ఏర్పాటు చేయమంటే పైనాన్సు కమిషన్ ఈ సంబంధాలను పరిశీలించి సూచనలు చేస్తూంటూందని నిర్దేశించింది.

అభివృద్ధి ప్రణాళికలు చేపట్టడంలో అతకుపొర్వు రచించిన సంబంధాలు వాస్తవపరిస్థితులకు ప్రణాళిక పురోగతికి అనుగుణ్యంగా లేకుండ పోయాయి రాజ్యాంగ చట్టసూత్రాలకు. వాస్తవ పరిస్థితులకు గత లో మూడవ పైనాన్సు కమిషన్ [illegible]

వి. హనుమంతరావు

కమిషన్లు వారధికట్టడానికి ప్రయత్నించి ఏర్పడుతున్న గండిని పూడ్చడానికి ప్రయత్నించాయి. కానిరాష్ట్రాలకు తమ ఆర్థిక వనరులను పెంచుకొనేఅవకాశాలున్న గిలి ఆవనరులు గావుంటగా. కేంద్రం వసూలుచేసే పన్నులనుంచి ఆదాయం పెరుగుతూండటం జరిగింది కుంచించుకుపోతున్న ఆర్థిక వనరులతో పెరుగుతూన్న ప్రణాళికా అభివృద్ధి భారాన్ని మోయటం అసాధ్యంగా తయారై రానురాను కేంద్రం మీద ఆధారపడాల్సిన దుస్థితి ఏర్పడింది

మనది ఫెడరల్ రాజ్యాంగం. కొన్ని శాఖలమీద కేంద్రానిదే పూర్తి అధిపత్యం. కొన్ని శాఖలమీద పూర్తి అధికారం రాష్ట్రాలదే ఇతరశాఖల మీద కేంద్ర, రాష్ట్రప్రభుత్వాలు రెండింటికీ అధికారాలున్నాయి. కేంద్రంలో రాష్ట్రాలలో ఒకే ఒక పార్టీ గత 15 సంవత్సరాలుగా పరిపాలించింది. ఈ రాజ్యాంగ సూత్రాలు ఆచరణలో కేంద్రం చేతుల్లో అధికారాలు మరింతగా పెరగటానికి తోడ్పడ్డాయి. దానికి కూడా ఆర్థిక విషయమే ప్రధాన కారణం. రాజకీయ గా కూడా కేంద్రంలో అధికారం దఖలు పరచుకొని, రాష్ట్రాలను అధికారంలేని కీలుబొమ్మలుగా తయారుచేసే ఉద్దేశం కూడా లేకపోలేదు.

రాష్ట్రాలు వస్తాలమీద ఇతరమైన కొన్ని వస్తువులమీద అమ్మకంపన్ను వేసే అధికారాన్ని కేంద్రం తీసుకొని మనం ఎంత వసూలు చేస్తూ వచ్చామో, అంత మేమే వసూలు చేసి ఇస్తామని చెప్పింది. ఇది 1956లో జరిగింది. అప్పుడూ మన అమ్మకం పన్ను ఆదాయం 8 కోట్లు అయివుండగా ఇపుడు 30 కోట్లకు పెరిగింది. అయినా అప్పుడు మనకుఎంత ఇస్తున్నారో, ఇపుడూఅలాతేఇస్తున్నారు. ఆ పన్ను కేంద్రానికి రాకుండా మనమే వసూలు చేసుకొంటున్నట్లయితే, సుమారు 10 కోట్ల రూపాయల ఆదాయం మనకు వస్తూండేది.

ఇలా రాష్ట్రాల నోళ్లు కొట్టి తన ఆర్థిక వనరులను పెంచుకొన్న కేంద్ర ప్రభుత్వం రాష్ట్రాలకు ఏయే శాఖల్లో పూర్తి అధికారముందో, ఆ శాఖల్లో కూడా వేలు పెట్టడం ప్రారంభించింది. గ్రామాల్లో జరగాల్సిన కొన్ని అభివృద్ధి కార్యక్రమాలకు కూడా కేంద్ర పథకాలు ప్రారంభించి ఈ పథకం క్రింద జరిగే స్కీములన్నింటికీతానే డబ్బిస్తానని చెప్పింది. ఫలితంగా ఆ స్కీము క్రింద ఏమైనా ఏ గ్రామంలోనైనా పని జరగాలంటే కేంద్రం అనుమతి కోసం ఎదురుచూడాల్సిన పని కలిగింది. కేంద్రం డబ్బిస్తుందనే దృష్టిలో ఆ స్కీములకు రావల్సినడబ్బును మనమే ముందుకుర్చు పెట్టడం. అతర్వాత సకాలంలో కేంద్రం డబ్బు మనకు పంపకపోవడం జరుగుతూంది. మనడబ్బు మనకే అప్పుయిచ్చి ఏదో మెహర్బానీ చేస్తూంటే, ఆ మెహర్బానీకోసం రాష్ట్రప్రభుత్వాలు ప్రాకులాడటం, కేంద్రం మెరమెచ్చులకోసం ఏదో చేస్తూండటం ఈవిధంగా ఒక కలుషితవాతావరణం ఏర్పడింది. గ్రామంలో ఒకరోడ్డు వేయాలంటే, నియోజకవర్గంలోకేంద్రం శాంక్షన్‌కోసం ఎదురుచూడాల్సిన దౌర్భాగ్యం పట్టింది.

ఆర్థిక, రాజకీయ రంగాలలోనేకాక అధికారరంగంలో కూడా కేంద్రం జోక్యం ప్రారంభమైంది. బ్రిటిష్‌వాళ్ళ రోజుల్లో ఐ. సి. ఎస్. అధికారులు మాత్రం రాష్ట్రాల్లో పనిచేస్తుండేవారు. ఆ తర్వాత ఐ. ఎ. ఎస్. అధికారులు వచ్చారు. ఇప్పుడనేక మంత్రిత్వశాఖల్లో అఖిలిండియా సర్వీసులు ప్రారంభించారు ఇంకా కొన్నింటిలో ప్రారంభించాలని యత్నిస్తున్నారు. ఈ సర్వీసుల్లోవుండే అధికారులు కేంద్రం ప్రయోజనాల కోసం పాటు పడుతుంటారు.

కేంద్రం డబ్బు. కేంద్రం స్కీములు. కేంద్రం అధికార్లు-ఇదీవరస.

ఇకరాష్ట్ర స్వపరిపాలన, స్థానిక స్వపరిపాలన ఎక్కడుంది? ఇంతకన్నా రాష్ట్రాలను రద్దుచేసి కేంద్రమే ఎవరో ఒకరిని రాష్ట్ర ముఖ్యమంత్రిగా నామినేట్ చేసి పరిపాలిస్తే సరిపోతుందిగా!

ఈ విషయంలో రాష్ట్రప్రభుత్వ వైఖరి మిటి?

నైజీరియా తిరుగుబాటు ప్రాంతంపై ప్రభుత్వ సౌకాదళాల దాడి

లాగోస్, జూలై 27 (ఎ.ఎఫ్.పి)

నైజీరియాలో తిరుగుబాటు చేసి స్వతంత్రం ప్రకటించుకొన్న బయాఫ్రా ప్రాంతంపై ఫెడరల్ ప్రభుత్వ సౌకలు నిన్న దాడి జరిపి ముఖ్యమైన రేవు పట్టణాన్ని ఆక్రమించుకొన్నాయి. ప్రభుత్వ బలాలు మెరుపుదాడి జరిపిన ఫలితంగా అక్కడి చమురు పరిశ్రమ కేంద్రం ధ్వంసం కాకుండా స్వాధీనపరుచుకోవడం సాధ్యపడినది.

దుప్పల్లి హైస్కూల్ విద్యార్థిసంఘంఎన్నికలు

నల్లగొండ, జూలై 27

నల్లగొండ జిల్లా రామన్నపేట తాలూకాదుప్పల్లి లో స్థానికహైస్కూల్ విద్యార్థి సంఘ ఎన్నికలు ప్రధానోపాధ్యాయులు శ్రీ ఆర్. రామలింగయ్య అధ్యక్షతన జరిగినవి. ఈరిగువ పేర్కొన్న విద్యార్థులు కార్యవర్గ సభ్యులుగా ఎన్నికైనారు.

పి. మురళీధర్‌రెడ్డి అధ్యక్షులు, కె. యాదగిరి ఉపాధ్యక్షులు ఇ. వీర బ్రహ్మం కార్యదర్శి కుమారి సి.శారద సంయుక్త కార్యదర్శి జి. నారాయణ రెడ్డి కోశాధికారి.

శివసేన కార్యకలాపాలపై న్యాయ విచారణకు విజ్ఞప్తి

న్యూఢిల్లీ, జూలై 27 (పి.టి.ఐ)

బొంబాయి నగరంలో శివసేన సాగిస్తున్న కార్యకలాపాలపై న్యాయవిచారణకు ఆదేశించవలసిందిగా రాష్ట్రపతికి పార్లమెంటు కమ్యూనిస్టు సభ్యుడు శ్రీ ఎ. కె. గోపాలన్ విజ్ఞప్తి చేశారు.

రాష్ట్రపతికి పంపిన లేఖలో శ్రీ గోపాలన్ యీలా అన్నారు:-

బొంబాయిలో శివసేన జరుపుతున్న అత్యాచారాలపై ఫిర్యాదు చేస్తూ అసంఖ్యాకంగా టెలిగ్రాములు, ఉత్తరాలు నాకు వస్తున్నాయి.

పార్లమెంటు ఈ సమస్యపై అరగంటసేపు చర్చకు అభ్యర్థించాను. ఈ విషయంపై తాను పరిశీలించగలనని దేశీయాంగ మంత్రి శ్రీ చవాన్ హామీ ఇచ్చారు.

శివసేన బొంబాయిలోని మహారాష్ట్రేతరులపై అత్యాచారాలు జరుపుతున్నప్పుడు పోలీసులుచూస్తూ ఊరుకొంటున్నారు. రాష్ట్రప్రభుత్వం అనుసరిస్తున్న వైఖరి బాధాకరం.

ఆగస్టు 15న జాతీయోత్సవ దినం రోజున జరపాలని శివసేన తలపెట్టినట్టు తెలుస్తున్నది. ఈ చర్యలు అరికట్టకపోతే దేశశ్రేయస్సుకు హానికలుగుతుంది.

ఈ లేఖలోనే శివసేనఅత్యాచారాలు కొన్నింటిని ఆయన ఉదహరించారు.

చార్మినార్ సిగరెట్ ఫ్యాక్టరీ సిబ్బంది ఊరేగింపు

హైదరాబాద్, జూలై 27 (యు. ఎస్. ఐ)

చార్మినార్ సిగరెట్ ఫ్యాక్టరీలోని వందలాదికార్మికులుఫ్యాక్టరీలాకౌట్‌ను తొలగించాలని నినాదాలు చేస్తూ నిన్న నగరంలో ఊరేగింపు జరిపారు.

ఫ్యాక్టరీలో యథాప్రకారంఉత్పత్తి కొనసాగటానికి తాము సక్రమంగాను క్రమశిక్షణతోను పని చేస్తామని, కార్మికులు హామీ యిచ్చిన మీదటనే లాకౌట్‌ను తొలగించడ మవుతుందని సంస్థ యాజమాన్యం ప్రకటించింది.

నక్సల్‌బారి పరిస్థితిపై రాజ్యసభలోకమ్యూనిస్టు సోషలిస్టుల ఘర్షణ

న్యూఢిల్లీ, జూలై 27 (పి.టి.ఐ)

నక్సల్‌బారి పరిస్థితిపై నిన్న రాజ్యసభలో కాల్ అటెన్షన్ తీర్మానంపై చర్చజరిగినప్పుడు అతివాద కమ్యూనిస్టులు సంయుక్త సోషలిస్టుపార్టీ సభ్యులు బహిరంగంగా ఘర్షణపడ్డారు.

ఎస్. ఎస్. పి. కాంగ్రెస్, పి.ఎస్.పి. జనసంఘ సభ్యులు కలిసి తెచ్చిన ఈ తీర్మానంపై గంటసేపు జరిగిన చర్చకు అతివాదులు పదేపదే అంతరాయం కలిగించారు.

అతివాద కమ్యూనిస్టు సభ్యులు పి.రామమూర్తిమాట్లాడుతూ ఎస్.ఎస్.పి. పి.ఎస్.పి. కమ్యూనిస్టు విరోధి కనుక కాంగ్రెస్ పార్టీకి మద్దతు పలుకుతున్నామని అన్నారు. ఎస్. ఎస్. పి. సభ్యుడు శ్రీ గౌజె మురహరి అతివాద కమ్యూనిస్టు పార్టీలో సి. ఐ. ఎ. అనుకూల శక్తి సంస్థవారు ఉన్నారని, తమచర్యల ద్వారా ఐక్యసంఘటన ప్రభుత్వాన్ని విచ్ఛిన్నంచేయడానికి వారు యత్నిస్తున్నారని అన్నారు.

ఒక సందర్భంలో శ్రీ భూపేష్ గుప్త జోక్యంచేసుకొని రెండు ప్రతిపక్షాలకు చెందిన సభ్యులు ఇలా బహిరంగ ఘర్షణ పడుతూనుపక్షచూస్తూకూర్చోవలసివచ్చినందుకు అని అన్నారు.

మహారాష్ట్ర, మైసూర్‌ల వైఖరిపై విమర్శ

(1వ పేజీ తరువాయి)

బొంబాయిలను నదీ జలాల వాటాలను నిర్ణయించటం జరిగింది. అప్పటి మైసూరు ప్రభుత్వం అధికార పూర్వకంగా ఆమోదం తెలుపనప్పటికీ మిగిలిన రాష్ట్రాలతోపాటు ఈ ఒప్పందాన్ని ధ్రువపరచింది. తదుపరి 1966లో రాష్ట్రాల పునర్వ్యవస్థీకరణ ఫలితంగా రాష్ట్ర సరిహద్దులు మారిన దృష్ట్యా వాటాలను సవరించేందుకై ప్రణాళికా సంఘం మరో సమావేశాన్ని ఏర్పాటు చేసింది. ఏదో విధంగా 1951 ఒప్పందాన్ని మైసూరు ప్రభుత్వం సవాలు చేసినది. దాని తో ఈ రాష్ట్రాలలో అవేశాలు చెలరేగాయి. తత్ఫలితంగా గుల్జారీలాల్ కమిషన్ నియమాకం జరిగింది. గుల్జారీలాల్ కమిషన్ సిఫార్సుల ప్రాతిపదికపై అప్పటి కేంద్ర ఇరిగేషన్ మంత్రి శ్రీ హఫీజ్ మహమ్మద్ ఇబ్రాహీమ్ పార్లమెంటులో ప్రకటన చేస్తూ, ఆంధ్రప్రదేశ్‌కు 800 శతకోటి ఘనపుటడుగులు మహారాష్ట్రకు 600శతకోటి ఘనపుటడుగులు మైసూరు 400 శతకోటి ఘనపుటడుగుల నీటిని కేటాయిస్తున్నారట్టు పేర్కొన్నారు. 1976లో తలెత్తిన సమస్యను అమూలాగ్రంగా పునఃపరిశీలించనచ్చునని ఆయనఅన్నారు.

ఆయారాష్ట్రాలకు కేటాయించిన నదీ జలాల వాటాలపరిమితికి లోబడి నీటిని వినియోగించుకోనే పథకంలో ప్రాజెక్టుల పరిమాణాలు ఏవిధంగాఉన్నా మిగిలిన రాష్ట్రాలకు కలిగిన నష్టమేమీ లేదు.

మిగిలిన రెండు రాష్ట్రాలు జరుపుతున్న అత్యంతకరమైన యత్నాలను కప్పిపుచ్చుకోవడానికి ఈ రకం చేస్తున్నట్టుకనిపిస్తున్నది. కోయినా ప్రాజెక్టుకు 67.5 శతకోటి ఘనపుటడుగుల నీరు మాత్రమే కేటాయించడంజరిగినా అంతకన్నా హెచ్చుగానే నీటిని నిల్వ చేయడానికి తగినంత ఎత్తుగా మహారాష్ట్ర డామ్‌ను నిర్మించింది ఆంధ్రప్రదేశ్ ఆ చర్యపట్ల ఆక్షేపణ తెలిపింది. డామ్ ఎత్తు ఎంతవున్నా ఉపయోగించే నీటి పరిమితి 67.5శతకోటి ఘనపుటడుగులు మాత్రమేనని మహారాష్ట్ర హామీ ఇచ్చింది. ఈ విధంగా 1968లో కేంద్రం చేసినతీర్మానాన్నిమహారాష్ట్రప్రభుత్వమే ఉల్లంఘించినట్టు స్పష్టపడుతుంది. ఇతరుల చర్యలను సవాలు చేయడానికి వారికి సమర్థ నీయమైన కారణ లేదు.

నాగార్జునసాగర్ ప్రాజెక్టుకు రెండు దశలనే విభజన అనేదే లేదని ఎల్లప్పుడు ఆంధ్ర ప్రభుత్వం విశ్వసిస్తూ ఆ విషయాన్ని వాదిస్తూ వచ్చింది. ఆర్థికకారణాల వల్ల తుంగభద్ర ప్రాజెక్టు మాదిరిగానే నాగార్జునసాగర్ ప్రాజెక్టు నిర్మాణాన్ని కూడా దశల వారిగా కొనసాగించటం జరుగుతున్నది—

1951 ఒప్పందం అనంతరం ప్రణాళికా సంఘం ఏర్పాటు చేసిన ఖోస్లా కమిటీ, కృష్ణానదీ జలాలను ఆంధ్రప్రదేశ్‌లో మూడు దశల్లో వాడుకలోకి తీసుకురావాలని సిఫార్సు చేసింది ప్రథమ దశలో నందికొండ ప్రాజెక్టును, కుడి కాలవ పెన్నానదిలో కలుపుతూ 50లక్షల ఎకరాల సాగుబడికి, ఎడమ కాలువను పన్నెండున్నర లక్షల ఎకరాల సాగుబడికి తగినట్టుగా రూపొందించాలి రెండవదశలో సిద్దేశ్వరంవద్ద ఆనకట్ట మూడవదశలో పులిచింతలవద్ద ఆనకట్ట నిర్మాణాన్ని ఆకమిటీ సూచించింది. ఈప్రాజెక్టులపై వివిధంగాదశలవారిగా నిర్మాణం సాగించాల్సినదికూడా ఖోస్లా కమిటీ తమ నివేదికలోనే స్పష్టం చేసినది. తదుపరి ఏర్పాటైన మరో సాంకేతిక సంఘం కూడా, డామును, కాలవలను దశల వారిగా నిర్మించాలనే సూచించింది. తుది దశలో, గరిష్ఠ పరిమితి మేరకు ఫలితం చేకూరే విధంగా వాటిని రూపొందించాలని కూడా ఆ కమిటీ సూచించింది.

తుది దశలో 31 లక్షల 80 వేల ఎకరాలకు నీరు లభించే విధంగా కాల్వలను రూపొందించటానికి ప్రణాళికా సంఘం ఆమోదించింది.

ప్రణాళికా సంఘం తదుపరి కొంత కాలానికి శ్రీ వావిలాల గోపాల కృష్ణయ్యలేఖకు వ్రాసినసమాధానంలో కుడి కాలవ తుదిదశలో 21 వేల క్యూసెక్కుల నీరు, ఎడమ కాలవ 15 వేల క్యూసెక్కుల నీరు ప్రవహించేటట్టుగా ఉండాలనీ కాల్వలపై అస్పిడక్టులను బ్రిడ్జీలను తదనుగుణంగా నిర్మించాలని స్పష్టంగా పేర్కొన్నది. నాగార్జునసాగర్ రాజ్యవాయర్ నిండినప్పుడు నీటిమట్టం 590 అడుగులు దాటనట్టు ప్రణాళికాసంఘం సుముఖత కనబరచింది. తద్వారా గ్రామంలో ప్రథమదశలోనే 40కోట్లరూపాయల అదనపు మొత్తాన్ని ఖర్చుచేయడం జరిగింది.

అందువలన ప్రాజెక్టు రెండవదశను కేంద్రప్రభుత్వం ఆమోదించినట్లే తేలుతుంది

ప్రాజెక్టు మొదటి దశను పూర్తి చేయడానికి అనిశ్చితంగా ఉన్న తరుణంలో రెండవ దశను ఆరకట్టపై గేట్లు నిర్మాణాన్ని వ్యతిరేకించటంలో అర్థంలేదు. 1963 నిర్మాణానికి మించిన నదీజలాలను అధికంగా వినియోగించుకోనే సంకల్పం రాష్ట్ర ప్రభుత్వానికి లేదు.

ఆరకట్ట ఎత్తు అనేది నీటి నిల్వ చేయడంలో పరిమితిపైన నదిలో అత్యధికమైన నీటి పరిమితిపై ఆధారపడి ఉంటుంది. నాగార్జునసాగర్

(మిగతా శివ కాలంలో)

ప్రజావాణి

కల్వకుంటలో పశు వైద్యశాలకై విజ్ఞప్తి

ఆర్యా,

పెద్దపల్లి జిల్లాలోని కలవకుంట గ్రామంలో పశు వైద్యశాల లేదు. ఈ గ్రామం చుట్టు ప్రక్కల 15 పల్లెలు ఉన్నాయి. మంచి పశువులు ఈ ప్రాంతంలో చాలా ఉన్నాయి. అతే పశువులకు వచ్చే వివిధరోగాల చికిత్సకై తగిన జనుప్పత్రి లేదు. అనేక పశువులు, రోగాలతో బాధపడుతూ మరణిస్తున్నాయి. ఈవిషయంలో అధికారులు తగిన శ్రద్ధ వహించి కలవకుంటలో ఒక పశు వైద్యశాలను నెలకొల్పగలరని ఆశిస్తున్నాను.

కల్వకుంట: ఎన్ వి లక్ష్మీగౌడ్

* * *

అంటువ్యాధుల నివారణ చర్యలకై విజ్ఞప్తి

ఆర్యా,

హైదరాబాద్‌లో విపరీతమైన వర్షాల మూలంగా అనేక అంటువ్యాధులు వ్యాపించుచున్నవి, కలరా, మలేరియా వంటివి వ్యాపించి ప్రజలు అనారోగ్యానికి గురి అవుచున్నారు. కాని ఆరోగ్యశాఖ వారు దీనిని పట్టించుకోవడము లేదు. టీకాలు, ఇంజెక్షన్లు వేయడం మురుగుకాల్వలపైన డి. డి. టి. లాంటి క్రిమిసంహారకమందులు చల్లడం ఎంతో అవసరము. కావున ఆరోగ్యశాఖాధికారులు ఇకనైన బస్తీలలో తిరిగి కలరా మలేరియా వ్యాధులు వ్యాప్తి చెందకుండా టీకాలువేసి అట్టి అంటువ్యాధుల నిర్మూలనకు కృషిచేయాలని ప్రజారోగ్య విషయంలో శ్రద్ధవహించాలని ఆరోగ్యశాఖ అధికారులను ప్రార్థించుచున్నాము.

పి సుభాషిణి
హరిబౌలి,
బి. సుదర్శన్ రెడ్డి

* * *

మక్తల్ తాలూకాలో చెరువు మరమ్మతులు

ఆర్యా,

మహబూబ్‌నగర్ జిల్లాలో మక్తల్ తాలూకా అన్ని తాలూకాల కన్న వెనుకబడినది. ఈ తాలూకాకై తులకు ఇరిగేషన్ సౌకర్యములు లేవు. ఇక్కడకు 3మైళ్ళ దూరములో చంచాపుర్మము అను గ్రామంకలదు

చిట్‌ఫండ్ కంపెనీల అక్రమాలను అరికట్టడానికి చట్టం

కేంద్రానికి సి. బి. ఐ. సిఫార్సు

న్యూఢిల్లీ, జూలై 27 (పిటిఐ)

చిట్‌ఫండ్ కంపెనీల నిర్వహణలో మోసాలు, అక్రమాలు జరగకుండా నిరోధించడానికై ఆ కంపెనీల కార్యకలాపాలను క్రమబద్ధంచేస్తూ కేంద్ర ప్రభుత్వం శాసనం చేయాలని సి. బి. ఐ సిఫార్సు చేసినట్టు తెలుస్తున్నది.

కేంద్రం శాసనం చేయటం సాధ్యపడకపోతే నమూనా చట్టం ముసాయిదాను రూపొందించి రాష్ట్ర ప్రభుత్వాలకు సూచించాలని ఆయన కోరినది.

చిట్‌ఫండ్ కంపెనీల కార్యకలాపాలపై సి. బి. ఐ. పరిశీలన జరిపి ప్రత్యేక నమర్పించినది. నివేదిక ఉపోద్ఘాతంలో సి. టి. ఐ. డైరెక్టర్ శ్రీ వి. పి. కోహిలా యీలా పేర్కొన్నారు: చిట్‌ఫండ్ కంపెనీల అక్రమాలవల్ల సంఖ్యలో ప్రజలు నష్టపడుతున్నారు. ఇలాంటి వాటిలో అత్యధిక సంఖ్యలు అతి స్వల్పమైన లేదా గడువు లేని మధ్యతరగతివారు. చిట్‌ఫండ్ నిర్వాహకుల దురాగతాలు, అక్రమాలవల్ల ప్రజలు ఆర్థికంగా చితికిపోతున్నారు. దోపిడులు, గట్టుబడి వారు, కేసులు విధించటం జరిగినా ప్రజల కోల్పోతున్న డబ్బు రాబట్టుకునే మార్గం కనిపించటం లేదు.

సింధ్రీ సిమెంట్ ఫ్యాక్టరీ కార్మిక నాయకుని నిరసన దీక్ష

ధన్‌బాద్, జూలై 27 (పిటిఐ)

ఆసోసియేటెడ్ సిమెంట్ కంపెనీకి చెందిన సింధ్రీ ఫ్యాక్టరీ కార్మికుల సంఘం నాయకుడు శ్రీ జి. సి. సిన్హా గత శుక్రవారం నుండి నిరాహారదీక్ష జరుపుతున్నారు. ఆయన తదితర కోర్కెల సాధనకై ఆయన దీక్ష పూనారు.

బందరు కాలువపై కొత్త వంతెన నిర్మాణానికి చర్యలు

అసెంబ్లీలో మంత్రి సిద్ధారెడ్డి వెల్లడి

హైదరాబాదు జూలై 27 ఎ.ఎన్.ఎస్.

కృష్ణాజిల్లాలోని బందరు కాలువపై వంతెన పునర్నిర్మించడానికి వలసిన చర్యలు గైకొనడం జరుగుతుందని రాష్ట్ర నీటివనరుల శాఖమంత్రి శ్రీ ఎస్ సిద్ధారెడ్డి నిన్న అసెంబ్లీలో వెల్లడించారు.

కృష్ణాజిల్లాలోని బందరు కాలువపై వంతెన ఇటీవల కూలిపోవడం జరుగుతుందని సభ్యుడు శ్రీ యం. శ్రీనివాసరావు ప్రసంగిస్తూ నిజామ్‌సాగర్ కాలువల మరమ్మతుకు వెంటనే చర్య గైకొనాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసారు.

నిజామ్‌సాగర్ ప్రాజెక్టు అభివృద్ధి పథకాన్ని వెంటనే ప్రారంభించి వీలయినంత త్వరగా పూర్తి చేయాలని శ్రీ రామగోపాలరెడ్డి కోరారు.

శాసనసభ్యుడు శ్రీ జి. రాజారామ్ ప్రసంగిస్తూ నిజామ్‌సాగర్ జలాశయానికి నీరు సరఫరాచేసే దేవునూరు ప్రాజెక్టును నిర్మించాలని ప్రజలు చాలాకాలంగా ప్రభుత్వాన్ని కోరుతూ ఉన్నారనీ. పూర్వ హైదరాబాద్ సంస్థానం ప్రభుత్వానికి ఆనాడు శాసన సభ్యులుగా ఉన్నవారు ఈ విషయం పెక్కుసార్లు విజ్ఞప్తి చేసారనీ. ఆనాడే ఈ ప్రాజెక్టును నిర్మించియున్నట్టయితే నిజామ్‌సాగర్ జలాశయం ఈ విధంగా దెబ్బతినియుండేది కాదని రైతులకు ఆదాయంనష్టం ప్రభుత్వానికి పన్నుల ఆదాయంనష్టం కలిగియుండేది కాదని ఇప్పటికయినా ప్రభుత్వం మేల్కొని తగుచర్యలు గైకొనని పక్షంలో ఇక ముందు కూడా నష్టం కలుగుతుందని అన్నారు.

తెలంగాణా అంతటికి ఏకైక పెద్ద తరహా నీటిపారుదల ప్రాజెక్టయిన నిజామ్‌సాగర్ ప్రాజెక్టు స్థితిగతుల విషయంలో ప్రభుత్వం ఉపేక్షవహిస్తే ఈ ప్రాజెక్టుక్రింద వంటలేకాదు. దేశమంతటిలో పెద్దదయిన చక్కెర ఫ్యాక్టరీలో ఉత్పత్తికూడా పడిపోగలదని శ్రీ రాజారామ్ హెచ్చరించారు. ఆ మ్మారు కాలువాశాఖ జతోధికంగా నీరు సరఫరా చేయాలని భూమిని సేద్యాన్నంచేసే కార్యక్రమంలో లోపాలు తొలగించాలనీ, రొటేషన్ పద్ధతి ప్రవేశపెట్టాలనీ, కాలువలను మరమ్మతు చేయాలని ప్రభుత్వానికి ఆయన విజ్ఞప్తి చేసారు.

జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు డాక్టర్ కె.వి.రెడ్డి ప్రసంగిస్తూ, నిజామ్‌సాగర్ నుండి నీటి సరఫరా తగ్గిపోయినందున రైతులు ఇబ్బందుల పాలవుతున్నారని అన్నారు.

శ్రీయుతులు మాధవరావు దేశపాండే, బి. సాయిరెడ్డి, యన్.లింగయ్య నీటి పారుదలశాఖ సూపరింటెండింగ్ ఇంజనీర్ శ్రీ మల్లారావు ప్రభృతులు ఈసభలో ప్రసంగించారు.

దేవునూరు ప్రాజెక్టు నిర్మాణం పూర్తిచేయాలని రైతు మహాసభ విజ్ఞప్తి

నిజామాబాద్ జూలై 27

నిజామ్‌సాగర్ జలాశయానికి నీరు సరఫరాచేసే దేవునూరు ప్రాజెక్టునిర్మాణం పూర్తిచేయాలని నిజామ్‌సాగర్ ప్రాజెక్టు ఆయకట్టు రైతుల మహాసభ రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసినది.

గత ఆదివారంనాడు పిట్కుర్ నగర్‌లో జరిగిన రైతుల మహాసభలో ఆమోదించిన తీర్మానంలో పై విధంగా విజ్ఞప్తి చేసారు.

ఈ సమావేశానికి నిజామాబాద్ జిల్లా కలెక్టర్ శ్రీ టి యల్. శంకర్ అధ్యక్షత వహించారు.

నీటి పారుదలశాఖ చీఫ్ ఇంజనీర్ శ్రీ మల్లారెడ్డి ఈ మహాసభను ప్రారంభిస్తూ నిజామ్‌సాగర్ ప్రాజెక్టు అభివృద్ధి పథకం అంచనాలు దాదాపు సిద్ధమైనవనీ, అభివృద్ధి పన్ను వసూళ్లు పూర్తి కాగానే పని ప్రారంభమవుతుందని చెప్పారు.

శాసనసభ్యుడు శ్రీ యం. శ్రీనివాసరావు ప్రసంగిస్తూ నిజామ్‌సాగర్ కాలువల మరమ్మతుకు వెంటనే చర్య గైకొనాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసారు.

నిజామ్‌సాగర్ ప్రాజెక్టు అభివృద్ధి పథకాన్ని వెంటనే ప్రారంభించి వీలయినంత త్వరగా పూర్తి చేయాలని శ్రీ రామగోపాలరెడ్డి కోరారు.

శాసనసభ్యుడు శ్రీ జి. రాజారామ్ ప్రసంగిస్తూ నిజామ్‌సాగర్ జలాశయానికి నీరు సరఫరాచేసే దేవునూరు ప్రాజెక్టును నిర్మించాలని ప్రజలు చాలాకాలంగా ప్రభుత్వాన్ని కోరుతూ ఉన్నారనీ. పూర్వ హైదరాబాద్ సంస్థానం ప్రభుత్వానికి ఆనాడు శాసన సభ్యులుగా ఉన్నవారు ఈ విషయం పెక్కుసార్లు విజ్ఞప్తి చేసారనీ. ఆనాడే ఈ ప్రాజెక్టును నిర్మించియున్నట్టయితే నిజామ్‌సాగర్ జలాశయం ఈ విధంగా దెబ్బతినియుండేది కాదని రైతులకు ఆదాయంనష్టం ప్రభుత్వానికి పన్నుల ఆదాయంనష్టం కలిగియుండేది కాదని ఇప్పటికయినా ప్రభుత్వం మేల్కొని తగుచర్యలు గైకొనని పక్షంలో ఇక ముందు కూడా నష్టం కలుగుతుందని అన్నారు.

తెలంగాణా అంతటికి ఏకైక పెద్ద తరహా నీటిపారుదల ప్రాజెక్టయిన నిజామ్‌సాగర్ ప్రాజెక్టు స్థితిగతుల విషయంలో ప్రభుత్వం ఉపేక్షవహిస్తే ఈ ప్రాజెక్టుక్రింద వంటలేకాదు. దేశమంతటిలో పెద్దదయిన చక్కెర ఫ్యాక్టరీలో ఉత్పత్తికూడా పడిపోగలదని శ్రీ రాజారామ్ హెచ్చరించారు. ఆ మ్మారు కాలువాశాఖ జతోధికంగా నీరు సరఫరా చేయాలని భూమిని సేద్యాన్నంచేసే కార్యక్రమంలో లోపాలు తొలగించాలనీ, రొటేషన్ పద్ధతి ప్రవేశపెట్టాలనీ, కాలువలను మరమ్మతు చేయాలని ప్రభుత్వానికి ఆయన విజ్ఞప్తి చేసారు.

జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు డాక్టర్ కె.వి.రెడ్డి ప్రసంగిస్తూ, నిజామ్‌సాగర్ నుండి నీటి సరఫరా తగ్గిపోయినందున రైతులు ఇబ్బందుల పాలవుతున్నారని అన్నారు.

శ్రీయుతులు మాధవరావు దేశపాండే, బి. సాయిరెడ్డి, యన్.లింగయ్య నీటి పారుదలశాఖ సూపరింటెండింగ్ ఇంజనీర్ శ్రీ మల్లారావు ప్రభృతులు ఈసభలో ప్రసంగించారు.

ఇథియోపియా విశ్వవిద్యాలయానికి 500 భారతీయ గ్రంథాలు

న్యూఢిల్లీ జూలై 27

ఇథియోపియాలోని హైయరెలెసాని విశ్వవిద్యాలయానికి భారత రాయబారి శ్రీ కె. ఎల్. మెహతా ఈనెల 27వ తేదీన భారతీయ కళ, చరిత్ర, రాజకీయాది విషయాలకు సంబంధించిన 500 గ్రంథాలను కానుకగా ఇచ్చారు. ఈ విశ్వవిద్యాలయ అధ్యక్షులు శ్రీ లిజ్ కానా ఈ గ్రంథాలు ప్రదానం చేసినందుకు కృతజ్ఞతలు తెలియచేస్తూ భారత దేశం శీఘ్రంగా ఆర్థికాభివృద్ధి సాధించిందనీ, ప్రాచీన సంప్రదాయం, సంస్కృతి విడనాడకుండానే ఆధునిక సాంకేతిక రంగంలో ఘనవిజయాలు సాధించిందనీ అందువల్లనే తాము భారతదేశాన్ని ఆదర్శంగా పరిగణిస్తున్నామనీ అన్నారు ఇథియోపియాలోని భారత రాయబారి ఈ గ్రంథాలను సాంస్కృతిక వ్యవహారాల భారతీయ సంఘం తరపున, ఆఫ్రికా, భారతీయ విశ్వవిద్యాలయానికి అందచేయడం జరిగింది.

హయాత్‌నగర్ ఉపాధ్యాయ సంఘం

హయాత్‌నగర్, జూలై 21

హయాత్‌నగర్ పంచాయత్ సమితి ఉపాధ్యాయుల సర్వసభ్య సమావేశము ఇటీవల ఇక్కడ జరిగినది.

సమితి ఉపాధ్యాయసంఘం అధ్యక్షులు శ్రీ పై. నర్సింహం. కార్యదర్శి శ్రీ బి. హెచ్. సుబ్బారావు ఉపాధ్యాయుల ఇబ్బందులను పేర్కొంటూ సమితి అధ్యక్షులైన శ్రీ ప్రభాకర్ రెడ్డిగారికి ఒక మెమోరాండం సమర్పించగా. వీలైనంత త్వరలో ఈ ఇబ్బందులన్నింటిని పరిష్కరించుటకు ఆయన సమ్మతించారు.

ఉపాధ్యాయ సంఘం జిల్లా శాఖ సహాయకార్యదర్శి శ్రీ బాలరెడ్డి కూడా ఈ సమావేశంలో ప్రసంగించారు.

నాగార్జున సాగర్ నీరు విడుదలలో ఆలస్యం

లోక్‌సభలో ప్రశ్న

న్యూఢిల్లీ, జూలై 27 (పి.టి.ఐ)

కృష్ణానదిలో నీరు తగినంత రాని కారణంగానే నాగార్జునసాగర్ నుండి నీరు విడుదల చేయడంలో ఆలస్యమవుతున్నదని, ఇరిగేషన్ మంత్రి డాక్టర్ కె. ఎల్. రావు నిన్న లోక్‌సభలో చెప్పారు.

శ్రీ ఎన్.జి. రంగా అడిగిన స్వల్ప వ్యవధి ప్రశ్నకు సమాధానమిస్తూ శ్రీ రావు ప్రధాన మంత్రి లాంఛనంగా ప్రారంభోత్సవం జరిపే వరకు నీరువదలకుండా నిలుపుతున్నారనడంనిజంకాదని చెప్పారు.

ద్రవ్యవినియోగబిల్లుకు బెంగాల్ అసెంబ్లీ ఆమోదం

కలకత్తా జూలై 27 (పి.టి.ఐ)

పశ్చిమబెంగాల్ శాసనసభ నిన్న సమాహారనిధి నుండి 259 కోట్ల 24 లక్షల రూపాయలు ఖర్చుచేయడానికి ప్రభుత్వానికి అనుమతినిచ్చే ద్రవ్యవినియోగబిల్లును ఆమోదించినది.

కాంగ్రెస్ పార్టీకి చెందిన యావన్మంది శాసనసభ్యులు (284 మందిలో 182 మంది) నిన్న వోటింగ్‌లో పాల్గొన్నారు. బిల్లు ఆమోదించిన వెంటనే ఐక్యరంఘటన సభ్యులు జయధ్వానాలు చేసారు.

కుర్వగూడెంలో నెహ్రూ యువజన సంఘం ఎన్నికలు

హైదరాబాద్, జూలై 27

హైదరాబాదుజిల్లా చేవెళ్ళ తాలూకాలోని కుర్వగూడ గ్రామములోని నెహ్రూ స్మారక యువజన సంఘం నూతన కార్యవర్గానికి గతనెల 10వ తేదీన జరిగిన ఎన్నికలలో ఈ క్రింది వారు ఎన్నికైనారు.

శ్రీ వడ్ల రామచంద్రయ్య (అధ్యక్షులు, శ్రీ బుయ్యని అంజయ్య ఉపాధ్యక్షులు. శ్రీ దాదెకాలయ్య కార్యదర్శి శ్రీ డి. రామస్వామి సహకార్యదర్శి శ్రీ దాదె బుచ్చయ్య కోశాధికారి శ్రీ దాదె అంజయ్య (లైబ్రరి ఇన్‌ఛార్జి) శ్రీ ఎస్. నర్సిములు (గేమ్స్ ఇన్‌ఛార్జి)

శ్రీయుతులు పి. సదానందము. శ్రీ దాదె చిన్నయ్య శ్రీ దాదె జాంగయ్య, శ్రీ దాదె అ జయ్య. శ్రీ యం. శ్రీపయ్య, శ్రీ పి. చంద్రయ్య సభ్యులు.

ముఖ్యమంత్రికి రోటరీక్లబ్ సభ్యత్వం

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, జూలై 27

ముఖ్యమంత్రి బ్రహ్మానందరెడ్డి హైదరాబాద్ రోటరీక్లబ్ సభ్యత్వం స్వీకరించడానికి అంగీకరించినట్టు క్లబ్ కార్యదర్శి శ్రీ డి. నరసింహారావు ప్రకటించారు.

గత బుధవారంనాడు రిట్జ్ హోటల్‌లో జరిగిన రోటరీక్లబ్ సమావేశంలో శ్రీ నరసింహారావు పై విధంగా ప్రకటించారు.

ఆగస్టు 16వ తేదీన క్లబ్ అధ్వర్యాన జరిగేస్వాతంత్ర్యదినోత్సవాలలో ప్రసంగించడానికి గవర్నర్ పట్టంతానుపిళ్ళై అంగీకరించారనీ కూడా ఆయన తెలియచేశారు.

ఈ సమావేశానికి శ్రీ ప్రేమ్జీరాజ్ అధ్యక్షత వహించారు.

పరిశ్రమల నిర్వహణలో ఉత్పత్తి వ్యయం తగ్గించడం ప్రాధాన్యం గురించి శ్రీ మహేశ్ దత్త ఈ సమావేశంలో ప్రసంగించారు.

స్వాతంత్ర్య దినోత్సవ కార్యక్రమం

హైదరాబాద్, జూలై 27

రాష్ట్రంలో 1967 ఆగస్టు16వ తేదీన స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా రాష్ట్ర రాజధానిలోనూ జిల్లా కేంద్రాలలోను ఈ దిగువ తెలిపిన విధంగా కార్యక్రమాలు నిర్వహిస్తారు.

రాజధానిలో సికింద్రాబాదు పేరేడు మైదానంలో సాయుధ దళం పైమానికదళం, రాష్ట్ర పోలీసులు, యన్.సి.సి హోంగార్డ్స్, స్కౌట్స్ అండ్ గైడ్స్, అగ్నిమాపక దళం సమర్పించే పైనిక వందనాన్ని ముఖ్యమంత్రి స్వీకరిస్తారు. ఉదయం 9గంటలకు కవాతు ప్రారంభమవుతుంది. ఈ సందర్భంలో ముఖ్యమంత్రి సభికులనుద్దేశించి ప్రసంగిస్తారు. జిల్లా కేంద్రాలలో ఉదయం 9 గంటలకు కలెక్టర్లు, జాతీయ పతాకాన్ని ఆవిష్కరిస్తారు. పోలీసులు సమర్పించే గౌరవవందనాన్ని స్వీకరిస్తారు. ఆ తర్వాత కలెక్టర్లు, అనధికార ప్రముఖులు ప్రసంగిస్తారు.

ఇతర ప్రాంతాలలో కళాశాలల, పాఠశాలల విద్యార్థులు ఉదయం జాతీయగీతాలు పాడుతూ వీధులలో ఊరేగింపులు నిర్వహిస్తారు. ఆ తర్వాత స్థానిక కళాశాలలలో గానీ, పాఠశాలలలోగానీ, పంచాయతీ కార్యాలయంలోగానీమరేదైనా కూడుతగిన స్థలంగానీ సమావేశ మవుతారు. విద్యాసంస్థ అధిపతి పతాకాన్ని ఎగురవేస్తారు. ప్రసంగాలు జరుగుతాయి. ఆ తర్వాత సామూహికంగా జాతీయ గీతాలాపన చేస్తారు. బాలలకుమిఠాయి పంచిపెడ్తారు.

తూర్పుజర్మనీ నుండి గోధుమల సరఫరా

తూర్పుబెర్లిన్, జూలై 27 (పి.టి.ఐ)

భారతదేశంలో క్షామపీడిత ప్రాంతాలలోని ప్రజల సహాయార్థం వెయ్యి టన్నుల గోధుమను తూర్పుజర్మనీ కానుకగా పంపుతున్నది.

మహిళా, సాంఘిక సంక్షేమ శాఖల లీనీకరణ

ప్రతిపాదనను ప్రభుత్వం పరిశీలిస్తున్నట్టు అసెంబ్లీలో ముఖ్యమంత్రి వెల్లడి

("ఆంధ్రభూమి" ప్రతినిధి)

హైదరాబాద్, జూలై 27

మహిళా సంక్షేమశాఖ డైరెక్టర్ కార్యాలయాన్ని, సాంఘికసంక్షేమశాఖ డైరెక్టర్ కార్యాలయ లో విలీనం చేయాలన్న ప్రతిపాదనను ప్రభుత్వం పరిశీలిస్తున్నదని ముఖ్యమంత్రి బ్రహ్మానందరెడ్డి నేడు అసెంబ్లీ లో తెలియచేసారు.

పరిపాలనా సంస్కరణల సంఘం ఇటువంటి ప్రతిపాదనేనీ, చేయలేదనబలే రెండుమూడు శాఖలను ఒకేశాఖాధిపతి అధీనంలో తీసుకొనిరావడం ద్వారా శాఖాధిపతుల సంఖ్య 60 కి తగ్గించాలని పరిపాలనా సంస్కరణల సంఘం సూచించినదనీ. ఈదృష్టితోనే మహిళాసంక్షేమశాఖ డైరెక్టర్ కార్యాలయాన్ని సాంఘికసంక్షేమశాఖ డైరెక్టర్ కార్యాలయంలో విలీనం చేయాలన్న సూచనను ప్రభుత్వం పరిశీలిస్తున్నదని, ఒక స్వల్ప వ్యవధి ప్రశ్నకు. సమాధానమిస్తూ. ముఖ్యమంత్రి చెప్పారు.

కుటుంబ నియంత్రణ కేంద్రాలు, దుస్తులు తయారుచేసే కేంద్రాలకువర్తమానసంవత్సరంలో గ్రాంటులు నిలిపివేసామనీ వ్యయకార్పణంకోసం ఈ చర్య గైకొన్నామని శ్రీ నాగిరెడ్డి అడిగినప్రశ్నకు ముఖ్యమంత్రి సమాధానమిచ్చారు.

ఎవరో కొద్దిమంది లాభంకోసమే మహిళాసంక్షేమశాఖ పనిచేస్తున్నదనీ, పదిశాతంకోళ్ళ, కొత్తవారికితప్ప పాతవారికి వర్తింపజేయడం లేదని శ్రీ నాగిరెడ్డి విమర్శించారు.

ప్రభుత్వశాఖ కార్యదర్శుల ఆస్తివివరాల జాబితా ప్రభుత్వానికి సవాలంలో అందుతున్నదని శ్రీ సి. హెచ్. రాజేశ్వరరావు అడిగిన ప్రశ్నకు ముఖ్యమంత్రి సమాధానమిచ్చారు. ఈ వివరాలను సభకు సమర్పించాలని కొందరు సభ్యులు కోరగా, "ఈ పత్రాలురహస్య పత్రాలనీ, ఏ ఉద్యోగికైనా అయినా నిర్దిష్టమైన ఆరోపణఉంటే ఆ ఉద్యోగి ఆస్తి వివరాలనుగురించి దర్యాప్తుచేయవచ్చని ముఖ్యమంత్రి అన్నారు.

ఒక ఉన్నతాధికారి తన ఆస్తిని ఒక మధ్యవర్తి ద్వారా ఆక్రమంగా విక్రయించారని శ్రీ వావిలాల ఆరోపించగా, ఈ అక్రమాలను గురించి తెలియజేస్తే తాను పరిశీలించగలనని ముఖ్యమంత్రి అన్నారు.

అధికారుల ఆస్తిపాస్తుల వివరాలు సభ్యులకు తెలియజేయాల్సిన బాధ్యత ప్రభుత్వంపై కలదని అధికారులపై అనుమానాలకు ఆస్కారంలేకుండా ఉండాలని శ్రీ సి. ని. కె. రావు వాదించగా ఒక్క అధికారులేకాదు మనలోఎవరిపై కూడా అనుమానాలకు ఆస్కారం ఉండరాదని ముఖ్యమంత్రి సమాధానమిచ్చారు.

విజిలెన్స్ కమిషన్‌ను పునర్వ్యవస్థీకరించాలని రాష్ట్ర ప్రభుత్వానికి కేంద్రం ఎట్టి ఆదేశం ఇవ్వలేదని శ్రీ వి.ఎ.సత్యనారాయణరాజుకు ముఖ్యమంత్రితెలియచేసారు. "కొత్త విజిలెన్స్ కమిషనర్ను నియమిస్తారా?" అని సభ్యులు ప్రశ్నించగా, ప్రస్తుతానికి ప్రభుత్వ చీఫ్ సెక్రటరీ ఈపని చూస్తున్నారనీ, లోక్ పాల్, లోక్ అయుక్త్ అనే రెండురకాల వ్యవస్థలను నెలకొల్పాలని, రాష్ట్రపతి పార్లమెంటు ప్రారంభ ప్రసంగంలో చేసిన సూచనదృష్ట్యా క్రమ్రుత పర్యాయిగానే కొనసాగించాలని. ప్రభుత్వం సంకల్పించినదని ముఖ్యమంత్రి చెప్పారు.

అణుశక్తి విభాగాన్ని హైదరాబాద్‌లో ఎప్పుడు నెలకొల్పేదీ ఇప్పుడప్పుడే చెప్పలేమనీ ఈ విభాగం నెలకొల్పడానికి వేయి ఎకరాల స్థలం కేటాయించడానికి ప్రభుత్వం అంగీకరించినదనీ దీనిలో 520 ఎకరాల భూమి నివారి స్వాధీనం చేసామనీ ఒక సభ్యుడు అడిగిన ప్రశ్నకు ముఖ్యమంత్రి సమాధానం చెప్పారు.

కేంద్ర ప్రభుత్వం బేగంపేటలో ఒక టూరిస్టు హోటల్ నెలకొల్పదలచినదనీ, ఈ హోటల్ నిర్మాణానికై రాష్ట్ర ప్రభుత్వం పదిఎకరాల స్థలం కేటాయించినదని డాక్టర్ టి. సూర్యనారాయణమూర్తి అడిగిన ప్రశ్నకు సమాధానమిస్తూ. ముఖ్యమంత్రి ప్రకటించారు.

రిటైరయిన ఐ. ఏ. యస్. అధికారి శ్రీ రాఘవరెడ్డిని హాసింగ్‌బోర్డు అధ్యక్షులుగా నియమించారనీ, 1960 సంవత్సరం నుండి 68 సంవత్సరం మధ్యకాలంలో ఆయన హాసింగ్‌బోర్డుకు చేసిన ఉత్తమ సేవలను గుర్తించి ఆయనను ఈ బోర్డుకు అధ్యక్షునిగా నియమించామని మునిసిపల్ పరిపాలనా శాఖామంత్రి శ్రీ చెంచురామానాయుడు ఒక ప్రశ్నకు సమాధానమిచ్చారు. ఇంతలో ముఖ్యమంత్రి జోక్యం కల్పించుకొని రాష్ట్రం సంక్షేమానికై సమర్థమైన పరిపాలనకోసం శ్రీ రాఘవరెడ్డిని తిరిగి నియమించామని చెప్పారు.

ధర్మపురి ఉన్నత పాఠశాల ఎన్నికలు

ధర్మపురి జూలై 27

కరీంనగర్ జిల్లాలోని ధర్మపురిలోని పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థి సంఘం ఎన్నికలు ఇటీవల జరిగాయి. నూతన సంవత్సర కార్యవర్గ సభ్యులుగా ఈ క్రింద పేర్కొన్న వారు ఎన్నికైనారు.

శ్రీయుతులు జి.నర్సయ్యఅధ్యక్షుడు, బి. సత్యనారాయణ కార్యదర్శి, కె. రాజనర్సయ్య, జి. రాములు ఎమ్. డి. సత్తార్. గులాం దస్తగిర్, కె.సత్యనారాయణ, సి. జి. డేవిడ్‌లు, సహాయ కార్యదర్శులు.

మూసి రిజర్వాయరు నుండి నీరు విడుదల

నల్లగొండ జూలై 27 (ఎ. ఎన్. ఎస్.)

నల్లగొండ జిల్లాలోనిమూసీప్రాజెక్టు రిజర్వాయర్ నుండి 30 వేల క్యూసెక్కుల నీటిని ఈ నెల 28వ తేదీ సాయంత్రం 6 గంటలకు విడుదల చేసినట్టు నల్లగొండ ఇరిగేషన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శ్రీ సీతారామారావు వెల్లడించారు. మూసి రిజర్వాయర్ నీటి మట్టం పెరుగుదల దృష్ట్యా ఈచర్య గైకొన్నట్టు ఆయన తెలియచేశారు.

ఉస్మాన్‌సాగర్ హిమాయత్‌సాగర్ రిజర్వాయర్ల నుండ 30 వేల క్యూసెక్కుల నీరు ఇక్కడి పరిసర ప్రాంతాలలోని నీటివనరులనుండి 15 వేల క్యూసెక్కుల నీరు మూసినదిలో చేరడంవల్ల మూసి రిజర్వాయర్ నీటిమట్టం త్వరితగతిని పెరిగిందని ఆయన తెలిపారు జూలై నెలలో మూసినదిలోకి ఇంత నీరుచేరడం ఎక్కడాయర్ నిండడం మూసిడాం చరిత్రలో ఇదే మొదటిసారి అనీ. మూసిరిజర్వాయర్ పరిస్థితి ఇదే విధంగా వుంటే ఈ యేడాది రెండవ పంటకు కూడా మూసినది నీటిని విడుదల చేయడం జరుగుతుందని ఆయన చెప్పారు. ఈ సంవత్సరం 33 వేల యకరాలలో మొదటిపంటు పండుతుందన్నారు.

నల్లగొండ జిల్లాలోని వ్యవసాయ నీటివనరుల పరిస్థితిపట్ల ఇరిగేషన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ సంతృప్తిని ప్రకటించారు. వర్షాలవల్ల పండించిన పంటకు వెంటనే మరమ్మతులు జరిపించినట్టు ఆయన తెలిపారు.

యు. పి. అసెంబ్లీలో అల్లరి సంఘటనలపై హక్కుల తీర్మానాలు

లక్నో, జూలై 27 (పి.టి.ఐ)

ఉత్తర ప్రదేశ్ అసెంబ్లీలో మంగళవారంనాటి దౌర్జన్యచర్యలగురించి అధికారపక్షమైన సంయుక్త విధాయక్ దళ్, ప్రతిపక్షమైన కాంగ్రెస్ పార్టీకి చెందిన సభ్యులు విడివిడిగా రెండు హక్కుల తీర్మానాలను నిన్న ప్రవేశపెట్టారు. ఈ తీర్మానాలను సభ హక్కుల కమిటీ పరిశీలనకు పంపినది.

సభలో ఉభయపక్షాల నాయకులు ఆ సంఘటనలపట్ల విచారాన్ని ప్రకటించినందున స్పీకర్ హక్కుల తీర్మానాలను ఉపసంహరించుకోవలసిందిగా ప్రతిపాదకులనుకోరారు. కాని అల్లర్లు ఎవరు ప్రారంభించారో బయటపడాలని అంటూ తీర్మానాల ఉపసంహరణకు సభ్యులిరువురూ నిరాకరించారు.

ఆరబ్ కాందిశీకులకు రెడ్‌క్రాస్ విరాళం

చూస్తూలు లేకుండా భారత విమానాలలో రవాణా

న్యూఢిల్లీ, జూలై 27

డమాస్కస్, అమ్మాన్‌లలో ఖిదరాలలో ఉన్న అరబ్ కాందిశీకులకుగాను జెనీవాలోని రెడ్‌క్రాస్ సంస్థలసమాఖ్య పంపిన దేరాలు, ఇతర సామగ్రులు లండన్ మండీ లీరుట్ కు అవకాశం ఉన్నప్పుడల్లాఉచితగా రవాణా చెయ్యవలసిందిగా భారతవిమానయానసంస్థకు భారత ప్రభుత్వం ఆదేశాలు పంపింది. ఇటీవల జరిగిన యుద్ధంలో నిర్వాసితులయిన అరబ్ కాందిశీకులను అందుకోసే నిమిత్తం రెడ్ క్రాస్ సంస్థ 6000 కిలోగ్రాములు బరువు తూగే గుడారాలు పంపింది. భారత ప్రభుత్వం ఇందుకు పూర్వమే జోర్డాన్‌కు 2000 కంబళ్ళు, 50 గుడారాలు, సిరియాకు మరో కంబళ్ళు 2500 పంపింది. ఇంతేకాక ఇప్పుడు శస్త్రచికిత్సలో ఉపయుక్తమయ్యే వస్తువులు. సానుభూతిసూచకులు భారత ప్రభుత్వం సంయుక్త అరబ్ రిపబ్లిక్‌కు పంపించినది.

గాంధీ బోధనలపై విద్యార్థులకు మౌఖిక పరీక్ష

హైదరాబాద్, జూలై 27

మహాత్మాగాంధీ శత జయంత్యుత్సవాలను పురస్కరించుకొని దక్షిణభారత హిందీ ప్రచార సభ రాష్ట్ర శాఖ వారు ఏర్పాటు చేసిన గాంధీ ప్రబోధాలను గురించిన మౌఖిక పరీక్షకు శాసనమండలి అధ్యక్షులు శ్రీ గొట్టిపాటి బ్రహ్మయ్య ఈ నెల 28 వ తేదీన ప్రారంభోత్సవం చేస్తారు. ఈ పరీక్షలో పాల్గొనే సభ్యులు రాష్ట్రపతి రామాలింగం పిళ్ళ అధ్యక్షత వహించారు.

సింహాచలం దేవస్థానానికి 17 లక్షల ఆదాయం

హైదరాబాద్, జూలై 27 పి. టి ఐ

గత జూన్ నెలలో పూర్తి అయిన సంవత్సరంలో సింహాచలం దేవస్థానానికి 17,05,000 రూపాయల ఆదాయం వచ్చినది. సింహాచలంలోని శ్రీ నరసింహస్వామి వారికి భక్తులు మొక్కులుబడిగా ఇచ్చిన తలనీలాలను అమ్మడం ద్వారా ఎక్కువ ఆదాయం వచ్చినట్టు విశాఖపట్టణం జిల్లా పౌర సంబంధాలఅధికారి ప్రకటించారు.

గత సంవత్సరం లక్షా 60 వేలమంది యాత్రికులు, భక్తులు శ్రీ స్వామి వారిని సందర్శించినట్టు ఆ ప్రకటనలో చెప్పారు.

నిరుడు సింహాచల క్షేత్రాన్ని సందర్శించిన ఐదు లక్షల మంది యాత్రికులు భక్తులలో సుమారు లక్షా 60 వేల మంది మొక్కుబడిగా తమ తలనీలాలను శ్రీ స్వామి వారికి సమర్పించినట్టు ప్రకటనలో తెలుపబడినది.

సింహాచలం దేవస్థానం వద్ద మూడు లక్షల రూపాయలు విలువచేయు తలనీలాల నిలువలు అమ్ముడు పోకుండా నిలచి ఉన్నవి. సింహాచల దేవస్థానం 250 మంది పేద విద్యార్థులకు ఉచిత భోజన వసతి సౌకర్యం కల్పించింది. ఈ సంవత్సరంలో దేవస్థానం నిధుల నుండి సుమారు 60 వేల రూపాయల మొత్తాన్ని వెచ్చిస్తున్నారు. సింహాచలం దేవస్థానం అధికారులు శ్రీ కారుకూరి, విశాఖపట్టణం మాజీ పార్టీ గోదావరి జిల్లాలలోని వందకు దేవాలయాల నిర్వహణకై 50 వేల రూపాయల మొత్తాన్ని వినియోగిస్తున్నట్ట

33 లక్షల కర్చుతో దక్షిణ మధ్య రైల్వేలో ప్రయాణీకులకు అదనపు సౌకర్యాల కల్పన

హైదరాబాద్, జూలై 27

ప్రస్తుత ఆర్థికసంవత్సరం 1967-68 లో దక్షిణ మధ్యరైల్వే 33 లక్షల 86 వేలరూపాయలను రైలు వాడకందార్ల సౌకర్యాల కల్పనకై వెచ్చించడానికి నిశ్చయించింది. ఇందులో సుమారు 29 లక్షలు అప్పుడే జరుగుతున్న పనుల క్రిందను, 4 లక్షలు కొత్తపనుల క్రిందను వినియోగించడమౌతుందని యీ వేళ సికింద్రాబాద్‌లో జరిగిన దక్షిణ మధ్య రైల్వే వాడకందార్ల సౌకర్యాల కమిటీ ప్రథమ సమావేశంలో అధ్యక్షత వహించిన రైల్వే చీఫ్ కమ్యూనల్ మేనేజింగ్ రిలేషన్స్ ఆఫీసర్ శ్రీ ఆర్. టి. శివానీ తెలియజేశారు. 1966 అక్టోబరునుండి 1967 మార్చి వరకు పూర్తి చేయబడిన రైల్వే ప్రయాణీకుల సౌకర్యపు పనులను శ్రీ శివానీ వివరించారు. 9 స్టేషన్లలో ప్లాటుఫారం షెల్టర్లు, 9 స్టేషన్లలో ప్లాటుఫారాలను యెత్తుచేయడం 24 స్టేషన్లలో విస్తరణ, 9 స్టేషన్లలో వెయిటింగు హాళ్లు, 14 స్టేషన్లలో అభివృద్ధి పరచబడిన మరుగుదొడ్లు 2 స్టేషన్లలో టిఫిన్ స్టాళ్ళు 4 స్టేషన్లలో చేరేరోడ్ల అస్ఫాల్టింగు ఇందులో ఉన్నాయి.

ఇటీవల రైల్వే 12 వాటర్ కూలర్లను కొన్నట్లు అధ్యక్షుడు చెప్పారు. వీనిలో 2 సికింద్రాబాదులో ఒకటి హైదరాబాదులో 2 టౌట్లూరు. మిగతా 9 ఒక చెలలోగా కాజీపేట, బిజాపూర్ లోంధా, స్టేషన్లలో ఒకటి చొప్పున, గుల్బర్గా, సోలాపూర్, విజయవాడ స్టేషన్లలో రెండేసి చొప్పున పెడతారు.

1968-69 సంవత్సరంలో కేటాయింపులోనే ప్రాధాన్యతనుబట్టి సంబంధించిన ప్రతిపాదనలను కమిటీ చర్చించి, సుమారు రూ. 19-5 లక్షల వ్యయానికి సభ్యులు సూచించిన వాడకందార్ల సౌకర్యపు పనులను ఆమోదించింది. కిరిసలీ వాడకందార్ల సలహా సంఘాలు, రైల్వే యూనియన్లు ప్రతిపాదించిన పనులు స్టేషన్లలో నీటి సరఫరా, వెయిటింగు స్థలం, ఫలహారశాలలు, వెండర్ల స్టాళ్లు ప్లాటుఫారాల పొడిగింపు విస్తరణ, షెల్టర్లు, విద్యుదీకరణ వగైరా పనులు ఇందులో ఉన్నాయి.

జనసంఘం కరీంనగర్ శాఖ ఎన్నికలు

కరీంనగర్, జూలై 27

జనసంఘం కరీంనగరం పట్టణసమితి అధ్యక్షులుగా శ్రీ యస్. జగదీశ్చంద్రరావు కార్యదర్శిగా శ్రీ సురేంద్రబాబు ఎన్నికైనారు

శ్రీ తేగల వెంకటేశ్వర్లు, శ్రీ వి. ప్రేమచంద్రరావు శ్రీ కె. వెంకటయ్య గౌడ్ ఉపాధ్యక్షులు శ్రీ అంగిరి రాజయ్య శ్రీ నూరక్ ఖాన్ లావోటి శ్రీ సురేష్‌లావోటి శ్రీ అదిరాజయ్య శ్రీ లక్ష్మణదాసి శ్రీ అంగి లింగయ్య కార్యవర్గ సభ్యులుగా ఎన్నికైనారు.

మహబూబాబాదు తాలూకా కేశవపట్టణం ప్రాజెక్టు నిర్మాణంలో మునిగిపోయినా గ్రామస్తుల భూమికి నష్టపరిహారం యిచ్చే విషయంలో ప్రభుత్వం తగు సత్వర చర్యలు తీసుకోవాలని కైతలకు ఎరువులు విత్తనములు సరవరాజేసే విషయంలో పి బ్లాక్‌కు పసాసెయిటి ఏంతెంత కోటాయిచ్చినదీ ప్రభుత్వం ప్రజలకు స్థానికపత్రికా ముఖంగా ప్రకటించాలని, ఈరుపులు విత్తనాల పంపిణీలో నెహ్రూ స్మారక నిధితో జతపర్చకూడదనీ అమ్మకము వద్దనే తూకంవేసి ధరకట్టాలని రైతులకు ఇవన్నీ సకాలానికి అందజేయాలనీ, ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తూ కరీంనగర్ జిల్లాశాఖ సమావేశంలో తీర్మానాలు ఆమోదించారు.

ప్రణాళిక శాఖా మంత్రి పర్యటన

హైదరాబాద్, జూలై 27

ప్రణాళికలు, న్యాయ, వాణిజ్య, ఆర్థిక వ్యవహారాల శాఖల మంత్రి శ్రీ కె. వి. నారాయణరెడ్డి, జూలై 29 న హైదరాబాదు నుండి బయలుదేరి కరీంనగరం వెళ్తారు. మరుసటిరోజు, మొల్లంగూరు, హుజూరాబాదులకు వెళ్లి, రాజధానికి తిరిగివస్తారు.

మిలిటరీ ఇంజనీర్ సర్వీసెస్ వేలము ప్రకటన

ఇందుమూలముగా తెలియపరచునదేమనగా, చంద్రాయనగుట్ట వద్ద గృహనిర్మాణమున కుపయోగపడు సామానులుగల ఆరువందలఆరు (26) అండు పడగొట్టి వాటి పరికరములు అస్థలములనుండి తీసుకొనివోవుటకుగాను పందొమ్మిది పండల ఆరువదియేడు సంవత్సరము ఆగస్టు నెల రెండు మరియు మూడు తేదీలలో (2/8-8-67) బహిరంగవేలము జరుపబడును.

వివరములకు గ్యారిసన్ ఇంజనీర్ గార్డ్స్ చంద్రాయనగుట్ట, యమియన్ మేడ్ హాగ్ పై శికింద్రాబాద్‌లో సంప్రదించగలరు.

నాణ్యతా నియమాలు మరింతగా సరకులకు వర్తింపు

న్యూఢిల్లీ, జూలై 27

ఎగుమతిచేసే సరుకుల నాణ్యతపై అమలుజరపాలని విధించి, ఏవాణాలోపం కలిగి ఎక్కువగా ముందే వాటిని తనిఖీచేసే పద్ధతిని, 1967 అక్టోబరు 1 నుండి పాడిపశువులు రసాయనాలు, ఇతర ఔషధమైన రసాయన ప్రత్యామ్నాయాలకుకూడా వర్తింపచేయాలని భారత ప్రభుత్వం నిశ్చయించింది. ఎగుమతి సరుకుల తనిఖీ మండలి 16 వ సమావేశంలో ఈవేళ, ఇక్కడ ఈ విషయం వెల్లడి అయింది. శ్రీ వి. వి. నాయర్ వారు సమావేశానికి అధ్యక్షత వహించారు.

కట్టు మిషను, మోటారుకారు విడిభాగాలు, సైకిళ్లు, సైకిల్ విడిభాగాలు డీజిల్ ఇంజన్ల విడిభాగాలు వంటివి కొన్ని ఇంజనీరింగ్ సామగ్రికి కొన్ని రకాల చిన్నచిన్న పనిముట్టుకూడా తనిఖీ పద్ధతిని త్వరలోనే వర్తింపచేయడమవుతుందని, సమావేశంలో తెలియవచ్చింది.

ఎగుమతిచేసే సరుకుల, వస్తువుల నాణ్యతపై అమలుజరపాలని విధించి కడలకు ఎక్కించేముందే తప్పనిసరిగా వాటిని తనిఖీచేసే పద్ధతిని అమలు జరపడం మూలంగా, మనం ఎగుమతిచేసే సరుకుల నాణ్యాన్ని గురించి విదేశాలవారు చేసే విరాదులసంఖ్య ఎంతగానో తగ్గిపోయిందని సమావేశంలో వెల్లడి అయింది. మన సరుకులపట్ల, విదేశాలలోని కొనుగోలుదారులకు నమ్మకం ఎక్కువ అవడానికి ఈ పద్ధతి తోడ్పడిందని తెలియవచ్చింది.

భారత ప్రభుత్వంలో వివిధ మంత్రిత్వశాఖల ప్రతినిధులు ఈ సమావేశానికి హాజరైనారు.

చందుపట్ల ఉన్నత పాఠశాల విద్యార్థి సంఘం

చందుపట్ల, జూలై 27

నల్లగొండ జిల్లాలోని చందుపట్ల ఉన్నత పాఠశాల విద్యార్థి సంఘం ఎన్నికలు. ప్రధానోపాధ్యాయులు శ్రీ జి. లక్ష్మీనరసింహారావు అధ్యక్షతలో జూలై 24వ తేదీన జరిగాయి.

శ్రీ జి. నారాయణరావు అధ్యక్షుడుగాను, యం. వెంకటేశ్వరరావు ఉపాధ్యక్షుడుగాను, కె. భాగభూషణం కార్యదర్శిగాను ఎ. వెంకటయ్య, సహాయ కార్యదర్శిగాను, టి. పాపులు ఆటల కార్యదర్శిగాను, ఎస్. రవీంద్ర గ్రంథాలయ కార్యదర్శిగాను, వి. నారాయణ సాంస్కృతిక కార్యదర్శిగాను ఎన్నికైనారు.

నగరంలో జాన్ కాఫీ ప్రచారం

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, జూలై 27

బ్రూక్‌బాండ్ వారు కొత్తగా సిద్ధపరచిన "జాన్ ఇన్ స్టెంట్ కాఫీ"ని బ్రూక్‌బాండ్ అమ్మాయిలు నగరంలోని నాలుగు దుకాణాలలో ఇప్పుడు ప్రచారంకోసం గ్రాహకులకు రుచి చూపుతున్నారు. సికింద్రాబాద్‌లోని ఎ.ఎల్. డిసౌజా దుకాణంలోను, ప్రిన్స్ స్టోర్ లోను హైదరాబాద్‌లోని సాన్సైటీ స్టోర్ లోను ప్రిన్స్‌స్టోర్ లోను సరుకులు కొనుక్కోవడానికి వచ్చిన గ్రాహకులకు కప్పు కాఫీ ఉచితంగా ఇస్తున్నారు.

విజయవాడలో 135 కాఫీహోటళ్ళు మూసివేత

(ఆంధ్రభూమి విలేఖరి)

విజయవాడ, జూలై 27

విజయవాడలో ఉన్న 135 హోటళ్ళు నిన్నటినుండి మూసివేశారు, పంచదార, బియ్యము, గోధుమలు వగైరా సరుకుల కోటా విషయంలో ప్రభుత్వ వైఖరికి నిరసనగా ఈహోటళ్ళను మూసివేశారు. ఈ సరుకులను మామూలుకోటాలో సరఫరాచేయాలని హోటలు యజమానులు కోరుతున్నారు.

29 వ తేదీనుండి భోజనహోటళ్ళను కూడా మూసివేస్తారు.

కాఫీహోటళ్ళు కట్టివేయడంవలన ఇక్కడకువచ్చే పరిసరాలలోని గ్రామస్తులు, కుటుంబాలులేక లాడ్జింగులలో ఉండేవారు చాలా ఇబ్బందులకు గురికావలసి వస్తున్నది.

దురిశేడు హైస్కూల్ విద్యార్థిసంఘ ఎన్నికలు

కరీంనగర్, జూలై 27

కరీంనగర్ తాలూకా దురిశేడు గ్రామంలో ఈ నెల 12 వ తేదీన జిల్లా పరిషద్ ఉన్నత పాఠశాల విద్యార్థి సంఘ ఎన్నికలు శ్రీ బి. ముత్యం అధ్యక్షతన జరిగినవి శ్రీ జి. మాధవ రెడ్డి అధ్యక్షులుగా శ్రీ డి. శంకరయ్య ప్రధాన కార్యదర్శిగా ఎన్నికైనారు.

ఈ దిగువ పేర్కొన్నవారు. వివిధ శాఖల నిర్వాహక కార్యదర్శులుగా ఎన్నికైనారు.

గ్రంథాలయము పి. అశోకరావు ఆటలు యం. రాజేశం, స్కౌటు కె. వసంతుమారి, రేడియో జి. బుచ్చిరాములు. పరిశుభ్రత కె. మధుసూదనాచారి. లిటరరీ వి. విఠల్. క్రాఫ్ట్ జె. ఆనందరావు. విద్యార్థి నిధినిధి శోభాకుమారి, తెలుగు టి. శ్రీదేవి, ఆంగ్లము బి. యేసుకైలాసం. హిందీ రావు రెడ్డి.

శ్రీ వి. లక్ష్మీనారాయణ ప్రధానోపాధ్యాయులు విద్యార్థులచే ప్రమాణ స్వీకారం చేయించారు.

ఫణంలో కాఫీ తయారు చేయడానికి వీలైన "జాన్ ఇన్‌స్టెంట్ కాఫీ" డబ్బాల ప్రదర్శనాన్ని నగరంలోని వివిధ దుకాణాలలో ఏర్పాటు చేశారు. హైదరాబాద్‌లోని ప్రిన్స్ స్టోర్, సికింద్రాబాదులోని ఎ. ఎల్. డిసౌజా దుకాణాలలో కాఫీ డబ్బాల ప్రదర్శనను పై రెండు చిత్రాలలో చూడవచ్చు.

బెంగాల్ ప్రభుత్వానికి బ్రిటన్ నేరుగా లేఖ పంపడం అనుచితం

హైకమిషన్‌కు అభ్యంతరం తెలిపినట్టు రాజ్యసభలో చాగ్లా ప్రకటన

న్యూఢిల్లీ, జూలై 27 (పి.టి.ఐ)

కలకత్తాలోని సర్వీసెస్ కంటెన్సీ వ్యవహారంలో పశ్చిమ బెంగాల్ ప్రభుత్వానికి నేరుగా లేఖను అందజేయడం దౌత్యరీత్యా అనుచితమని బ్రిటిష్ ప్రభుత్వానికి స్పష్టంచేశామని విదేశాంగ మంత్రి శ్రీ చాగ్లా నేడు రాజ్యసభలో ప్రకటించారు.

అపాయింట్‌మెంట్ బిల్లుపై చర్చలో జోక్యంచేసుకొని మాట్లాడుతూ. విదేశాంగశాఖ కార్యదర్శి మంత్రివర్గ కార్యాలయ కార్యదర్శి ఇరువురూ కూడా బ్రిటిష్ హైకమిషనర్‌కు ఈ విషయంలో అభ్యంతరం తెలిపారని ఆయన అన్నారు.

విదేశాలు కేంద్ర ప్రభుత్వంతో మాత్రమే వ్యవహరించడం దౌత్య సంప్రదాయమనీ, రాష్ట్ర ప్రభుత్వాల వ్యవహరించరాదని బ్రిటిష్ హైకమిషనర్‌కు స్పష్టీకరించటం జరిగింది.

బ్రిటిష్ హైకమిషనర్ నేరుగా బెంగాల్ ప్రభుత్వంతోవ్యవహరించి ఉండవలసిందికాదని శ్రీ భూపేశ్ గుప్త నిన్న వ్యక్తపరిచిన అభిప్రాయం సరి అయినదేనని శ్రీ చాగ్లా అన్నారు.

ఈ విషయం పట్టించుకోలేదనడం సరికాదని ఆయన అన్నారు.

ఇట్టి సందర్భాలలో దౌత్య పద్ధతులను బెంగాల్ ప్రభుత్వం దృష్టికి తీసుకువచ్చారాలని కాంగ్రెస్ సభ్యుడు శ్రీ అబిద్ అలీ ప్రశ్నించగా, ఈ సందర్భంలో బెంగాల్ ప్రభుత్వానిదేమీ దోషంలేదు. ఎవరైనావచ్చి కలుసుకొంటామని కోరితే కాదనలేము" అని శ్రీ చాగ్లా అన్నారు.

దేశ దిమ్మరులైన 10 మంది బాలుర పట్టివేత

హైదరాబాద్, జూలై 27 (పి.టి.ఐ)

బాలల నేరనిరోధక విభాగంపోలీసు ఇన్‌స్పెక్టర్ ఉస్మాన్ అలీఖాన్ తన సిబ్బంది తోడ్పాటుతో గత రాత్రి దేశ దిమ్మరులుగా తిరుగుతున్న 10 మంది బాలురను పట్టుకొన్నారు.

ఈ బాలుర గురించి స్థానికంగా పూర్తి విచారణ జరిపినతర్వాత ఆరుగురు బాలురను వారినంబంధికులకు అప్పగించారు. మిగతా నలుగురిని బాలల నేర విచారణ కోర్టుకు పంపారు.

సూయజ్ కాలువపై అంతర్జాతీయ యాజమాన్య సమస్య

రాజ్యసభలో మంత్రి వివరణ

న్యూఢిల్లీ, జూలై 27 (పి.టి.ఐ)

సూయజ్ కాలువపై అంతర్జాతీయ యాజమాన్యానికి సంబంధించి ప్రతిపాదనేదీ మన పరిశీలనలో లేదని వాణిజ్య శాఖ మంత్రి శ్రీ దినేశ్ సింగ్ నేడు రాజ్యసభలో ప్రకటించారు.

దీర్ఘకాలిక ప్రయోజనాలదృష్ట్యా సూయజ్ కాలువపై అంతర్జాతీయ యాజమాన్యం నెలకొల్పే ప్రతిపాదనను మన ప్రభుత్వం సమర్థిస్తుందా అని శ్రీ డి. వెంగడి ప్రశ్నించగా మంత్రి పై విధంగా సమాధానమిచ్చారు.

సూయజ్ కాలువలో రాకపోకలకు త్వరగా తిరిగి అనుమతి చేసే విషయమై జిటేవల తాను అధ్యక్షుడు నాసర్‌తో చర్చించినట్టు ఆయన పేర్కొన్నారు.

సూయజ్ కాలువ మూసివేతవల్ల మన ఎగుమతులపై రవాణా ఖర్చులు నెలకు 18 లక్షలరూపాయలమేరకు అదనంగా ఉరగలవని ఆయన వివరించారు.

తంతి,తపాలామండలాల అధిపతులకు మంత్రి సూచనలు

న్యూఢిల్లీ, జూలై 27

ఇక్కడ జరిగిన పోస్టుమాస్టర్ జనరల్ తంతి, తపాలా మండలాల అధిపతుల సమావేశం ఏర్పాటుచేసిన ఉన్నతాధికారులుల మూడు రోజుల సంప్రదింపులు తపాలా, టెలికమ్యూనికేషన్ సౌకర్యాలు మెరుగుపరచడానికి కొన్ని నిర్ణయాలు చేశాయి. టెలిఫోన్ సౌకర్యాలపై సమీక్షజరిపిన సంఘం ఆయా ప్రాంతాలలోని టెలిఫోన్ కార్యాలయాలు, ట్రంక్ టెలిఫోన్ ఎక్స్‌ఛేంజి కార్యాలయాల ద్వారా కల్పించబడుతున్న సౌకర్యాలు మెరుగుపరచేందుకు స్వల్పకాలిక, దీర్ఘకాలిక ప్రణాళికలు రూపొందించాలని సూచించింది. స్థానిక ఎక్స్‌ఛేంజి కార్యాలయాలలో వివిధ సాధనాలు, యంత్ర పరికరాలు సరిగా ఉన్నదీ లేనిదీ తనిఖీచేస్తూ ఉండాలనీ, కొత్త సాధనాలు, పద్ధతులకు నిపెట్టిన వారికి ఒత్తిడులు ఇవ్వడంవంటి ప్రోత్సాహక చర్యలద్వారా సిబ్బంది ప్రావీణ్యం అభివృద్ధిస్థాయికి పెరిగేలా చూడాలనీ ఈ సంఘం సూచించింది. ఎక్స్‌ఛేంజి కార్యాలయాలలోనిఉద్యోగులలో ఎక్కువమంది తరచు గైర్‌హాజర్ కావడం జరుగుతున్నదనీ అలా జరగకుండా నివారించడానికి గట్టి చర్యలు తీసుకోవాలనికూడా ఈసంఘం సూచించింది. ఈ సౌకర్యాల మెరుగుదల విషయంలో ఒక్కసారిగా చెప్పుకోదగిన మార్పు కనిపించాలని కమ్యూనికేషన్లు, పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి డాక్టర్ రామ్‌సుభాగ్ సింగ్ గడువు పెట్టారు. ఈ గడువులోగా ఈ సౌకర్యాలు మెరుగుపరచడానికి ఈ చర్యలు ఉద్దేశించబడ్డాయి.

అవసరమైన సందర్భాలలో టెలిఫోన్ సౌకర్యాలకు సంబంధించిన బాధ్యత పబ్లిక్ రంగంలోని సంస్థలకు అప్పగించాలనీ ఆయా సంస్థలకు మోటారు వాహనాలు, సాధన సామగ్రులు కొనుగోలు చేయడానికి అధికారం ఇవ్వాలనీకూడా ఈ సంఘం సూచించింది. ట్రంక్ టెలిఫోన్ సౌకర్యాలు మెరుగుపరచడానికి కూడా ఈ సంఘం అనేక చర్యలు సూచించింది. వెంటనే తీసుకోవలసిన చర్యల విషయంలోకూడా ఈ సంఘం సిఫార్సులు చేసింది. ఉత్తరాలు, టెలిగ్రాములు, మనీఆర్డర్లు శీఘ్రంగా బట్వాడా అయ్యేలా చూడాలనీ ఉండుకు కట్టుదిట్టమైన ఏర్పాటు చేయాలనీ కూడా ఈ సంఘం సిఫార్సు చేసింది.

ఖిమ్‌గల్ ఉన్నత పాఠశాల విద్యార్థి సంఘం

ఖిమ్‌గల్, జూలై 27

ఖిమ్‌గల్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీ ఎస్. రమణయ్య అధ్యక్షతలో విద్యార్థి సంఘం ఎన్నికలు ఇటీవల జరిగాయి. విద్యార్థి సంఘం నూతన సంవత్సర కార్యవర్గ సభ్యులుగా కింద పేర్కొన్న వారు ఎన్నికైనారు.

శ్రీ టి. చిన్నసర్వయ్య, అధ్యక్షుడు శ్రీ జి. వి. నర్సింగ్‌రావు కార్యదర్శి శ్రీ ఎస్. నర్సయ్య, ఆటలకార్యదర్శి, శ్రీ కె. లింగయ్య వసతాలయ కార్యదర్శి, ఎమ్. పుష్పలత సాంస్కృతిక కార్యదర్శి.

మురికివాడల నిర్మూలన కార్యక్రమాలకు కేంద్ర సహాయం

న్యూఢిల్లీ, జూలై 27

మురికివాడల నిర్మూలన, అభివృద్ధి కార్యక్రమం క్రింద 29 కోట్ల మొత్తం ఖర్చు అయ్యేది ఈ పథకం క్రింద ఇంతవరకు 58,500 గృహాలు నిర్మించారు. ఈ కార్యక్రమాలు చతుర్థ పంచవర్ష ప్రణాళికా కాలంలో కూడా కొనసాగించడం జరుగుతుంది. ఇందు నిమిత్తం 58 కోట్లు ఖర్చు పెట్టాలని ఉద్దేశిస్తున్నారు. ఈ పథకం క్రింద రాష్ట్ర ప్రభుత్వాలకు కేంద్ర ఆర్థిక సహాయం అందచేస్తుంది ఈ పథకం క్రింద నిర్మించిన గృహాలకు అయిన ఖర్చులో 66.7 శాతం కేంద్రంనుంచి సహాయంగా లభిస్తుంది. అందులో 50 శాతం ఋణం క్రిందా మిగతా 37.5 శాతం గ్రాంటు క్రిందా ఇస్తారు.

ఈ విషయాలు ఈ వేళ లోక్‌సభలో ఒక ప్రశ్నకు సమాధానం ఇస్తూ కేంద్ర గృహనిర్మాణాలు, సరఫరాశాఖల ఉపమంత్రి శ్రీ ఇక్బాల్‌సింగ్ తెలియచేశారు.

పూనాలో ముఠా నదీ నీటిమట్టం పెరుగుదల

పూనా, జూలై 27 (పి.టి.ఐ)

గత రెండు రోజులనుండి నగరంలోను పరిసర ప్రాంతాలలోను, నిర్విరామంగా వర్షం పడటంవలన. పూనా పట్టణంలో ప్రవహించే ముఠా నదీ నీటిమట్టం పెరుగుతున్నది. నదిలో నేడు ప్రవాహాన్ని చూడడానికి ఉదయం వేలాది ప్రజలు నదీ తీరంపై చేరారు.

పుణాజీ వంతెనవద్ద, నీటిమట్టం, నిన్న ప్రమాద సంకేతాన్ని అందుకున్నది. ఉదయం 11 గంటలనుండి నీటిమట్టం తగ్గటం ఆరంభించింది.

పల్లపు ప్రాంతాలలో, జలమయమైన గుడిసెల వారిని, మెరక ప్రాంతాలకు చేర్చారు. ఒకటి రెండు ప్రాంతాలలో టెలిఫోను, ప్రసారాలు అగిపోయాయి.

ఆకాశవాణిలో అమెరికా విద్యార్థుల పరిచయం

హైదరాబాద్ జూలై 27

అమెరికాలో, లాస్ ఏంజెల్స్ నగరంలోని కాలిఫోర్నియా విశ్వవిద్యాలయానికి చెందిన విద్యార్థులు కొందరు, ఒకానొక సాంస్కృతిక కార్యక్రమాన్ని సమన్వయపరిచుకుని, ప్రస్తుతం మనదేశంలో పర్యటిస్తున్నారు ఈ విద్యార్థుల బృందంతోనూ, వారి వెంటవచ్చిన సిబ్బందితోనూ పరిచయ సంభాషణను, ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం 1967 జూలై 29 శనివారం రాత్రి 8.10 లకు ప్రసారం చేస్తుంది. పరిచయకర్త మజీద్ రాజసుందరం. ఈ కార్యక్రమాన్ని హైదరాబాద్ "ఎ" కడప, విశాఖపట్నం స్టేషన్లపై వినవచ్చు.

టెలిఫోన్ సౌకర్యాల మెరుగుదలకు చర్యలు

హైదరాబాద్, జూలై 27

నిన్న ఇక్కడ జరిగిన పోస్టుమాస్టర్ జనరల్ తంతి, తపాలా మండలాల అధిపతుల సమావేశం ఏర్పాటుచేసిన ఉన్నతాధికారులుల మూడు రోజుల సంప్రదింపులు తపాలా, టెలికమ్యూనికేషన్ సౌకర్యాలు మెరుగుపరచడానికి కొన్ని నిర్ణయాలు చేశాయి. టెలిఫోన్ సౌకర్యాలపై సమీక్షజరిపిన సంఘం ఆయా ప్రాంతాలలోని టెలిఫోన్ కార్యాలయాలు, ట్రంక్ టెలిఫోన్ ఎక్స్‌ఛేంజి కార్యాలయాల ద్వారా కల్పించబడుతున్న సౌకర్యాలు మెరుగుపరచేందుకు స్వల్పకాలిక, దీర్ఘకాలిక ప్రణాళికలు రూపొందించాలని సూచించింది. స్థానిక ఎక్స్‌ఛేంజి కార్యాలయాలలో వివిధ సాధనాలు, యంత్ర పరికరాలు సరిగా ఉన్నదీ లేనిదీ తనిఖీచేస్తూ ఉండాలనీ, కొత్త సాధనాలు, పద్ధతులకు నిపెట్టిన వారికి ఒత్తిడులు ఇవ్వడంవంటి ప్రోత్సాహక చర్యలద్వారా సిబ్బంది ప్రావీణ్యం అభివృద్ధిస్థాయికి పెరిగేలా చూడాలనీ ఈ సంఘం సూచించింది. ఎక్స్‌ఛేంజి కార్యాలయాలలోనిఉద్యోగులలో ఎక్కువమంది తరచు గైర్‌హాజర్ కావడం జరుగుతున్నదనీ అలా జరగకుండా నివారించడానికి గట్టి చర్యలు తీసుకోవాలనికూడా ఈసంఘం సూచించింది. ఈ సౌకర్యాల మెరుగుదల విషయంలో ఒక్కసారిగా చెప్పుకోదగిన మార్పు కనిపించాలని కమ్యూనికేషన్లు, పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి డాక్టర్ రామ్‌సుభాగ్ సింగ్ గడువు పెట్టారు. ఈ గడువులోగా ఈ సౌకర్యాలు మెరుగుపరచడానికి ఈ చర్యలు ఉద్దేశించబడ్డాయి.

అవసరమైన సందర్భాలలో టెలిఫోన్ సౌకర్యాలకు సంబంధించిన బాధ్యత పబ్లిక్ రంగంలోని సంస్థలకు అప్పగించాలనీ ఆయా సంస్థలకు మోటారు వాహనాలు, సాధన సామగ్రులు కొనుగోలు చేయడానికి అధికారం ఇవ్వాలనీకూడా ఈ సంఘం సూచించింది. ట్రంక్ టెలిఫోన్ సౌకర్యాలు మెరుగుపరచడానికి కూడా ఈ సంఘం అనేక చర్యలు సూచించింది. వెంటనే తీసుకోవలసిన చర్యల విషయంలోకూడా ఈ సంఘం సిఫార్సులు చేసింది. ఉత్తరాలు, టెలిగ్రాములు, మనీఆర్డర్లు శీఘ్రంగా బట్వాడా అయ్యేలా చూడాలనీ ఉండుకు కట్టుదిట్టమైన ఏర్పాటు చేయాలనీ కూడా ఈ సంఘం సిఫార్సు చేసింది.

భూగర్భశాస్త్రంలో హంగిరీ స్కాలర్ షిప్పులు

న్యూఢిల్లీ, జూలై 27

1967-68లో భూగర్భ శాస్త్రం, వ్యవసాయ, ఖనిజ విద్యాది శాస్త్ర విషయాలలో పట్టభద్రులయినవారి నిమిత్తం హంగరీ ప్రభుత్వం రెండు స్కాలర్ షిప్పులు ఇస్తున్నది. ఈస్కాలర్ షిప్పు ఒక సంవత్సరంపాటు ఉంటుంది. అయితే మరో సంవత్సరం పొడిగించే అవకాశం ఉన్నది. ఈస్కాలర్ షిప్పు క్రింద నెలకు రూ. 648లు ఇస్తారు. ఇదికాక పుస్తకాలు కొనుక్కోడానికి కొంత మొత్తం ఇస్తారు. అభ్యర్థులకు వసతి, వైద్యసౌకర్యాలుకూడా కల్పిస్తారు. ఈస్కాలర్ షిప్పులను కేంద్ర విద్యామంత్రిత్వశాఖ నిర్వహిస్తున్నది. ఈశాఖకు వారి దరఖాస్తు ఫారాలు తెప్పించుకోవచ్చును. ఈ దరఖాస్తులు 1967 ఆగస్టు 21వ తేదీలోగా కేంద్ర విద్యామంత్రిత్వశాఖకు పంపుకోవాలి.

ఎమ్. ఎ. (ప్రీవియస్) పరీక్షా ఫలితాలు

HYDERABAD, July 27

The following is the Provisional List of successful candidates who appeared for M. A. (Previous) in Arabic Urdu, Linguistics & Sociology Examinations, April/May 1967, held by the Osamina University.

M.A. (Previous) Arabic

Following have passed:
Roll Nos. 1 2 4 6 7.

M.A. (Previous) Urdu

Following have passed:
Roll Nos. 345 47 49 50 51 53 54 55 56 57 58 59 61 62 63 65 66 67 68 69 70 71 72 73 74 75 76 77 79 80 81 82 84 85 86 87 88 90 92 94 95 96 97.
The results of Roll Nos. 348 360 364 383 389 will be announced later.

M.A. (Previous) Linguistics

Following have passed:
Roll Nos 398 400 401.
The results of Roll Nos. 399 402 will be announced later.

M.A. (Previous) Sociology

Following have passed:
Roll Nos. 477 78 79 80 83
The Results of Roll No 482 will be announced later

Departmental Test Results

HYDERABAD, July 27.

The candidates whose Register numbers are mentioned below are provisionally declared to have passed the subject as indicated below of the Departmental Test for Employees of the A.P. Government Life Insurance Department conducted by A.P Public Service Commission in May 1967.

General Accounts — Reg. Nos 695 96 97

Test For The Ministerial Staff Of The Forest Dept.

The candidates whose register numbers are mentioned below are provisionally declared to have passed the part or parts of the test as indicated below of the departmental test for the Ministerial Staff of the Forest Department conducted by A.P. Public Service Commission in May 1967.

Part I. Reg Nos 269 482 816 819 820.

1126 74 76 77 79 1518 1618 19 21 26 27 28 29 30 31 32 33 34 36 1786-A and 1825.

Part II Reg. Nos. 269 816 820.

1084 1179 96-A 1518 1618 19 31 32 33 34 41 and 1825

విద్యార్థి సైనిక దళం కొత్త డైరెక్టర్ జనరల్

న్యూఢిల్లీ, జూలై 27

భారత సైనిక దళం కాలూకు మధ్యమండలం కార్యాలయంలో నిర్వహణా వ్యవహారాల అదికారి బ్రిగేడియర్ ఇ. యస్. కాల్సా, జాతీయ విద్యార్థి సైనికదళం డైరెక్టర్ జనరల్‌గా నియమితులైనారు. 1967 ఆగస్టు నెల ఆయన, ఆ పదవి స్వీకరిస్తారు. జాతీయ విద్యార్థి సైనిక దళానికి ప్రస్తుతం డైరెక్టర్ జనరల్‌గా ఉంటూన్న మేజర్ జనరల్ డి. ప్రేమ్‌చంద్ సైనికదళం నుంచి, ఉద్యోగ విరమణ చేస్తున్నారు.

మహబూబాబాద్ తాలూకాలో చెరువులకు గండ్లు

(ఆంధ్రభూమి విలేఖరి)

వరంగల్, జూలై 27

గతవారంరోజులనుండి, భారీవర్షాలు కురుస్తున్న కారణంగా వరంగల్ జిల్లాలో చాలాచోట్ల చెరువులకు, కాలువలకు గండ్లు పడగా కొన్నివందల ఎకరాల పంట పొలాలకు నష్టం కలిగింది. నదిహేను పెద్దగండ్లు పడినవి. నర్సంపేట తాలూకాలో రెండుపెద్దచెరువుల కట్టలు పూర్తిగా తెగిపోయాయి. మహబూబాబాద్ తాలూకాలో నాలుగు చెరువులకు గండ్లుపడగా అయిదువేల ఎకరాల ఉడ్చిన పొలాలకు నష్టం కలిగింది.

ఉట్నూరు ఉన్నత పాఠశాల ఎన్నికలు

ఉట్నూరు, జూలై 27

ఆదిలాబాద్ జిల్లాలోని ఉట్నూరు జిల్లా పరిషత్ ఉన్నతపాఠశాల విద్యార్థి సంఘం ఎన్నికలు జూలై 24వ తేదీన జరిగాయి.

జాఫర్ యార్ ఖాన్ ఉపాధ్యక్షుడుగాను పి. బాపురావు కార్యదర్శిగాను శ్రీ ధర్మారావు ఆటల కార్యదర్శిగాను ముజాహిద్ సాంస్కృతిక కార్యదర్శిగాను శ్రీ ఎ. లక్ష్మణ్ సంయుక్త కార్యదర్శిగాను ఎన్నికైనారు.

కాశ్మీర్ ప్లెబిసైట్ ఫ్రంట్ కార్యదర్శి విడుదల

శ్రీనగర్, జూలై 27 (పి.టి.ఐ)

కాశ్మీర్ ప్లెబిసైట్ ఫ్రంట్ కార్యదర్శి శ్రీ సదరుద్దీన్ ముజాహిద్‌ను అనారోగ్యం దృష్ట్యా షేరోల్‌పై నేడు విడుదల చేశారు.

ఇటీవల ఢిల్లీలో జరిగిన 18వ మంత్రిలో అయనను అరెస్టు చేశారు.

వైకౌంట్ విమానాలు సురక్షితమైనవేనని అధికారి వివరణ

హైదరాబాద్, జూలై 27

భారత విమానయాన సంస్థ నడిపే వైకౌంట్ రకం విమానాలు సురక్షిత ప్రయాణాలకు అన్నివిధాలా యోగ్యమయినవేనని, పౌర విమానయాన వ్యవహారాల డైరెక్టర్ జనరల్ కార్యాలయ ప్రతినిధి ఒకరు తెలియచేశారు. కొంగ తనిఖీచేసిన మీదట, ఈ విమానాలను ఆకాశమందుకూడా నడుపుతూ ఉండవచ్చునని నిశ్చయించడమయింగన్నారు. వైకౌంట్ విమానాల నిర్మాణంలో చట్రంలో ఎటువంటి పగుళ్లుగానీ ఉపయోగించిన లోహాలలో బలహీనతకానీ సూచించే లోపం ఏదీ బయటపడలేదని ఆయన స్పష్టంచేశారు.

విమానాలను చవాలు వారీగా, ఎక్కడ కట్టుదిట్టంగా తన

వాణిజ్యభూమి

మద్రాస్ స్టాక్ మార్కెట్‌లో పెక్కు కంపెనీల షేర్ల ధరలు పెరుగుదల

మద్రాసు జూలై 27

మద్రాసు స్టాక్ మార్కెట్‌లో వ్యాపారం నేడు బాగానే సాగింది. క్లియర్డ్ జాబితాలో ఒక్క మూడుకంపెనీల వాటాలలో మినహా మిగిలిన 12 కంపెనీల వాటాలలోనూ వ్యాపారం జరిగింది. షేర్ల ధరలలో పెరుగుదల 6 పైసలు లగాయితు రూపాయికి పైబడి ఉంది.

ప్లాంటింగ్స్‌లో కన్సాలిడేటెడ్ కాఫీ వాటాలధర 25 పైసలు పొతకర్ లాసీ వ్యాలీ వాటాలధర 13 పైసలు కొచ్చిన్ మలబార్స్ వాటాల ధర 15 పైసలు పెరిగాయి.

రేయాన్స్‌లో సౌత్‌ఇండియా విస్కోజ్ వాటాల ధర 1-25 తిరువాన్కూర్ రేయాన్స్ వాటాల ధర 25 పైసలు పెరిగాయి.

మిశ్రమ జాబితాలో ఆశోక్ లీల్యాండ్స్ వాటాలధర 20 పైసలు పెరగగా ఇండియా సిమెంట్స్ వాటాలలో క్రిందటి ముగింపుధర స్థాయిలోనే బేరాలు జరిగాయి.

ముగింపు ధరలు
(జూలై 27)

వాయిదాజాబితా. దక్కన్ సుగర్స్ 5-60. బ్రూ మౌంటెన్స్ 2-04; కొచ్చిన్ మలబార్స్ 6-25; కన్సాలిడేటెడ్ కాఫీ 28-20; కాకతీలాసిల్కాబ్రీ 2-93; పెరియకరమలై 3-70 లక్ష్మి 58-00, మదుర 15-10 శాండ్ ఇండియా విస్కోజ్ 109-25, తిరువాన్కూర్ రేయాన్స్ 12-75 అల్యూమినియమ్ ఇండస్ట్రీస్ 12-90, ఆశోక్ లీల్యాండ్స్ 5-40 దాల్మియాసిమెంట్స్ 11-30, ఇండియా సిమెంట్స్ 5-53, పెట్టూరు కెమికల్స్ 7-90.

నగదు జాబితా:-

సెక్యూరిటీలు: భారత ప్రభుత్వ రుణాలు 4 1/2శాతం (19892-99) 4 1/2 శాతం (1986) 92-25, మద్రాసు ప్రభుత్వ రుణాలు 4 1/4 శాతం (1970) 95-00 4 1/4 శాతం (1972)91-42, 4 1/2 శాతం(1974) 89-87.

బ్యాంకులు:- ఇండియన్ బ్యాంక్ 147-00, ఇండియన్ ఓవర్సీస్ బ్యాంకు 138-50, పంజాబ్ నేషనల్ బ్యాంకు 79-75.

సుగర్స్:- ఆంధ్రా 11-14. కాకినాడ 60-00, ఎ.వి.డి. 16-25, కె.వి.పి. 11-90, మైసూర్ 8-50.

రబ్బర్స్:- టైలాస్ 4-85. మలంకరా 28-87, రాజగిరి 14-30, టైకుండం 22-00.

టీ:- దేవహోలా 25-30; హైలెబురియా 9-45; హైలాండ్ 12-40; నాన్‌సుల్ 18-15; పార్క్‌సైడ్ 33-00; సీ రెడ్ 21-34; యునైటెడ్ నీలగిరి 18-75.

కాఫీ:- కాఫీల్యాండ్స్ 17-63; రాజేంద్ర 18-50.

కెమికల్స్:- కెంగుమూరు వుల్కెమ్ 122-00; లంగ్‌హామ్ 97-00; కోయంబత్తూరు వాటర్ 102-87; కోయంబత్తూరు పర్యోనిక్ 111-42; ధనలక్ష్మి 118-70; పెట్టూరు188-00; ప్రీమియర్ 111-00; రాజలక్ష్మి 48-07; వాసంత్ 140-00.

వెంకటేశ 110-76.

సిమెంట్స్:- ఎరిస్సా 9-60.

కెమికల్స్:- ఫ్యాక్స్ 4-10; తిరువాన్కూర్ కెమికల్స్ 19-37.

ట్రాన్స్‌పోర్ట్:- స్టాండర్డ్ మోటార్స్ 10-00; ట్యూబ్ ఇన్వెస్ట్‌మెంట్స్ 176-60.

మిశ్రమ జాబితా:- బిన్ని 179-00, కార్బొరండమ్ 155-00 మద్రాస్‌రబ్బర్ 9-90; ప్యారీస్ షుగర్ 2-16; రాలీఇండియా 115-50; టెక్‌టూల్స్ 64-50; యునైటెడ్ బ్రెవరీస్ 10-26, వెస్టర్న్ ఇండియా స్టీయిబుడ్స్ 193-00.

హైదరాబాదు స్టాక్ మార్కెట్

హైదరాబాదు, జూలై 27

హైదరాబాదు స్టాక్ మార్కెట్‌లో వ్యాపారం నేడు [illegible] బాగా జరిగింది. [illegible] కంపెనీల వాటాలకు [illegible] ధరలు స్థాయిలోనే ఉన్నాయి.

ముగింపు ధరలు
(జూలై 27)

[illegible]: 22-30. [illegible] 90-00; ఇండియన్ కేబుల్ 16-00; [illegible] విలియమ్స్ 14-80; ఇండియన్ కాపర్ 2-40; హిందుస్తాన్ మోటార్స్ 14-28; ఇండియన్ అల్యూమినియమ్ 24-45; ఇండియన్ ఐరన్ 14-30. టైపూర్ 12-00; ఎరిస్సా సిమెంట్స్ 9-60 రేలో రామ్ ఇండస్ట్రీస్ 18-55; ఎరియంట్ పేపర్ 18-15, కోహినూర్ ఇండస్ట్రీస్ 8-24 టెక్ స్టయిల్ [illegible] 14-80.

నాన్‌క్లియర్డ్ సెక్యూరిటీలు:- 3 శాతం రుణం (1970-76) 90-40, 4 శాతం ఉత్తరప్రదేశ్ రుణం (1969) 96-65.

బ్యాంకులు:- హిందూస్తాన్ మెర్కంటైల్ 15-00.

కాటన్స్:- భారత్ కామర్స్ 14-12

ఉనవారు:- బిన్నిస్ 45-50.

ఇంజనీరింగ్స్:- భైరవేట్ 12-60 లర్స్ 91-00, ఇండియన్ స్టాండర్డ్ బ్యాగర్ 9-87. ఇండియన్ స్టీల్ అండ్ వైర్ 26-87 జెస్సాప్ 13-57. పాంకిబిల్ 6-57. సిలాస్ 7-00. శ్రీరామ్ బేరింగ్ 7-62 వెల్‌మాన్ ఇన్ కాండి సెంట్ 10-50.

సుగర్స్:- ఎస్. కె. జి. 4-78.

టీ:- బ్రూంకాండ్ 7-44. దుఫాఘడ్ 11-69 గ్రాబ్ 8-94, న్యూ ఆర్స్ 101-00, సామ్ 15-00, ఆజ్ పూర్ 14-00.

ప్రిఫరెన్స్ వాటాలజాబితా:- మెటల్ బాక్సెస్ 66-00. ఇండియన్ అలూమినియమ్ 81-50. కోహినూర్ ఇండస్ట్రీస్ 'ఎ' ప్రిఫరెన్స్ 83-50. స్టాండర్డ్ (కన్వర్టిబుల్ 8వ ప్రిఫరెన్స్) 79-00.

నూనెగింజల ధరలు

బొంబాయి జూలై 27

బొంబాయి నూనెగింజల మార్కెట్‌లో అమ్మకాల వత్తిడి నేడు కూడా కొనసాగింది. అమ్మకాల ధర హెచ్చుస్థాయిలో ముగిసినా అంతకుముందు పెరిగిన పెరుగుదల నిలబడలేదు. కమ్యూనిస్టు దేశాలతో అమదంలో వెయ్యిటన్నుల మేరకు వ్యాపారం జరగవచన వేహార్తలు ఇందుకు దోహదమిచ్చాయి. మొత్తం మీద అమదాలలో 8 వేల క్యాండీల వ్యాపారం జరిగింది.

అమదాలు (సెప్టంబరు) ప్రారంభ ధర హెచ్చుస్థాయిలో 186-50 గరిష్ట ధర 187-62 ముగింపు ధర 186-25.

వేరుసెనగ రెడీ 74-00; వేరుసెనగ నూనెరెడీ 84-00.

అవిసెలు రెడీ 92-00; అవిసెనూనె రెడీ 40-25.

బొంబాయిస్టాక్ మార్కెట్

బొంబాయి, జూలై 27

బొంబాయి స్టాక్ మార్కెట్‌లో నేడు నగదు జాబితాలోని కంపెనీల వాటాల ధరలు పెరుగుదల చూపడంతో ఇతర కంపెనీల వాటాల ధరలు కూడా పెరుగుదల చూపాయి. కాకాడినది, సెంచరీ మిల్స్ వాటాలధరలలో నిన్నటిపెరుగుదల ధోరణి నేడు ప్రారంభధరలలోపాడ సూచగా మిగిలిన కంపెనీల వాటాల ధరలు స్వల్పంగా హెచ్చుస్థాయిలో ప్రారంభమై ముగింపువేళకు పెరుగుదల ధోరణి కనబడుచాయి. పెక్కు కంపెనీల షేర్ల ముగింపు ధరలు క్రిందటి ముగింపుధరలకంటె హెచ్చుస్థాయిలో ఉన్నాయి.

స్టీల్స్‌లో కాకాడ్నదీ 1-00 పెరిగి 108-00 వద్ద ముగియగా ఇండియన్ బిరన్స్ వాటాలధర 14-828 పెరిగింది.

టెక్‌స్టయిల్స్‌లో సెంచరిమిల్స్ 6-00 పెరిగి 551-00 వద్ద, స్టాండర్డ్ 5-00 పెరిగి 433-50 వద్ద, కోహినూర్ 8-00 పెరిగి 178-00 వద్ద, స్వదేశీ 2-50 పెరిగి 162-50 వద్ద ముగియగా బొంబాయి డైయింగ్స్ 45-00 వద్ద నిలకడగా ఉంది.

మిశ్రమ జాబితాలో నేషనల్ రేయాన్స్ 6-00 పెరిగి 460-00 వద్ద, ఇండియన్ సైక్లెట్ 4-00 పెరిగి 217-00 వద్ద, జేలాపూర్ షుగర్స్ 4-50 పెరిగి 88-50 వద్ద, ముగియగా గ్వాలియర్ రేయాన్స్ 26-80 కి, వోల్టాస్ 207-00కి, కాకా ఇంజనీరింగ్ 207-50కి, కాకా కెమికల్ 19-40కి ప్రీమియర్ ఆటో 70-00కి, హిందుస్తాన్ మోటార్స్ 14-28 కి, ఆసోసియేటెడ్ సిమెంట్స్ 126-75 కి, ప్రీమియర్ కన్‌స్ట్రక్షన్ 206-00 కి పెరిగాయి. సిండియా స్టీమ్ 15-08 వద్ద తగ్గు స్థాయిలో ముగిసింది.

సెక్యూరిటీలో 3 శాతం (1986) రుణం 84-10 వద్ద ముగిసింది.

నగదు జాబితాలో బరోడా రేయాన్స్ 5-00 పెరిగి 66-00 వద్ద సింథెటిక్స్ అండ్ కెమికల్స్ 4-00 పెరిగి 89-00 వద్ద సౌత్ ఇండియా విస్కోజ్ 2-50 పెరిగి 109-50 వద్ద ముగిసాయి.

బొంబాయి మార్కెట్

గురువారం, 27-7-1967

పెండిరెడి	272-00
లవంగాలు	298-00
మిరియాలు	195-00
పాదరసము	7200-00
వుడీర	93-00
కర్పూరం	27-00
కొబ్బరినూనె	49-00

నూనెగింజలు రెడీ

వేరుసెనగ పప్పుది	74-00
నిజాం	76-00
కోరమాండల్ రెడి	81-00
వేరుసెనగ నూనె	84-00
అవిసె చిన్నవి	88-00
అవిసె పెద్దవి రెడి	92-00
అవిసెనూనె రెడి	40-25
ఆముదాలు (మద్రాసు	67-00
ఆముదాలు పెద్దవి	86-00
ఆముదం మొదటి	82-50
ఆముదం రెండవ	27-75

వచ్చేయేడు వార్షిక డిపాజిట్ల పథకం రద్దు

ఆర్థికబిల్లుపై క్లాజువారీ చర్చకు సమాధానమిస్తూ లోక్‌సభలో మొరార్జీ వాగ్దానం

న్యూఢిల్లీ, జూలై 27 (పి.టి.ఐ)

ఆదాయపన్ను చట్టాలకు మరింతవదు పాయం కలిగేలా మార్పుచేయగలనని, వార్షిక డిపాజిట్ పథకాన్ని వచ్చేసంవత్సరం రద్దు చేయగలనని ఉపప్రధాని ఆర్థికమంత్రి అయిన శ్రీ మొరార్జీ దేశాయ్ నేడు లోక్‌సభలో వాగ్దానం చేశారు.

వార్షికడిపాజిట్ పథకాన్నిరద్దుచేయవలసిందిగా చర్చలో స్వతంత్రపార్టీ సభ్యులు అభ్యర్థించారు. ఆ సూచనను ప్రస్తావిస్తూ ఈపథకంపై తనకువ్యామోహంలేదనీ, దాని విషయంలో కేనేమి చేసేదీ వచ్చే బడ్జెట్ ప్రసంగంలో చెప్పగలనని శ్రీ మొరార్జీ అన్నారు.

ఆర్థికబిల్లుపై క్లాజువారీ చర్చ సందర్భంలో జోక్యంచేసుకొనిమాట్లాడుతూ రూపాయి విలువ తగ్గింపు సందర్భంగా రద్దుచేసిన సుంకాల రాయితీలను పునరుద్ధరించాలన్న స్వతంత్రపార్టీ సభ్యుల ఆకాంక్షను శ్రీ మొరార్జీ విరాకరించారు.

రూపాయి విలువ తగ్గించడానికి ఈ రాయితీలే కొంతవరకు కారణమనీ, "రూపాయి విలువ తిరిగి తగ్గించడం నాకు సమ్మతంకాదు" అని ఆయన అన్నారు.

రూపాయి మారక విలువను పెంచాలన్న స్వతంత్రపార్టీ సభ్యుడు శ్రీ లోబో ప్రభు సూచనకూడా ఆయన తిరస్కరించారు. అంతర్జాతీయ ద్రవ్యనిధి ఆమోదం పొందకుండా రూపాయి విలువను తిరిగి పెంచటం సాధ్యపడదని ఆయన అన్నారు. రూపాయి విలువ తగ్గింపువల్ల లాభం పొందినవారు దానిని తిరిగి పెంచటానికి అంగీకరించబోరని ఆయన అన్నారు.

సహాయక సంస్థ రుణాలపై నిర్ణయం కాలేదని వివరణ

న్యూఢిల్లీ, జూలై 27 (పి.టి.ఐ)

1967-68 సంవత్సరకాలానికిభారత సహాయకసంస్థ సభ్యదేశాలు ఎంతెంత సహాయంచేసేదీ, ఆయాదేశాలలో ప్రభుత్వాలు కానరూపంలో ఆమోదం పొందినవిమ్మట మాత్రమే మనకు తెలియచేయడం జరుగుతుందని శ్రీ మొరార్జీదేశాయ్ నేడు లోక్‌సభలో ప్రకటించారు.

భారత సహాయక సంస్థ గత ఏప్రిల్‌లో పారిస్‌లో సమావేశమైనప్పుడు ఈ సంవత్సర కాలంలో మన విదేశీ సహాయావసరాలు 180 కోట్ల డాలర్ల మేరకు ఉండగలదని అంచనా వేశారని శ్రీ దేశాయ్ వివరించారు.

ఎమ్.ఎస్.సి అగ్రికల్చర్ పరీక్ష ఫలితాలు

HYDERABAD, July 27

The following is the provisional list of Register Numbers of the successful candidates of the M.Sc (Agri) Final Examination, held in April/May 1967 by the Andhra Pradesh Agricultural University. (Centre: College of Agriculture, Rajendranagar).

M.Sc. (Agri.) Final Exam.

Agronomy

First Division in order of Merit: R. No. 4 3 and 5.
Second Division (In order of Register Numbers): 1 and 2.

Agricultural Botany

First Division in order of Merit: R. No. 9 8 6 7.
Second Division (In order of Register Numbers): 10 and 11.

Agricultural Chemistry

First Division in order of Merit: R. No. 12 14 15 16 13.

Agricultural Entomology

First Division in order of Merit: R. No. 18 20 19 21 17.
Second Division R: No. 22 only

Plant Pathology

First Division in order of Merit: R. No. 24 23.
Second Division (In order of Register Numbers): 25 26 and 27

Horticulture

First Division in order of Merit: R. No. 28 32 29 30.
Second Division. R. No. 33 only The result of the candidate with Register No. 31 will be announced later.

Animal Husbandry

First Division in order of Merit: R. No. 36 37 38 35

Agricultural Economics

First Division in order of Merit: R. Nos. 42 43
Second Division (In order of Register Numbers): 40 and 41.

Extension Education

First Division in order of Merit: R. Nos. 52 51 49 53 44 45 46 47.
Second Division (In order of Register Numbers): 48 and 50.

G.C.I.M. EXAM. RESULTS

HYDERABAD, July 27

The following is the Provisional list of successful candidates at the Government Supplementary Examination in Modern Medicine and Materia Medica — G.C.I.M. Course (Ayurveda/Unani). Andhra Pradesh. held in July, 1967

First Class in order of Merit: R. No. 33 and 42.
Second Class: R. No. 24 only.
Passed: R. Nos. 4 9 10 11 19 23 25 27 and 35 have passed the examinations

Completed: R. Nos. 49 50 51 53 55 56 57 59 60 62 63 64 65 66 67 69 70 71 72 73 74 75 76 77 and 78 have completed the examination.

Passed in Modern Medicine only: R. Nos. 3 7 14 30 36 37 and 41.
Passed in Materia Medica only: R. Nos. 2 12 18 20 21 and 22.

మణిపూర్‌లోవిద్రోహుల దాడిపై లోక్‌సభలో చవాన్ ప్రకటన

న్యూఢిల్లీ, జూలై 27 (పిటిఐ)

మణిపూర్‌లో జామెంగ్‌లాంగ్ ప్రాంతంలో ఈ నెల 24వ తేదీన సైనికులకు, విద్రోహులు ముఠాకు మధ్య సంబంధించిన సంఘర్షణలో ఒక సైనికాధికారి, ఇద్దరు జూనియర్ కమిషన్ ఆఫీసర్లతో సహా మొత్తం 19 మంది సైనికులు మరణించారని నేడు లోక్‌సభలో హోం మంత్రి శ్రీ వై. బి. చవాన్ తెలియచేసారు, అదే సంఘటనలో ఇద్దరు సైనికులజాడ తెలియడం లేదని కూడా శ్రీ చవాన్ చెప్పారు.

(1వ పేజీ తరువాయి)

ర్యంలో. కేంద్ర - రాష్ట్ర సంబంధాల గురించి సభ్యులు ప్రస్తావించారు. దేశ రక్షణ విదేశ వ్యవహారాలు, కస్టమ్స్‌ని కేంద్రం ఈ ఎనాడు విషయాలను మాత్రం కేంద్రం తన అజమాయిషీక్రింద పెట్టుకొని, తక్కిన విషయాలన్నిటిని రాష్ట్రప్రభుత్వాలఅధికారాల జాబితాకు బదిలీచేయాలని శ్రీ టి. నాగిరెడ్డి సూచించారు.

కేంద్ర జాబితాలో ఫెడరాల్ అధికారాలు మాత్రమే ఉండాలని తాము సూచించడంలేదనీ, కాని రాష్ట్రాలకు ఇతోధిక అధికారాలను సంక్రమింపచేయాలని శ్రీ నాగిరెడ్డి చెప్పిన విషయంతో ఏకీభవిస్తున్నామని ముఖ్యమంత్రి చెప్పారు.

రాజ్యాంగచట్టాన్ని 1950 సంవత్సరంలో రూపొందించారు. దానికి రెండు మూడేళ్ళక్రితం దేశ లోపల్లోల పరిస్థితులు ఏర్పడ్డాయి. ఆ పరిస్థితుల ప్రభావం రాజ్యాంగ నిర్మాతలపై పడినది. కేంద్రం బలవత్తరంగా ఉండాలని అప్పుడు యావన్మంది అభిప్రాయపడ్డారు. అయితే రాష్ట్రాలు శక్తివంతంగా ఉన్నప్పుడు మాత్రమే కేంద్రం శక్తివంతంగా ఉండగలదని ఇప్పుడు గ్రహించవలసి ఉంటుంది. రాష్ట్రాలు తమకు అవసరమైన ఆర్థిక వనరులను స్వయంగా సమకూర్చుకొనే స్థోమతు కలిగి ఉండాలని ముఖ్యమంత్రి చెప్పారు.

రాజ్యాంగానికి రూపకల్పనచేసిన కాలంలో, ప్రణాళికాసంఘంలేదు. పంచవర్ష ప్రణాళికలను ప్రారంభించలేదు. ప్రతి చిన్న పథకానికి ప్రణాళికా సంఘాన్ని అర్థించవలసిన అగత్యం లేకుండా, అభివృద్ధి కార్యక్రమాలను అమలు పరచడానికి తగినంత అధికారాలను రాష్ట్రాలకు కల్పించడం కనీసావసరం అని ఆయన చెప్పారు.

"మీ డబ్బు-మా డబ్బు" అనే ధోరణిలో మాట్లాడడం సరికాదనీ, దేశంలో ఉండే ధనం యావద్దేశానికి చెందినదని అన్నారు. సౌకర్యకోసమై, కేంద్రం, రాష్ట్రం, పంచాయతీ సంస్థలు, స్థానిక సంస్థలు అనే హద్దులను ఏర్పరచారనీ, కాని నిధులు అన్నీ ప్రజల సొమ్ము అని ముఖ్యమంత్రి చెప్పారు.

ఈ విషయాన్ని కేంద్రప్రభుత్వ దృష్టికి కొనిపోయినప్పుడల్లా, రక్షణ-రైలు-కస్టమ్స్‌ని కేసుల్లు మొదలైన కేంద్ర రంగంలోని శాఖల నిర్వహణ ఖర్చులుపోను, మిగిలిన నిధులను రాష్ట్రాలమధ్య పంచుతున్నట్లు కేంద్రం చెబుతున్నదనీ, కానీ అట్టి నిధులలో 80 శాతం సొమ్మును రుణరూపంలో మాత్రమే రాష్ట్రాలకు ఇస్తున్నారనే విషయాన్ని గుర్తించడంలేదని అన్నారు.

ప్రభుత్వ వ్యయంలో ఆదాచేయాలని కేంద్రం పదే పదే చేస్తున్న సూచనను ఆయన ప్రస్తావించి ప్రరంగంలో ఖర్చు తగ్గించగలమని ప్రశ్నించారు. వ్యవసాయం, పరిశ్రమలు విద్యుచ్ఛక్తి ఉత్పాదన సౌకర్యాలను అభివృద్ధి పరచడమన్నది రాష్ట్ర పురోభివృద్ధికి అత్యావశ్యకమనీ, విద్యారంగం, వైద్య సౌకర్యాలు వంటి సాంఘిక ప్రయోజనకరమైన పథకాలక్రిందకూడా బర్చును తగ్గించడానికి అవకాశంలేదని చెప్పారు.

అందువల్ల, రాజ్యాంగంలో నిర్వచించి ఉన్న ఆర్థిక వ్యవస్థకు సంబంధించి పునఃపరిశీలన జరపవలసిన అగత్యం ఏర్పడుతున్నదనీ, ఈ విషయాన్ని పరిశీలించాలని ఒక సంవత్సరంను డీ జాతీయాభివృద్ధి మండలి, ముఖ్యమంత్రుల సమావేశాలలో తాము కోరుతున్నామనీ శ్రీ బ్రహ్మానందరెడ్డి వివరించారు.

వస్తాలు, పొగాకు, చక్కెరపై అమ్మకంపన్ను విధించే అధికారం తిరిగి రాష్ట్రాలకు దత్తంచేయాలని కోరుతూ కేంద్రానికి వ్రాశాననీ, 1958-59సంవత్సరంలో ఈవస్తువులపై రాష్ట్రప్రభుత్వం విధించే అమ్మకం పన్నుకు బదులుగా కేంద్రం ఎక్సైజ్ సుంకం విధించడం ప్రారంభమైనదనిముఖ్యమంత్రిఅన్నారు రాష్ట్రానికి అమ్మకంపన్ను ద్వారా అప్పుడు 8 కోట్లు లభించేదని, అందులో ఈవస్తువులపై అమ్మకంపన్ను ద్వారా 2కోట్ల 50 లక్షలు వచ్చేదని ఆయన తెలిపారు.

అమ్మకంపన్ను ద్వారా రాబడి 80 కోట్లకు పెరిగినా తమ్మును రద్దుచేసినందుకు కేంద్రం ఇచ్చే నష్టపరిహారంలో ఆపరిమాణంలో హెచ్చింపు జరుగలేదని. కేంద్రం ఈ నాటికి కూడా 8 కోట్లు మాత్రమే ఇస్తున్నదని, తమూడు వస్తువులపై నే తిరిగి అమ్మకంపన్ను విధించేటట్లయితే తేలికగా సాలీనా ఏడు నుండి ఎనిమిదికోట్లు రాష్ట్రానికి ఆదాయం రాగలదని ముఖ్యమంత్రి అన్నారు.

ప్లానింగ్ కమిషన్ నిర్మాణ వ్యవస్థలో మార్పులు చేయదలచినట్టు ప్రధాని ప్రకటించినందుకు ఆయన హర్షం తెలియజేస్తూ కమిషన్‌కు కార్య నిర్వహణాధికారాలు ఉండకూడదని తాను చాలాకాలంనుండి సూచిస్తున్నట్టు ఆయన తెలిపారు. ప్లానింగ్ కమిషన్ ప్రణాళికలు రూపొందించి, ప్రాధాన్యతలు నిర్ణయించాలని, వాటిని అమలు పరచడానికి యే వ్యయాన్ని అంచనా వేయాలనివిషయాలనిర్వహణాధికారాలు మాత్రం ప్లానింగ్ కమిషన్‌కు ఉండరాదని ఆయన అన్నారు.

ముఖ్యమంత్రి వేతనకమిషన్ నివేదిక గురించి ప్రస్తావిస్తూ తానింకా నివేదిక వివరంగా చూడలేదన్నారు. క్రింది తరగతి ఉద్యోగులను మాత్రమే తొలగించారనడం సరికాదని, పై ఉద్యోగుల వేతనాలలో వ్యయకర్తన చర్యల నందర్భంలో 32 లక్షలు తగ్గించడం జరిగినదని ఆయన తెలిపారు. వ్యయకర్తనాన్ని న్యాయబద్ధంగా అమలుపరచాలని ప్రభుత్వం ప్రయత్నిస్తున్నదని, అందుకుగాను ఏర్పాటు చేసిన కమిటీ పరిస్థితిని సమీక్షించడానికి త్వరలో సమావేశం కానున్నదని ముఖ్యమంత్రి తెలిపారు.

పరిపాలనా యంత్రాంగం నిర్వహణ పద్ధతులు బ్రిటిష్ ప్రభుత్వంనుండి సంక్రమించినవేనని, సంస్కరించవలసిన అవసరం ఉన్నదని ఆయన శ్రీ వావిలాల అభిప్రాయంతోఏకీభవించారు. జాప్యాన్ని తగ్గించడానికి. వీలైనచోటల్లామార్పులు ప్రవేశపెట్టడంజరుగుతున్నదనిమార్పులు సూచించడానికి సెక్రటేరియట్ లో కార్య విధాన వ్యవస్థా నిర్ధాయక విధానాన్ని ఏర్పాటుచేయడమైనదని ఆయన తెలిపారు.

మూడవ ప్రణాళికాంతంనాటికి ఆంధ్రప్రదేశ్ నిధులు 14కోట్లని తెలుపుతూ ప్రణాళికా సంఘం చాలా జాగ్రత్తగా ప్రాధాన్యతపెట్టుట చూడగలమని, నిధుల వ్యయానికి సంబంధించిన ఒప్పందాలూ, ఒడంబడికలూ తూచతప్పకుండా పాటించడం జరుగగలదని ముఖ్యమంత్రి హామీ ఇచ్చారు.

శ్రీ సిద్దయ్య జగన్నాథం (డి. ఎఫ్) చట్టము ప్రారంభిస్తూ ధాన్యసేకరణ విధానానికి స్వస్తి చెప్పాలని ప్రభుత్వానికి విజ్ఞప్తిచేశారు. ప్లానింగ్ కమిషన్ పై ఆధారపడటంవల్ల రాష్ట్రం అభివృద్ధి కుంటుపడుతున్నదని ఉదాహరణకు నంగధార ప్రాజెక్టుకు [illegible] ఏళ్ళనుండి [illegible] అనుమతి [illegible] అయా అన్నారు.

శ్రీ [illegible] అన్ని ప్రాజెక్టు నిర్వహణలోనూ [illegible] వ్యయం జరుగుతున్నదనీ, వ్యయకర్తనం పేర చిన్న ఉద్యోగులను తొలగించి పెద్ద పెద్ద ఉద్యోగాలను సృష్టిస్తున్నారని శ్రీ జగన్నాథం అన్నారు. విద్యాశాఖ ఉన్నత విద్యాశాఖ డైరెక్టరేట్లను విలీనం చేయాలని ఆయన సూచించారు రెవెన్యూశాఖ పోలీసులు ఇచ్చినట్టివి ఇటీవల సమ్మెచేసిన వకీల్ వారి మీదకత్తి పాడించడం జరుగుతూనే ఉన్నదని ఆయన అన్నారు.

శ్రీ ప్రగడకోటయ్య (కాం) గ్రామాలలో ఉన్న నిరుద్యోగ స్థితిని పరిశీలించడానికి ఒక కమిటీ వేయాలని సూచించారు, ప్రభుత్వం సమష్టిగా ఆలోచించకపోవడంవల్ల ప్రజల యిబ్బందులు అపరిష్కృతంగా ఉండిపోతున్నాయన్నారు.

శ్రీ సి. హెచ్. రాజేశ్వరరావు (మిర్యా) పెట్టుబడిదారుల మరీ ధనం సమకూర్చుకోవడాన్ని నిరోధించడానికి సామాన్యమానవుని జీవనపరిమాణాన్ని అభివృద్ధిపరచడానికి ఆహారధాన్యాల వాణిజ్యాన్ని ప్రభుత్వం చేపట్టాలన్నారు ధరలను అదుపులో పెట్టలేని మంత్రులు సోషలిస్టు సమాజాన్ని నెలకొల్పు తామని ప్రకటన చేయడంలో అర్థంలేదని ఆయన అన్నారు. ఉద్యోగుల సంఖ్యను పదిశాతం తగ్గించడంవల్ల 5లక్షల మంది నిరుద్యోగులైనవారనికూడా ఆయన అన్నారు.

తెలంగాణా అదనపు నిధులగురించి ప్రస్తావిస్తూ గత సంవత్సరం ఇందులో మండి వ్యయపరచిన మూడు కోట్లు తెలంగాణా ప్రాంతానికి వినియోగించలేదని ఈ నిధులలోను, తెలంగాణాలో గ్రామీణ విద్యుచ్ఛక్తి సరఫరా, స్పీకర్ మైనర్ ఇరిగేషన్ కోసంఏటానాలుగైదు కోట్ల వ్యయపరచాలని ఆయన సూచించారు.

డాక్టర్ టి. ఎస్. మూర్తి(పి.డి.పి) రాష్ట్రాలకు ఎక్కువ అధికారాలుండాలన్నారు. ఐ. ఎ. ఎస్ అధికారులు తమను తాము ఒక విశిష్టవర్గంగా భావిస్తారంటూ వారి ప్రవర్తనను ఆయన విమర్శించారు. పరిపాలనా పద్ధతులు మారాలని, అనవసరజాప్యం పోవాలని ఆయన అన్నారు. కేంద్ర ప్రభుత్వం యాజమాన్యంలో ఉన్న పరిశ్రమలలో ఉద్యోగుల నియామక పద్ధతిని ఆయన విమర్శించారు. చిన్న ఉద్యోగులను నియమించడానికికూడా ఢిల్లీ నుండి సెలెక్షన్ కమిటీ రావాలని ఆయన అన్నారు.

శ్రీ పి. గోవర్ధనరెడ్డి (కాం) జిల్లా పరిషత్తుల సెక్రటేరియట్ నిస్పృహాధికారాలుండాలన్నారు. కాసన సభ్యులకు రైళ్ళలో, బస్సులలో ఉచితంగా ప్రయాణం చేయడానికి పాసులిస్తామన్నారు.

శ్రీ టి. వాగిరెడ్డి (అ. క.) రాష్ట్రాలకు విస్తృతాధికారాలుండాన్నారు. పార్వతీపురం ప్రాంతంలో అశాంతి వ్యాపించడానికి గిరిజనులకు ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలు వారికి అందుబాటులో ఉంటకపోవడం, వ్యవసాయ కూలీల పోరాటంలో ప్రభుత్వమూ, పోలీసులు తోడ్పడకపోవడమూ కారణమన్నారు. కనీస వేతనాల కోసం వ్యవసాయ కూలీలకూ భూస్వాములకు మధ్య అక్కడ పోరాటం జరుగుతున్నదని ఆయన తెలిపారు.

వేతనకమిషన్ సిఫార్సులను విమర్శిస్తూ రెండవ నివేదికకోసంవేచిచూడకుండానే వెంటనే దానిని రద్దుచేయడం మేలని ఆయన అన్నారు.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య (ఇండి) చిక్కులతో కూడుకన్న కార్యవిధానం, ప్రాతకోతలకు అపరిమిత ప్రాధాన్యం ప్రభుత్వకార్యనిర్వహణలో రెండు ముఖ్యమైన లోపాలన్నారు. అందువల్ల వ్యయభారం కూడా పెరుగుతున్న దన్నారు.

వేతనకమిషన్ ఆశించిన ప్రయోజనాన్ని సాధించలేదు కాబట్టి దానిని రద్దుచేయడమే మేలని శ్రీ వావిలాలకూడా అన్నారు. ఆర్థిక చిక్కులు, రిజర్వు బ్యాంకు నుండి ఓవర్ డ్రాఫ్టులు వీటన్నిటికి కారణం ఆర్థిక శాఖలోపాలేనని ఆయన విమర్శించారు.

శ్రీ ఎస్. రాములు(డి.ఎఫ్) కాంగ్రెసు ప్రభుత్వం, లంచగొండితనం, ఆశ్రిత పక్షపాతం మొదలైన అరిష్టాలను ఉత్పత్తిచేసే భారీ పరిశ్రమ అని వ్యాఖ్యానించారు.

కేంద్ర, రాష్ట్ర ఆర్థిక సంబంధాలు

రైల్వేల సిబ్బందిని తగ్గించే ప్రతిపాదన

కొత్తగా ఏర్పాటైన దక్షిణ-మధ్య రైల్వే మండలానికి మినహాయింపు

న్యూఢిల్లీ జూలై 27 (పి. టి. ఐ)

రైల్వేలలోనివివిధశాఖాధికారులు, తదితర సిబ్బంది సంఖ్యను, వ్యయకర్తనంనిమిత్తంతగ్గించటానికిగల అవకాశాలపై పరిశీలన జరుగుతున్నదని రాజ్యసభలో రైల్వేలశాఖ మంత్రి శ్రీ సి. ఎమ్. పూనాచా నేడు ప్రకటించారు.

శ్రీ ఎ. డి. మణి ప్రశ్నకు సమాధానమిస్తూ, వివిధ రైల్వేశాఖల జనరల్ మేనేజర్లు తమ ప్రధానాధికారుల ద్వారా ఈ సమస్యపై పరిశీలన జరిపిస్తున్నారని మంత్రి వివరించారు. ప్రతి రైల్వేకు చెందిన అధ్యక్షుడు తమ పరిశీలన జరుపుతున్నట్టు ఆయన పేర్కొన్నారు.

దక్షిణ మధ్య రైల్వే వంటి కొత్త జోన్ ఏర్పాటు వల్ల ఉన్నతాధికార పదవుల సంఖ్య హెచ్చించవలసి వచ్చిందని మంత్రి ఒప్పుకున్నారు. దక్షిణ మధ్యరైల్వే ఇటీవలనే ఏర్పాటైనందున సిబ్బంది తగ్గింపుగురించి ఆ రైల్వేలో పరిశీలన జరగడంలేదని ఆయన అన్నారు.

అవసరమైనకి మించిఉన్న పదవులను రద్దుచేయడంతోపాటు పని హెచ్చుగా ఉన్న సిబ్బంది వ్యయాన్ని తగ్గించడానికి ఈ విధానం ఉపకరిస్తుందని మంత్రి అన్నారు.

సిబ్బంది విషయంలోనేకాక, ఇంధన ద్రవ్యాలవాడకం, తదితర సామగ్రుల వాడకంలోకూడా పొదుపుచేయడానికి గల అవకాశాల పరిశీలన జరుగుతున్నదని ఆయన పేర్కొన్నారు.

మిశ్రాపై అవిశ్వాస తీర్మాన ప్రతిపాదనకు విధాయకదళ్ నిర్ణయం

భోపాల్, జూలై 27 (పి.టి.ఐ)

శుక్రవారం నాడు మధ్యప్రదేశ్ అసెంబ్లీ సమావేశమైనప్పుడు శ్రీడి.పి. మిశ్రా మంత్రివర్గంపై అవిశ్వాస తీర

4-8-67 శుక్రవారం విడుదల

"ప్రణయరసాత్మకమైన చిత్రం"

నరేష్ సైగల్స్

"జబ్ యాద్ కిసికి ఆతిహై"

(ఈస్ట్‌మన్ కలర్)

మాలాసిన్హా, ధర్మేంద్ర, అభిభట్టాచార్య, అచలసహదేవ్, బెలాబోస్, ఆగ, ఎమ్. రాజన్.

నిర్మాత, దర్శకుడు: నరేష్ సైగల్, సంగీతం: మదన్ మోహన్

నవరంగ్ హైద్రాబాద్ | ఆశా కాలిబండ | ప్యారడైజ్ సికింద్రాబాద్

సాదియా బారంగాబాద్ | ఫిరోజ్ మహల్ పర్భణి | శారద నాందేడ్ | చంద్రకాంత్ రాయచూర్ | రీగల్ లాతూర్

రాజశ్రీ పిక్చర్స్ (ప్రయివేట్) లిమిటెడ్ రిలీజ్

6వ సంయుక్త వారం!

ప్రతి ఆట ప్రేక్షకులచే క్రిక్కిరిసిపోవుచున్నది.

గౌరీ ప్రొడక్షన్స్ సమర్పించు

దేవుని గెలిచిన మానవుడు

దర్శకత్వం: హెచ్. కృష్ణమూర్తి | సంగీతం: రాజన్-నాగేంద్ర

తా: వాణిశ్రీ, రాజనాల మిక్కిలినేని, చలం, వాణిశ్రీ, గీతాంజలి, విజయలలిత, సరస్వతి

దీపక్ హైదరాబాద్ | అంజలి సికింద్రాబాద్ | సరోజ్ ఖరంగల్

రోజు 3 ఆటలు 2.30, 6.00, 9.30

-పూర్ణ రిలీజ్-

ప్రేక్షకులు పొగడుచున్న అత్యుత్తమ చిత్రం

శ్రీ ప్రభాకర్ పిక్చర్స్ వారి

మరపురాని కథ

రాజశ్రీ రిలీజ్

సంగీతం: టి. చలపతిరావు

కృష్ణ, చంద్రమోహన్, కాంచన, పద్మశ్రీ నాగయ్య, నాగభూషణం, చదలవాడ, వాణిశ్రీ, సరోజాదేవి, సంకర్షణ్ కె.వి. చలం జానకి.

ప్రభాత్ హైద్రాబాద్ | సాగర్ హైద్రాబాద్ | రాజేశ్వర్ సికింద్రాబాద్

నేటి నుండి ఆదివారం వరకు రోజూ 4 ఆటలు

ఉ॥ 10.30, 2.00, 6.00, 9.30

అడ్వాన్స్ బుకింగ్

ప్రభాత్: పాత్రు [illegible] ఉ॥ 10-30 నుండి 12-30 మరియు [illegible] మధ్యాహ్నాలలో

సాగర్ మరియు రాజేశ్వర్: ఆటల [illegible] మధ్యాహ్నాలలో మాత్రమే

రమేష్-నిజామాబాద్ | లక్ష్మి-వరంగల్

రాజశ్రీ రిలీజ్

Printed by K. R. Pattabhiram, B.A. for the Proprietors of the Deccan Chronicle Press [illegible] Sarojini Devi Road, Secunderabad. Managing Editor & Publisher: K. R. Nandagopal, L.M.E.E. Editor: Gora Sastry.

ఆగస్టు 6 లోగా బి. ఎ. బి. ఎస్. సి పరీక్షా ఫలితాల ప్రకటన

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్ జూలై 27

ఉస్మానియా యూనివర్సిటీ బి. ఎ., బి. ఎస్. సి పరీక్షా ఫలితాలను ఆగస్టు 6వ తేదీ లోగా ప్రకటిస్తారని ఈ ఫలితాల ప్రకటనలో ఆలస్యమవ్వడం వల్ల పోస్టుగ్రాడ్యుయేట్ కోర్సులలో ప్రవేశానికి తుది గడువును ఆగస్టు 14వ తేదీ వరకు పొడిగించినట్టు నేడు అసెంబ్లీలో విద్యాశాఖ మంత్రి శ్రీ టి. వి. రాఘవులు వెల్లడించారు.

ఈ ఏడాది పరీక్షలకు హాజరైన అభ్యర్థులు ఎక్కువ సంఖ్యలో ఉన్నందున ఫలితాల ప్రకటన ఆలస్యమైనట్టు యూనివర్సిటీ అధికారులు తెలిపారని మంత్రి చెప్పారు.

జనసంఘ్ సభ్యులు శ్రీ అన్నదాత మాధవరావు, శ్రీ సి. జ. గారెడ్డి ప్రతిపాదించిన కాల్ అటెన్షన్ తీర్మానానికి సమాధానంగా విద్యాశాఖ మంత్రి ప్రకటన చేస్తూ పై విషయాలు తెలియచేసారు.

అమెరికా శాంతిదళసభ్యుల కార్యకలాపాలపై అసెంబ్లీలో ప్రశ్నా పరంపర

కొత్తవారిని ఇక రానీయకూడదని ప్రభుత్వం భావిస్తున్నట్టు ముఖ్యమంత్రి వివరణ

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, జూలై 27

అమెరికన్ శాంతిదళం స్వచ్ఛంద సేవకులు, సి. ఐ. ఎ. గూఢచారుల కార్యకలాపాలపై అసెంబ్లీ ప్రశ్నోత్తరాల సమయంలో నేడు పలువురు సభ్యులు విమర్శించగా కొత్తగా శాంతిదళ సభ్యులను ఇక రాష్ట్రానికి రానీయడం తమ అభిమతం కాదని ముఖ్యమంత్రి వ్యక్తం చేశారు.

శాంతిదళ సభ్యులు నిర్వహిస్తున్న కార్యకలాపాల ప్రయోజనాన్ని నిర్ధారణ చేసిన పిమ్మట వారిని రాష్ట్రంలో కొనసాగనీయడంపై తుది నిర్ణయం కైకొనగలమని ముఖ్యమంత్రి అన్నారు.

ఈ శాంతిదళ స్వచ్ఛంద సేవకులు అవసరంలేదని రాష్ట్రప్రభుత్వం భావిస్తే కేంద్రానికి ఆ విషయం తెలియజేయనున్నట్టు ఇద్దరు శాంతిదళ సభ్యులను అమెరికా తిరిగి వెళ్లమని రాష్ట్రప్రభుత్వం ఇదివరకే తెలియజేసినట్టు. శాంతిదళ సభ్యులు కొందరు త్వరలో రాష్ట్రంనుండి వెళ్ళిపోనున్నారని ముఖ్యమంత్రి వివరించారు.

సభ్యుల అనుమతి ప్రశ్నల పరంపరను పురస్కరించుకొని ముఖ్యమంత్రి ఈ వివరాలు తెలిపారు. శాంతిదళ సభ్యులలో పలువురు వయసు చాలా తక్కువని అనుభవంలేనివారని సభ్యులు చేసిన విమర్శను ప్రస్తావిస్తూ దానిలో కొంత నిజం ఉండవచ్చునని అయ్యన్నారు. వారి కృషి ఫలితాన్ని పరిశీలించిన పిమ్మట నిరుపయోగకరమని తెలిస్తే, వారు అవసరంలేదని చెప్పగలమని ముఖ్యమంత్రి హామీ ఇచ్చారు.

శాంతిదళ సభ్యులు రాష్ట్రంలో సర్వత్రా కనిపిస్తున్నారని డాక్టర్ టి.ఎన్ మూర్తి అన్నారు. శాంతిదళ సభ్యులు శామేదో అధికులమన్న ధోరణిలో ప్రజలను సమాచారానికై ప్రశ్నిస్తున్నారని శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య అన్నారు. ఈ దళ సభ్యులు పోషకాహార కార్యక్రమంలో పనిచేయవలసి వున్నదనీ, వారిలోపలువురు అనుభవం లేని యువకులని శ్రీ టి. నాగిరెడ్డి అన్నారు.

అమెరికా గూఢచారి శాఖ ఏజెంట్లు (సి.ఐ.ఎ.) శాంతిదళ సభ్యుల కార్యకలాపాలు ఒకటేనని పలువురు సభ్యులు అన్నారు. శాంతిదళ సభ్యులు కూడా సమాచారం సేకరిస్తారని ఫోటోలు తీస్తారని వారు అన్నారు. తత్వశాస్త్ర అభ్యసిస్తున్న అమెరికన్ విద్యార్థిని ఒకరు తరుచుగా శాసన సభ్యుల క్వార్టర్స్‌కు శాసనసభకు కూడా వస్తున్నదని ఆమె రాజకీయ సమాచారం సేకరిస్తున్నదని ఇద్దరు సభ్యులు అన్నారు.

ఏదైనా సమాచారం తెలిసేటప్పుడు మనం జాగ్రత్తగా వుండాలని ముఖ్యమంత్రి అన్నారు.

కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ కామరాజ్ గత జనరల్ ఎన్నికలలో ఓడిపోవటానికి అమెరికన్ గూఢచారి శాఖ ఎజెంట్లే కారణమన్నది వాస్తవమేనా అని కాంగ్రెస్ సభ్యుడు శ్రీ ఎ. భగవంతరావు ప్రశ్నించారు.

ఇతర రాష్ట్రాలనుగురించిన సమాచారం తెలియదని ముఖ్యమంత్రి అన్నారు. ముఖ్యమంత్రి ప్రకటనలో యింకా ఈక్రింది వివరాలున్నాయి.

సి. ఐ. ఎ గూఢచారులు మన ప్రభుత్వానికి తెలియకుండానే ప్రవేశిస్తారు. రాష్ట్రానికివారు రావడాన్ని ప్రభుత్వం అనుమతించే ప్రసక్తి లేదు. అటువంటి గూఢచారుల కార్యకలాపాలనుగురించి కేంద్రప్రభుత్వం నుండి పోలీసుశాఖను డి రాష్ట్రప్రభుత్వానికి సమాచారం అందుతూ ఉంటుంది. సమాచారాన్ని రాబట్టడానికై స్థానిక వ్యక్తులను సి.ఐ.ఎ నియోగించిందన్న విషయం కూడా ప్రభుత్వానికి తెలుసు. సి.ఐ.ఎ కార్యకలాపాలు నిగూఢంగా జరుగుతుంటాయి గనుక వాటిగురించి ఖచ్చితంగా చెప్పటం సాధ్యంకాదు. అయితే ప్రభుత్వం అప్రమత్తంగా ఎల్లప్పుడు ఉంటుంది. గూఢచార విద్రోహ కార్యకలాపాలు ప్రభుత్వందృష్టికి వచ్చినపుడు తగుచర్యలు తీసుకొనటం జరుగుతుంది.

శాంతిదళ సభ్యులకు సి.ఐ.ఎ గూఢచారులకు తేడాలేదనీ వారురాష్ట్రంలో ఉండటం మనస్వాతంత్ర్యానికి ప్రమాదహేతువు అని శ్రీ సి. వి. కె. రావు అంతకుముందు వాదించారు.

రాష్ట్రంలో కందిపంట తగ్గుదల

హైదరాబాద్, జూలై 27

ఈ యేడు రాష్ట్రంలో మొత్తం 4,49,500 ఎకరాలలో కందిపంట వేసినట్లు అంచనా. గత సంవత్సరం 4.48 800 ఎకరాలలో ఈపంటవేశారు.

శ్రీకాకుళం, నెల్లూరు, అనంతపురం, కడప, చిత్తూరు వంటి అనేక జిల్లాలలో సమయానికి వర్షాలు పడటంవల్లనూ, అనంతపురం, కడప, చిత్తూరు జిల్లాలలో సజ్జ, జొన్నపంటతో మిశ్రమంగా ఈ పంట వేయడంవల్లనూ పంటవిస్తీర్ణం పరుగుగల యేర్పడింది. విశాఖపట్టణం జిల్లాలో గత సంవత్సరం సమయానికి వర్షాలులేని కారణంగా ఈ పంట విస్తీర్ణంలో తగ్గుదల ఏర్పడినా యీ సంవత్సరం పెరుగుదల ఉంది. ఖమ్మం జిల్లాలోమే జూన్ నెలలలో తగిన వర్షాలు లేనికారణంగా పంట విస్తీర్ణం తగ్గింది.

ఈ సంవత్సరం మొత్తం 60,500 టన్నుల కందులు ఉత్పత్తిఅయినాయి. గత సంవత్సరం యీపంట ఉత్పత్తి 66,400 టన్నుల ఉత్పత్తిలో 9 శాతం తగ్గుదల ఏర్పడింది.

స్వతంత్రపార్టీ నుండి యు.పి. ఎక్సైజ్ మంత్రి రాజీనామా

లక్నో, జూలై 27 (పి.టి.ఐ)

ఉత్తరప్రదేశ్ ఎక్సైజ్‌శాఖ మంత్రి శ్రీ అఖ్తల్ అలీ, మరికొందరు శాసన సభ్యులు స్వతంత్రపార్టీ నుండి రాజీనామా చేశారు.

స్వతంత్రపార్టీ నుండి వైదొలగినా తాను, తన సహచరులు సంయుక్త విధాయక దళ్ సభ్యులుగా నేవుంటామని శ్రీ అఖ్తల్ అలీ ప్రకటించారు.

అంజలి

ప్రతి రోజు ఉదయం 10-30కు

మరో 3 రోజులకు పొడిగించడమైనది

రామ్ దు-భీమ్ దు

ఎన్. టి. రామారావు జమున, ఎల్ విజయలక్ష్మి, ఎస్. వి. రంగారావు.

రేట్లు: రు. 0.50, 1.00, 1.40, 1.80

నేటి నుంచి ఉదయం 10-30కు.

15 వ సంయుక్త వారం

శ్రవణానందమైన సంగీతమయచిత్రం

దేవీశర్మా సమర్పించు

"గునా [illegible]"

(ఈస్ట్‌మన్ కలర్)

రాజశ్రీ జితేంద్ర మహమూద్ జీవన్

సంగీతం: శంకర్-జైకిషన్

పాటలు: హస్రత్ జైపూరి

రాయల్ హైదరాబాదు

రోజూ 3 ఆటలు: 3-15 6-15 9-30

స్టేట్ బారంగాబాద్ | హబీబ్ నాందేడ్

—జగత్ పిక్చర్స్ రిలీజ్

14వ సంయుక్త వారం

కమల్ హైద్రాబాద్ | నటరాజ్ సికింద్రాబాద్

రోజూ 3 ఆటలు: 2-30, 6-00, 9-30

దివ్యదత్త ఫిల్మ్స్

నేడే చూడండి! నేడే చూడండి!!

ఎస్. వి. ఆర్. ఫిల్మ్స్ వారి

SVR FILMS

చదరంగం

దర్శకత్వం: ఎస్. వి. రంగారావు | సంగీతం: టి. వి. రాజు

ఎస్. వి. రంగారావు జమున హరనాథ్ రమణారెడ్డి సూర్యకాంతం. అంజలిదేవి రాజబాబు

రీగల్-ఖైరతాబాద్

రోజూ 3 ఆటలు. 2-45, 6-15 9-30.

—పూర్ణా రిలీజ్—

(LINK)

నేడే ప్రారంభం

"నేరస్తులుగా మారిన నిజాయితీపరుని గాథ"

సిమ్లా ప్రొడక్షన్

"గునేగార్"

మేక్ ముక్తార్ [illegible] సుమెకుమ్, సంజీవ్ కుమార్ [illegible] గవాస్

దర్శకత్వం: ఆర్. ధాకర్ | సంగీతం: వేస్ నాల్

లిబర్టీ బషీర్ బాగ్ | ఆశా పాతబండ | నోబుల్ ఖుల్లేపల్లి

రోజూ 4 ఆటలు: 12.30, 3.30, 6.30 9.30 | మ॥ 12.00, 3.30 6.30, 9.30

విజయలక్ష్మి అమీర్ పేట | మనోహర్ సికింద్రాబాద్

రోజూ 3 ఆటలు: 3.30, 6.30, 9.30

సుందర్ పిక్చర్స్ సర్క్యూట్ రిలీజ్

నేడే మధ్యాహ్నం 12.30కు ప్రారంభం

ప్యాలెస్-హైద్రాబాద్

ఆదివారం వరకు రోజూ 4ఆటలు: మ॥ 12.30, 3.30, 6.30 9.30

హత్యలు, ఏజియ కలాపాలు నరిపే వ్యక్తి సాహసకృత్యాలతో నిండి- చిత్రం

సర్వదేవ

దొంగలరాజు

యింపయిన రంగులలో

వయోజనులకు మాత్రమే

అటల వేళలకు గంట ముందు అడ్వాన్స్ బుకింగ్ ప్రారంభమగును

ఆకాశవాణి

శనివారం 29-7-1967

హైదరాబాద్-ఎ

405.4 మీ (740 కిలోసైకిళ్లు)
89.42 మీ (3355 కిలోసైకిళ్లు)
ఉ॥ 6.00 నుండి 7-45 వరకు
49.02 మీ (6120 కిలోసైకిళ్లు)
ఉ॥ 8-00 నుండి 9-00 వరకు
42.02 మీ (7140 కిలోసైకిళ్లు)
మ॥ 12-30 నుండి 4-00 వరకు
62.50 మీ (4800 కిలోసైకిళ్లు)
సా॥ 5-30 నుండి రా॥ 10-40 వరకు

ఉ॥ 6-00 వందేమాతరం, మంగళధ్వని, కార్యక్రమ వివరణ 6-10 భక్తిరంజని 6-40 ఆంగ్లములో వార్తలు 6-45 సూక్తిముక్తావళి 6-50 వాద్యగోష్ఠి 7-00 తెలుగులో వార్తలు 7-15 సంగీత శిక్షణ 7-30 నాదస్వరం 7-45 సుగ. సంగీత్ 8-00 ఆంగ్లములో వార్తలు 8-15 హిందీలో వార్తలు 8-30 విజయవాడ వలె 9-00 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

మ॥ 12-25 విరామ సంగీతం 12-30 కార్మికుల కార్యక్రమం 1-00 తరుణ భారతి యువజనుల కార్యక్రమము 1-30 ఆంగ్లములో వార్తలు 1-40 చిత్రసీమ 1-50 తెలుగులో వార్తలు 2-00 వాతావరణ సూచన, చిత్రసీమ 2-30 గీత గోవిందం 3-30 జాలసందడి 4-00 ప్రసార సమాప్తి.

సా॥ 5-30 సాయంకాల ప్రకటనలు 5-35 విజయవాడ వలె 6-00 ఆంగ్లములో వార్తలు 6-05 ప్రాంతీయ వార్తలు 6-15 ప్రాంతీయ వార్తలు (ఉర్దూ (హైద్రాబాద్, కడపలు మాత్రమే) 6-25 ముఖ్య ప్రకటనలు, విరామ సంగీతం 6-30 వ్యాపారసాయి విషయాలు 7-00 తెలుగులో వార్తలు 7-15 తెలుగుబాట 7-30 చిత్రసీమ 7-45 నాటిక (విజయవాడనుండి రిలే) 8-00 పరిచయ పత్రం 8-10 గాససుధి 8-40 చిత్రసీమ 9-00 ఆంగ్లములో వార్తలు 9-15 ఢిల్లీ నుండి రిలే 9-30 అఖిలభారత సంగీత కార్యక్రమము 11-00 ఆంగ్లములో వార్తలు 11-05 హిందీలో వార్తలు 11-10 వాతావరణ సూచన జనగణమన, ప్రసార సమాప్తి.

కడప

333.3 మీ (900 కిలోసైకిళ్లు)
సా॥ 5-30 నుండి రా॥ 10-40 వరకు
శనివారములు మాత్రము
సా॥ 5-30 నుండి రా॥ 11-10 వరకు

విశాఖపట్నం

322.6 మీ (930 కిలోసైకిళ్లు)
సా॥ 5-30 నుండి రా॥ 11-10 వరకు

హైదరాబాద్-బి

283 మీ (1060 కిలోసైకిళ్లు)
మ॥2-00 చిత్రవధ్ సే 2-10 ఉర్దూలో వార్తలు 2-20 లలితసంగీత్ ఉర్దూ 2-30 సతీశ్ కుమార్: సితార్ 3-00 ప్రసార సమాప్తి.

8-00 ఎస్. ఎస్. బాలముకుంద్. బయాల్ 9-00 ఘజల్ వాట్ 9-15 ఉర్దూలో వార్తలు 9-30 ఉర్దూలో వార్తలు 10-00 జనగణమన ప్రసార సమాప్తి

విజయవాడ

357.1 మీ (840 కిలోసైకిళ్లు)
ఉ॥ 6-00 వందేమాతరం, శుభోదయం, ప్రసార విశేషాలు 6-10 భక్తిరంజని 6-40 ఆంగ్లములో వార్తలు 6-45 సూక్తిముక్తావళి 6-50 బజారు ధరలు 6-55 విరామ సంగీతం 7-00 తెలుగులో వార్తలు 7-15 సంగీతశిక్షణ (సీనియర్లకు) 7-20 పాలవెల్లి 8-00 ఆంగ్లములో వార్తలు 8-15 హిందీలో వార్తలు 8-30 వాద్యబృందం 9-00 ప్రసార సమాప్తి.

12-30 కార్మికుల కార్యక్రమము (హైదరాబాద నుండి రిలే) 1-00 అఖిల భారత యువజనుల కార్యక్రమం (హైద్రాబాదునుండి రిలే) 1-30 ఆంగ్లములో వార్తలు 1-40 హిందీలో వార్తలు 1-50 తెలుగులో వార్తలు 2-00 వాతావరణ సూచన ప్రసార సమాప్తి.

సా॥ 5-30 స్థానిక ప్రకటనలు 5-35 అధ్యాత్మ రామాయణ కీర్తనలు 6-00 ఆంగ్లములో వార్తలు 6-05 ప్రాంతీయ వార్తలు 6-15 వాద్యబృందము 6-25 ప్రకటనలు 6-30 పంట సీమలు 7-00 తెలుగులో వార్తలు 7-15 హైదరాబాద్ వలె 7-30 జాన పదగేయాలు 7-45 ఇచ్చల బుచ్చమ్మ నాటిక 8-00 కల్పలత. శ్రోతల కోరిక పాటలు 8-40 లలిత సంగీతం 9-00 ఆంగ్లములో వార్తలు 9-15 ఢిల్లీ నుండి రిలే 9-30 అఖిలభారత సంగీత కార్యక్రమము 11-00 ఆంగ్లములో వార్తలు 11-05 జనగణమన ప్రసార సమాప్తి.

16 వ సంయుక్త వారం

నేడే ప్రారంభం



జగత్ హైద్రాబాద్ | రహత్ ముషీరాబాద్

రోజూ 3 ఆటలు: 2.30, 6.00, 9.30

సగరంలో నేడు

సుల్తాన్ బజార్ లోని శ్రీ కృష్ణదేవరాయ ఆంధ్ర భాషా నిలయంలో సాయంత్రం 6-30 లకు జరిగే సభలో ప్రముఖ బౌద్ధ భిక్షువు బహుగ్రంథ రచయిత శ్రీ భిక్షు చమన్‌లాల్ "హాగరికతకు భారతదేశం పుట్టిల్లు" అన్న అంశంపై ప్రసంగిస్తారు. సభకు డాక్టర్ వి. రామరాజు అధ్యక్షత వహిస్తారు.

* * *

మంగళ్ హాట్ లోని రహీంపురా పార్కు సమీపాన రహీంపురా లైబ్రరీ జిమ్నాసియం హాల్‌కు రాష్ట్ర విద్యామంత్రి శ్రీ వి. వి. రాజు సాయంత్రం 5-30లకు శంకుస్థాపనచేస్తారు. ఈ కార్యక్రమానికి నగర మేయర్ మీర్ అలీ జాఫ్రీ అధ్యక్షత వహిస్తారు.

* * *

రవీంద్రభారతి మినిథియేటర్‌లో ఉదయం 11-30కు శ్రీ కృత్తివెంటి వెంకట సుబ్బారావు, రచించిన ప్రాచీన భారతీయ విజ్ఞానము అనే గ్రంథాన్ని ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డికి అంకితమిస్తారు.